


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY — నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 10 సోమవారం | మార్చి 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 174

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

# రాములమ్మకు ఎమ్మెల్సీ

- అనూహ్యంగా తెరపైకి విజయశాంతి పేరు
- అధిష్టానం కోటాగా రాములమ్మకు టికెట్టు
- ఒక ఎస్సీ,ఒక ఎస్టీకి సీట్ల కేటాయింపు
- మరొకటి మిత్ర పక్షం కింద సిపిఐకి కేటాయింపు
- సీఎం సన్నిహితుడి మొండి చెయ్యి
- కమ్మ సామాజిక వర్గానికి ఇస్తారన్న ప్రచా...
- చివరి నిమిషంలో మారిన పేరు

2





హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. కాంగ్రెస్ సీనియర్ నేత విజయశాంతితోపాటు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లను కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించింది. ఇప్పటికే ఓ సీటును సీపీఐకి కాంగ్రెస్ ఇచ్చింది. కాగా, అధిష్టానం కోటాలో విజయశాంతికి టికెట్ వచ్చినట్లు తెలుస్తోంది. విజయశాంతి పేరు ఊహించని విధంగా తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో చేరిన సమయంలోనే ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విజయశాంతిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇక, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించారు. అయితే, శంకర్ నాయక్ పేరు ఎవరు ప్రస్తావించకపోయినప్పటికీ.. ఆయనకు టికెట్ రావడం కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంలో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ రాష్ట్ర కొత్త ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తనదైన స్టైల్‌లో అభ్యర్థుల ఎంపిక చేసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. పార్టీ కోసం పనిచేసిన వారికి, పార్టీలో పాత నేతలకు ప్రాధాన్యత ఉంటుందని ఇప్పటికే మీనాక్షి నటరాజన్

# విశ్వవిజేతగా టీమిండియా



- ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని సొంతం చేసుకున్న టీమిండియా
- ఫైనల్లో 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత జట్టు
- ఛాంపియన్‌ను అభినందించిన మోదీతో సహా ప్రముఖులు
- వరుసగా 2 ఐసీసీ టైటిళ్లు గెలిచిన తొలి భారత సారథిగా రోహిత్‌శర్మ

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

అద్వితీయమైన ప్రదర్శనతో టీమిండియా మరోసారి విశ్వవిజేతగా నిలిచింది. అసాధారణ ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని సొంతం చేసుకుంది. ఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి ముచ్చటగా మూడోసారి ఈ మినీ ప్రపంచకప్‌ను ముద్దాడింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. మైకేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/45), కుల్దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు తీయగా... మహమ్మద్ షమీ(1/74), రవీంద్ర జడేజా(1/30) తలో వికెట్ పడగొట్టారు.

అనంతరం భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసి గెలుపొందింది. రోహిత్ శర్మ(83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో) శతకం చేజార్చుకోగా.. శ్రేయస్ అయ్యర్(62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కేఎల్ రాహుల్(33 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 34 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్



హైదరాబాద్-నవభూమిబ్యూరో

బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరు ఖరారైంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. రేపు ఉదయం దాసోజు శ్రవణ్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదేశించారు.దాసోజు శ్రవణ్ నల్లగొండ పట్టణానికి చెందిన వ్యక్తి.

## సిపిఐకి ఎమ్మెల్సీ సీటు

సాధించిన రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని



2

## టీటీడీ ఆస్థాన గాయకుడు గరిమెళ్ల ఇక లేరు



తిరుపతి-నవభూమిబ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ తుది శ్వాస విడిచారు. 76 ఏళ్ల వయస్సు లో గుండెపోటుతో ఆయన మరణించారు. 1978 నుంచి 2006 వరకూ టీటీడీ ఆస్థాన గాయకుడిగా పని చేసిన గరిమెళ్ల.. అన్నమాచార్య రచనల్లోని వెయ్యికి పైగా సంకీర్తనలకు స్వరకల్పన చేశారు. 2006 నుంచి ఆయన తిరుపతి స్వగృహంలోనే ఉంటున్నారు.

## ప్రత్తిపాడు జనసేన ఇన్చార్జి తమ్మయ్య బాబు సస్పెన్షన్




కాకినాడ-నవభూమిబ్యూరో

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల తమ్మయ్య బాబుపై జనసేన పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై వరుపుల తమ్మయ్య బాబు దౌర్జన్యం చేసి, ఓ వైద్యురాలితో దురుసుగా ప్రవర్తించడాన్ని జనసేన అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. ప్రత్తిపాడు సీహెచ్‌సీ ఘటనపై అందిన నివేదికలు, వివరణలను పరిగణనలోకి తీసుకుని తమ్మయ్య బాబును సస్పెండ్ చేసినట్టు జనసేన వెల్లడించింది.డా,శ్వేత పట్ల అనుచితంగా ప్రవర్తించి, దుర్భాషలాడిన ఘటన దురదృష్టకరమని పేర్కొంది.

# టన్నెల్‌లో మృతదేహాల ఆనవాళ్లు

- ప్రమాదం జరిగిన 100 మీటర్ల దూరంలో డి-2 పాయింట్‌లో మనుషుల ఆనవాళ్లను గుర్తించిన కేరళ జాగిలాలు
- సహాయక సిబ్బంది మట్టిని తొలగించి ఒక మృతదేహం వెలికితీత
- మృతుడు టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్‌గా గుర్తింపు
- కుళ్లిపోయి నుజ్జు,నుజ్జు అయి దుర్వాసన వేస్తున్న స్థితిలో మృతదేహం
- మృతదేహాన్ని కుటుంబానికి రూ.25 లక్షల నష్ట పరిహారం







**నాగర్‌కర్నూలు-నవభూమిబ్యూరో:** కూలిన ఎస్-ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యల్లో పురోగతి లభించింది. సొరంగంలో కూరుకుపోయిన వారి ఆచూకీ కోసం గత 16 రోజులుగా వివిధ ఏజెన్సీలకు చెందిన సహాయక సిబ్బంది నిరంతరంగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రమాదం జరిగిన 100 మీటర్ల దూరంలో డి-2 పాయింట్‌లో మనుషుల ఆనవాళ్లను కేరళ జాగిలాలు గుర్తించాయి. ఆ ప్రాంతంలో సహాయక సిబ్బంది మట్టిని తొలగించి ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్‌గా గుర్తించారు. మిగిలిన ఏడుగురి కోసం గాలింపు కొనసాగుతోంది. ఎస్ఎల్‌బీసీ సొరంగంతవ్వకాల్లో ప్రమాదం ఎనిమిది మంది కార్మికుతోపాటు ఇంజినీర్లు చిక్కుకున్న విషయం తెలిసిందే. వారంతా ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను గుర్తించి వెలికితీసేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ముగ్గురి మృతదేహాలను గుర్తించిన సహాయక సిబ్బంది.. ఆదివారం ఒకరి బాడీని వెలికితీశారు. చేతికున్న కడియం ఆధారంగా గురుప్రీత్ సింగ్‌గా ఆ బాడీని గుర్తించారు. మిగితా వారి కోసం రెస్క్యూ పనులు కొనసాగుతున్నాయి.వాటరింగ్, టీబీఎం కటింగ్ పనులు చేస్తున్నారు. మిగితా మృతదేహాలను వెలికతీసేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఇతర ఏజెన్సీలు నిర్విరామంగా శ్రమిస్తున్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక



- ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన
- ఐదింటిలో ఒకటి మిత్రపక్షమైన బీజేపీకి..
- టీడీపీ నుంచి కావలి గ్రీష్మ,బీసీ రవిచంద్ర,బీటీ నాయుడు
- 25 మందికి పైగా ఆశించిన టీడీపీ నేతలు
- మిగతా వారికి వచ్చే ఖాళీల్లో భర్తీ చేస్తామన్న సీఎం హామీ

2

అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఎమ్మెల్యే కోటా ఐదింటిలో ఒక స్థానాన్ని మిత్రపక్షం జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరఫున కొణిదెల నాగబాబు నామినేషన్ కూడా వేశారు. మిగతా నాలుగు స్థానాల కోసం తెదేపాలో తీవ్ర పోటీ నెలకొంది. ఈ క్రమంలోనే ఒక స్థానాన్ని బీజేపీకి కేటాయించి.. మిగిలిన మూడు స్థానాలకు టీడీపీ అధిష్టానం అభ్యర్థులను ప్రకటించింది. ఛాన్స్ దక్కించుకున్న వారిలో కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడు ఉన్నారు. వీరిలో గ్రీష్మ ఎస్సీ వర్గానికి చెందిన వారు కాగా.. బీద రవిచంద్ర, బీటీ నాయుడు

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి రూ. 11 వేల కోట్లు

- 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాఠశాలల నిర్మాణానికి నిధులు
- ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్లు చొప్పున విడుదల
- దేశంలో ఎక్కడా లేని విధంగా స్కూళ్ల నిర్మాణం
- 20-25 ఎకరాల్లో అన్ని వసతులు..టీచింగ్ స్టాఫ్‌కు అక్కడే వసతి
- అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల విషయంలో కీలక ముందడుగు వేసింది. ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రూ. 11 వేల కోట్లను విద్యాశాఖ మంజూరు చేసింది. 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురుకుల పాఠశాలల నిర్మాణానికి నిధులు విడుదల చేసింది. ఒక్కో గురుకుల పాఠశాలకు రూ. 200 కోట్లు చొప్పున పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



## టీచకుడికి బుద్ధి చెప్పిన పోలీసులు

- విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్
- నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించిన పోలీసులు
- నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి)లో ఘటన
- గణిత ఉపాధ్యాయుడు మనోహర్‌రెడ్డిపై కేసు
- మరో ఉపాధ్యాయుడు మోహన్‌రావు పరారీ

2

**నిర్మల్-నవభూమి:** విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధాయ్యుడు అరెస్టయిన ఘటన నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి)లో చోటు చేసుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ఉపాధ్యాయుడు మోహన్ రావు పరారీలో ఉండగా.. గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. వీరిద్దరూ కలిసి కొన్ని నెలలుగా విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు.

ఇష్టమొచ్చినట్లు తాకుతూ.. డబుల్ మీనింగ్ డైలాగులతో చిన్నారులను భయభ్రాంతులకు గురి చేశారు. వారి వేధింపులు తాళలేక ఫిబ్రవరి 4న విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చెప్పారు. దీంతో వారంతా పెద్దఎత్తున పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఇద్దరు టీచర్లతోనూ తీవ్ర వాగ్వాదానికి దిగారు. విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. అయితే హెచ్ఎమ్ మాత్రం వారిపై చర్యలు తీసుకోలేదు. దీంతో ఆగ్రహించిన బాధితులు కలెక్టర్, డీఈవోకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన డీఈవో.. ఉపాధ్యాయులు మోహన్ రావు, మనోహర్ రెడ్డి విద్యార్థినిలతో తప్పుగా ప్రవర్తించారని నిర్ధారించారు. ఈ మేరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్ఎమ్‌తోపాటు టీచర్లిద్దరినీ సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ

# 2 రోజుల్లో వెయ్యి మంది హతం

- సిరియాలో మళ్లీ చెలరేగిన హింస
- భద్రతా దళాలు, అసద్ వర్గం ఘర్షణల్లో వెయ్యి మందికి పైగా దుర్మరణం
- వీధుల్లో గుట్టలు గుట్టలుగా పడిఉన్న మృతదేహాలు

2



సిరియా-నవభూమిబ్యూరో

ఆ దేశంలో వీధుల్లో మృతదేహాల గుట్టలు పశ్చిమాసియా అంటేనే అత్యంత కల్లోలం అనే సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పటికే హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఏడాదిన్నర నుంచి రావణకాష్టంగా రగులుతూ ఉంది ఆ ప్రాంతం ఊచకోతకు అర్థం ఇదేనేమో..? అంతర్యుద్ధం ఇలాగే ఉంటుందేమో..? అన్నట్లుగా ఆ దేశంలో హింస చెలరేగుతోంది.. ఎంతగా అంటే.. వీధుల్లో శవాలు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి.. బయటకు వస్తే ప్రాణం పోయినట్లే అనే పరిస్థితి ఉండడంతో వాటిని కనీసం పట్టించుకునేవారు లేరు.. కేవలం రెండు రోజుల్లోనే వెయ్యి మందిపైగా ఊచకోతకు గురయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పశ్చిమాసియా అంటేనే అత్యంత కల్లోలం అనే సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పటికే హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఏడాదిన్నర నుంచి రావణకాష్టంగా రగులుతూ ఉంది ఆ ప్రాంతం. ఇదే ప్రాంతంలోని సిరియాలో ఇప్పుడు హింస చెలరేగుతోంది. ఈ దేశ మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మూడు

# ఉగ్రోష్ణత!



- ◆ హెచ్చరిక జారీ చేసిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ..
- ◆ మూడు జిల్లాల్లోని 39 మండలాల్లో వడగాల్పులు

2


**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ చెప్పారు. రానున్న రెండ్రుజుల్లో అల్లూరి సీతారామరాజు , పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు వీయనున్నట్లు హెచ్చరించారు. ఈ రెండ్రుజులపాటు ఆయా జిల్లాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సోమవారం రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, మారేడుమిల్లి, నెల్లిపాక, వై.రామవరం మండలాల్లో వడగాల్పులు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియమ్మవలస, పార్వతీపురం, సీతంపేట, సీతానగరం మండలాల్లో వేడి గాలులు భారీగా వీయనున్నట్లు హెచ్చరించారు. అలాగే ఏలూరు జిల్లాలోని కుకునూర్, వేలేర్పాడు మండలాల్లోనూ వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మంగళవారం నాడు ఈ మూడు జిల్లాల్లోని 39 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. ఆయా జిల్లాల ప్రజలు ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు



# అశ్రునయనాల మధ్య ప్రవీణ్ అంతిమ వీడ్కోలు

**కేశంపేట-నవభూమి:** అమెరికాలో దుండగుల కాల్పుల్లో మరణించిన గంప ప్రవీణ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ప్రవీణ్ కుటుంబసభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు పలికారు.అమెరికా నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం తెల్లవారుజామున వచ్చిన గంప ప్రవీణ్ పార్థివదేహాన్ని భారత రాయబార కార్యాలయ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శంషాబాద్ నుంచి నేరుగా కేశంపేట మండల కేంద్రానికి తరలించి ప్రవీణ్ నివాసంలో కుటుంబ సభ్యుల సందర్శనార్థం కొద్దిసేపు ఏర్పాటు చేశారు. కేశంపేట మాజీ సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి, పాలమూరు చారిట్రబుల్ ట్రస్ట్ అధినేత విష్ణువర్ధన్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు ప్రవీణ్‌కు నివాళులర్పించారు. అంతిమయాత్ర దారి పొడవున పూలవర్షం కురిపించడంతోపాటు ప్రవీణ్‌ను కడసారి చూసేందుకు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు-రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంతకాలం కిందట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఖర్చుల కోసం ఓ స్టార్ హెటల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ నెల 5వ తేదీన ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి సమీపంలోని బీచ్ దగ్గర తాజాగా ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడ్డ ప్రవీణ్ అక్కడికక్కడే మరణించారు.



# బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి 3500 నాటు కోళ్లు మృతి



**నర్సాపూర్ -నవభూమి:** బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి నాటు కోళ్లు మృతి చెందాయి. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నాటుకోళ్ల వ్యాపారి పాత్‌లోత్ ప్రసాద్ 3500 నాటుకోళ్లను పెంచుతూ ఉపాధి పొందుతున్నాడు. బాయిలర్ కోళ్లనే కాకుండా నాటు కోళ్లను కూడా పెంచుతూ ఉపాధి పొందుతున్నాడు. ప్రసాద్ ఫామ్ పక్కనే గల బాయిలర్ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ సోకడంతో అన్ని కోళ్లు మృతి చెందాయని, ఆ కోళ్ల ఫామ్‌కు కొద్ది దూరంలోనే తన నాటు కోళ్ల ఫామ్ ఉందని అందులో 3500 నాటు కోళ్లను పెంచుతుండగా బాయిలర్ కోళ్లకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ తన నాటు కోళ్లకు కూడా వ్యాపించడంతో అన్ని మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు.నాటు కోళ్ల పిల్లల పెంపకానికి 8 లక్షల వరకు వెచ్చించానని అవి చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయానంటూ లబోదిబోమంటున్నాడు. బోర్లు సైతం వేయించానని, తన నాటు కోళ్ల ఫామ్ వద్ద పుష్కలంగా నీళు,, దాన ఉన్నాయని ఇంతకుముందు 5 సార్లు నాటు కోళ్లను పెంచి విక్రయించానని, ఎప్పుడు ఇలా జరగలేదని, కేవలం బర్డ్ ఫ్లూ వాళ్లనే తన నాటు కోళ్లు చనిపోయాయి అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరాడు.

# నగరంలో పట్టుబడిన బంగ్లాదేశ్ అమ్మాయిలు.. విచారణ ప్రారంభించిన పోలీసులు..



**హైదరాబాద్-నవభూమి:** ఇటీవల ఖైరతాబాద్, చాదర్ ఘాట్ పరిధిలో కొందరు యువతులు వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఖైరతాబాద్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రకారం పోలీసులు ఆరుగురిని కస్టడీలోకి తీసుకున్నారు. వారిలో నలుగురు యువకులతో పాటు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు.బంగ్లాదేశ్ అమ్మాయిల వ్యభిచారం కేసులో పోలీసులు, ఎన్ఐఏ విచారణను ముమ్మరం చేశారు. ఇటీవల ఖైరతాబాద్, చాదర్ ఘాట్ పరిధిలో కొందరు యువతులు వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఖైరతాబాద్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రకారం పోలీసులు ఆరుగురిని కస్టడీలోకి తీసుకున్నారు. వారిలో నలుగురు యువకులతో పాటు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. మూడు రోజుల కస్టడీలో రెండో రోజు విచారణను కొనసాగిస్తున్నారు. రేపటితో విచారణ ముగియబోతోంది. ఈ ఆరుగురిని ఎన్ఐఏ, సీఐ సెల్ అధికారులు రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు.ఇక, చాధర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో కూడా మరో ఎనిమిది మంది పట్టుబడ్డారు. వారిని ఈనెల 11వ తేదీన పోలీసులు కస్టడీలోకి తీసుకోనున్నారు. 13వ తేదీ వరకు వీరిని విచారించబోతున్నారు. బంగ్లాదేశ్, బర్మా నుంచి వీరు దేశంలోకి ఎలా వచ్చారనే విషయంపై పోలీసులు ప్రధానంగా ఆరా తీస్తున్నారు. వీరికి ఆశ్రయం ఇచ్చిన వారి వివరాలు, ఆధార్ కార్డు ఎలా పొందారన్న అంశాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మృతదేహం లభ్యం

**దోమలపెంట-నవభూమి:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన ఎనిమిది మందిలో.. 16 రోజుల సహాయక చర్యల తర్వాత ఒకరి మృతదేహం లభ్యమైంది. మృతుడిని ర్యాబిన్స్ ఆపరేటర్ గురుప్రీత్‌సింగ్‌గా గుర్తించారు. ఆయన స్వస్థలం పంజాబ్‌లోని చీమాకలాన్. కేరళ నుంచి తెప్పించిన క్యాడవర్ డాగ్స్ గుర్తించిన చోటే.. గురుప్రీత్ మృతదేహం లభ్యమైంది. శనివారం రాత్రి సహాయక బృందాలకు ఓ చేయి కనిపించగా.. కాంక్రీట్ మాదిరిగా గట్టిపడ్డ మట్టిలోంచి.. దెబ్బతినకుండా మృతదేహాన్ని తీసేందుకు సహాయక బృందాలు సుమారు 12 గంటల పాటు శ్రమించాయి. మృతదేహం నిలువున ఉన్నట్లు గుర్తించి, 12 అడుగుల మేర తవ్వకాలు జరిపాయి. టీబీఎంకు చెందిన వ్యర్థాలను సైతం.. ఏడు లేయర్ల మేర తొలగించాక, గురుప్రీత్‌సింగ్ మృతదేహం లభ్యమైంది. ఆదివారం సాయంత్రం 4 గంటలకు మృతదేహాన్ని తీయగా.. 6 గంటలకు టన్నెల్ నుంచి బయటకు తీసుకువచ్చి, పోస్టుమార్టం నిమిత్తం అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆదివారం అర్ధరాత్రే పోస్టుమార్టం ప్రక్రియ పూర్తవ్వగా.. మృతదేహాన్ని పంజాబ్‌కు తరలించారు. గత సోమవారం నుంచి గాలింపును తీవ్రతరం చేయగా.. జీపీఆర్ రాడార్లు, ఆక్వా-ఐ యంత్రాలు, స్నిఫర్ డాగ్స్, కేరళ నుంచి తెప్పించిన క్యాడవర్ శునకాలను వినియోగించారు. జీపీఆర్ గుర్తించిన ఐదు ప్రాంతాల్లో కొన్ని చోట్ల తవ్వకాలు జరిపినా.. గల్లంతైన వారి ఆచూకీ లభించలేదు. గురువారం రంగంలోకి దిగిన క్యాడవర్ డాగ్స్ రెండు ప్రాంతాలను గుర్తించాయి. వాటిల్లో ఓ ప్రాంతం ప్రమాద స్థలికి చేరువలో ఉంది. సింగరేణి, ర్యాట్ మైనర్లు చెరో ప్రాంతంలో తవ్వకాలు జరిపారు. శనివారం రాత్రి ఓ చేయి ఉన్నట్లు ఎన్‌డీఆర్‌ఎఫ అసిస్టెంట్ కమాండెంట్ హరీశ్ గుర్తించడంతో.. తవ్వకాలు జరిపారు. ఈ ప్రాంతం టన్నెల్‌లో 13.8 కిలోమీటర్ల దూరంలో.. టీబీఎంకు 50 మీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన మరో ప్రాంతం టీబీఎంకు 16 మీటర్ల దూరంలో ఉంది. ఆదివారం ఈ శునకాలు మరో రెండు ప్రాంతాలను గుర్తించాయి. ఈ మూడు చోట్ల తవ్వకాలు కొనసాగుతున్నాయి. అయితే.. ఈ ప్రాంతం సున్నితంగా ఉందని సింగరేణి మైనర్లు చెబుతున్నారు. ఈ 3 ప్రాంతాలు టీబీఎం నుంచి 10-16మీటర్ల దూరంలో ఉన్నాయి. అక్కడ ఊట నీటిని తొలగిస్తుండగా.. మిగతా మట్టి కాంక్రీట్ మాదిరిగా గట్టిగా తయారవుతూ తవ్వకాలకు ఆటంకంగా మారిందని వివరిస్తున్నారు. దీంతో.. సహాయక బృందాలపై పైనుంచి మట్టి పెళ్లలు కూలకుండా ఉండేందుకు దుంగలను తెప్పించారు. వీటిని సపోర్ట్‌గా వినియోగించి, తవ్వకాలు జరుపుతారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన మూడు ప్రాంతాల్లో 15 అడుగుల మేర మట్టిని తవ్వాల్సి ఉందని అధికారులు చెప్పారు.

టన్నెల్‌లో చిక్కుకుపోయిన వారిని గుర్తించేందుకు 16 రోజులుగా 12 ఏజెన్సీలకు చెందిన బృందాలు శ్రమిస్తున్నాయి. జీపీఆర్ రాడార్, ఆక్వా-ఐ పరికరాలను గుర్తించినా.. గల్లంతైన వారిని గుర్తించడం సాధ్యం కాలేదు. దీంతో.. కేరళ పోలీసులు వినియోగించే క్యాడవర్ డాగ్స్‌ను రప్పించారు. బెల్జియం మెలినోయిస్ జాతికి చెందిన మాయ, మార్ఫి అనే శునకాలను కేరళ బృందాలు రంగంలోకి దింపాయి. కేరళలో ప్రకృతి వైపరీత్యాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాలు ఎక్కువగా ఉండడంతో.. సుమారు 17 శునకాలను కొనుగోలు చేసి, వాటికి మానవ అవశేషాలను గుర్తించడంలో శిక్షణనిచ్చారు. ఇవి మానవ, జంతు కళేబరాల అవశేషాలను వేర్వేరుగా గుర్తిస్తాయి.

# సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో తుది తీర్పు



**మిర్యాలగూడ-నవభూమి:** 2018లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన పరువు హత్య తీవ్ర సంచలనం సృష్టించింది. మిర్యాలగూడకు చెందిన మారుతీరావు కూతురు అమృత, అదే ఊరికి చెందిన ప్రణయ్‌లు స్కూల్ ఏజ్ నుంచే ప్రేమించుకుని 2018లో పెళ్లి చేసుకున్నారు. తన కుమార్తె కులాంతర వివాహం చేసుకుందన్న కోపంతో తండ్రి మారుతీరావు సుపారీ గ్యాంగ్‌తో 2018 సెప్టెంబరు 14వ తేదీన ప్రణయ్‌ను హత్య చేయించాడు. ఈ పరువు హత్యగా దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. హతుడు ప్రణయ్ తండ్రి బాలస్వామి ఇచ్చిన ఫిర్యాదుతో ఎనిమిది మందిపై 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ల కింద మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేసి 2019 జూన్ 12న 1600 పేజీల్లో చార్జిషీట్‌ను దాఖలు చేశారు.చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించింది. తుది తీర్పును మార్చి 10, ఆదివారంకు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఎ-1 మారుతీ రావు, ఎ-2 బీహార్ కు చెందిన సుభాష్ శర్మ, ఎ-3 అజ్గర్ అలీ, ఎ-4 అబ్దులా భారీ, ఎ-5 ఎం.ఏ కరీం, ఎ- 6 శ్రవణ్ కుమార్, ఎ-7 శివ, ఎ-8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్లో నిందితులుగా పేర్కొన్నారు. ఈ కేసు విచారణ కొనసాగుతున్న సమయంలోనే ప్రధాన నిందితుడు మారుతీరావు (ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.న్యాయస్థానం వెల్లడించే తుదితీర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో A-2 సుభాష్ శర్మ, A-3 అస్గర్ అలీ విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నారు. అయితే తుది తీర్పు కోసం ప్రణయ్ కుటుంబ సభ్యులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ప్రభుత్వ అధికారులే ఆమె పుట్టినింటివారయ్యారు



**హైదరాబాద్-నవభూమి:** పూజా అలియాస్ మౌనిక చిన్నతనంలో ఉండగానే తల్లిదండ్రులిద్దరూ చనిపోయారు. కన్నవారు తప్ప ఎవరూ లేకపోవడంతో పూజతోపాటు, ఆమె ముగ్గురు చెల్లెళ్లలను ప్రభుత్వం చేరదీసింది.. బాలసదన్‌లో ఆశ్రయం కల్పించి వారికి చదువు చెప్పించింది ప్రభుత్వం. వీరిలో పూజ ఇంటర్మీడియట్ వరకు చదువుకుని కంప్యూటర్ శిక్షణ తీసుకుని ఓ ప్రయివేటు సంస్థలో ఉద్యోగం చేస్తోంది. పెళ్లీడుకొచ్చిన పూజకు పెళ్లి చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో తనకు నచ్చిన సాయితేజతో పెళ్లి జరిపించాలని అధికారులను కోరింది పూజ. మంథని పట్టణానికి చెందిన సాయతేజ కుటుంబం గురించి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పూర్తి వివరాలు సేకరించారు. పూజతో సాయితేజకు వివాహం జరిపిస్తే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు వస్తాయా అన్న కోణంలో తల్లిదండ్రుల్లాగా అందరినీ అడిగి ఓ నిర్ణయానికి వచ్చారు. సాయితేజ కుటుంబానికి కూడా కౌన్సిలింగ్ ఇచ్చారు. తల్లిదండ్రులు లేని పూజకు ఏ కష్టం రాకుండా చూసుకోవాలని చెప్పారు. అంతేకాదు.. ఆమె చెల్లెళ్లకు కూడా భవిష్యత్తులో మీరు బంధువులుగా సాయం అందించాలని చెప్పారు. అన్నింటికీ సాయితేజ కుటుంబీకులు ఒప్పుకోవడంతో ఆదివారం ప్రభుత్వ అధికారుల సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మహిళా సంక్షేమ అధికారి సబిత, ఇతర అధికార యంత్రాంగమంతా హాజరయ్యారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి నవదంపతలును ఆశీర్వదించారు.పెళ్లి కూతురుకు అమ్మానాన్ని లేరనే లోట తెలియకుండా భాజా భజంత్రీల నడుమ, కమ్మని విందు బోజనాలు ఏర్పాటు చేసి పెళ్లి తంతు నిర్వహించారు. తాలిబొట్టు, మెట్టెలు, ఇంట్లోకి కావాల్సిన పట్టు పరుపులు, మంచం, ఇతర గృహపకరణాలన్నీ అధికారులు తలో చేయి వేసి అందించారు. కొందరు దాతలు కూడా ముందుకు వచ్చి పూజ వివాహానికి ఆర్థిక సహాయం అందించారు. టీఎన్జీవోలు, గెజిటెడ్ అధికారులు కూడా తమ వంతు సాయం అందించారుతల్లిదండ్రులను కోల్పోయి ముగ్గురు చెల్లెళ్లతో సహా ప్రభుత్వ ఆశ్రమంలో చేరిన ఓ యువతి పెళ్లీడుకు రావడంతో ప్రభుత్వమే పెళ్లి చేస్తోందని చెప్పారు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. 20 ఏళ్ల వయస్సులోనే పెళ్లి చేయడం కొంత ఇబ్బందిగా ఉన్నా.. భవిష్యత్తులోనూ ఆమెను బాగా చదివించాలని సాయితేజను కోరినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం తరపున ఏం కావాలన్నా సాయం అందిస్తాం. తనకు ఎవరూ లేరను అనుకోవద్దని.. తనకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. వారు జీవితంలో స్థిరపడేందుకు సర్కారు అండగా ఉంటుందని చెప్పారు.పూజకు తాను అనాథను అనే విషయం గుర్తుకు రాకుండా ఐదు రోజుల పెళ్లి అంగరంగ జరిపించారు. ఇప్పటికే మెహిందీ ఫంక్షన్, హల్దీ ఫంక్షన్ వంటివి కూడా నిర్వహించారు. అధికారులే పూజను ఇంటికి తీసుకెళ్లి పెళ్లి కూతురుగా ముస్తాబు చేసారు. జిల్లా యంత్రాంగమంతా హాజరై అక్షింతలతో ఆశీర్వదించగాపూజా, సాయితేజ ఓ ఇంటివారయ్యారు. ఐదు రోజుల పాటు ఘనంగా పెళ్లి చేశారు చాలా సంతోషంగా ఉందని చెప్పారు పూజ. తన వివాహానికి సహకరించిన ప్రభుత్వ యంత్రాంగానికి సాయితేజ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో తామిద్దరం చాలా ఆనందంగా ఉంటామని చెప్పారు. తామిద్దరం ఇష్టపడి పెళ్లి చేసుకున్నామని.. తన తల్లిదండ్రులు సహకరించారన్నారు సాయితేజ.నారు పోసినవాడే నీరు పోస్తాడని చాలా మంది చెబుతుంటారు. నిజంగానే పూజతో పాటు, తన చెల్లెళ్లకు సర్కారు అండగా నిలిచింది. వారని చదివించడమే కాదు ఓ మంచి పెళ్లి సంబంధం కుదుర్చడంలో పెళ్లి పెద్దపెద్దల పాత్ర పోషించింది. సర్కారు చేసిన ఈ పెళ్లి శుభప్రదం కావాలని. నవ దంపతులు భవిష్యత్తులో ఆదర్శ జంట అవాలని ఆశిద్దాం.

# రాములమ్మకు ఎమ్మెల్సీ

(1వపేజీ తరువాయి)స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఎవరూ ఊహించని విధంగా విజయశాంతి, శంకర్ నాయక్ పేర్లు తెరపైకి రావడం గమనార్హం. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో అద్దంకి దయాకర్ మాల సామాజిక వర్గ నేతకు ప్రాధాన్యత లభించింది. మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితులకు కూడా టికెట్ దక్కుతుందని ఆశించినప్పటికీ.. అలా కూడా జరగలేదు. ఇక, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావితం చూపే కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతకు ఎమ్మెల్సీ టికెట్ దక్కుతుందని భావించినప్పటికీ.. నిరాశ ఎదురైంది. రేవంత్ మిత్రుడుగా పేరున్న కమ్మ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కుసుమ కుమార్ పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరిగినప్పటికీ.. ఆయనకు కూడా మొండి చేయే దక్కింది. హైదరాబాదులో దాదాపుగా 5 లక్షల మంది కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటంతో కుసుమకుమార్ ఎంపిక కలిసొస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం భావించింది. కొన్ని నెలల క్రితం కమ్మ గ్లోబల్ ఫోరం సమావేశాన్ని ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డిని కూడా కుసుమకుమార్ ఆహ్వానించారు. దీంతో కుసుమ కుమార్‌కు ఎమ్మెల్సీ టికెట్ ఖరారవుతుందని అంతా ఊహించారు. కానీ, రాష్ట్ర నాయకత్వం అంచనాలకు భిన్నంగా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేయడం గమనార్హం. ఎంబీసీల నుంచి మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, చరణ్ కౌశిక్ రేసులో ఉన్నప్పటికీ.. వారిని కూడా పక్కనపెట్టారు. ఎమ్మెల్యే కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు మార్చి 10వ తేదీలోకా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఆధారంగా మూడు కాంగ్రెస్ పార్టీకి, ఒకటి బీఆర్ఎస్‌కు వచ్చే అవకాశం ఉంది. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరికొన్ని ఓట్లు అవసరమవుతాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు ఓట్లు వేస్తే కాంగ్రెస్ కు నాలుగో సీటు లభించే అవకాశమున్నా.. సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో వారి వైఖరిపై ఉత్కంఠ నెలకొంది.

# విశ్వవిజేతగా టీమిండియా

(1వపేజీ తరువాయి)బౌలర్లలో మిచెల్ సాంట్నర్ (2/46), మైకేల్ బ్రేస్‌వెల్(2/28) రెండేసి వికెట్లు తీయగా.. రచిన్ రవీంద్ర, కైల్ జెమీసన్ చెరో వికెట్ పడగొట్టాడు.

**రోహిత్ మార్క్ బ్యాటింగ్..**
లక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. రెండో బంతినే తన ట్రేడ్ మార్క్ పుల్ షాట్‌తో సిక్సర్ తరలించిన రోహిత్ శర్మ దూకుడుగా ఆడాడు. శుభ్‌మన్ గిల్(31) నిదానంగా ఆడినా.. రోహిత్ వేగంగా పరుగులు రాబట్టాడు. దాంతో పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 64 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 41 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని మిచెల్ సాంట్నర్.. గ్లేన్ ఫిలిప్స్ స్టన్నింగ్ క్యాచ్‌తో విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను కళ్లు చెదిరే క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 105 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

**నిరాశపర్చిన కోహ్లీ..** ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(1) మైకేల్ బ్రేస్‌వెల్.. వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. దాంతో వరుసగా రెండు ఓవర్లు మెయిడిన్ అయ్యి టీమిండియా బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. రచిన్ రవీంద్ర బౌలింగ్‌లో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో రోహిత్ శర్మ స్టంపౌటయ్యాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి శ్రేయస్ అయ్యర్ ఆచితూచి ఆడాడు.

**ఆదుకున్న అయ్యర్..**
ముందుగా ఓ భారీ సిక్సర్‌తో ఒత్తిడి తగ్గించిన అయ్యర్.. వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. అతను ఇచ్చిన ఓ సునాయస క్యాచ్‌ను కైల్ జెమీసన్ నేలపాలు చేశాడు. అయితే ఆ కాసేపటికే శ్రేయస్ అయ్యర్‌ను మిచెల్ సాంట్నర్ పెవిలియన్ చేర్చాడు. దాంతో మళ్లీ మ్యాచ్ ఉత్కంఠగా మారింది. క్రీజులోకి వచ్చిన రాహుల్ సాయంతో అక్షర్ పటేల్ జట్టు స్కోర్‌ను 200 ధాటించాడు. కానీ అనవసర షాట్ ఆడి క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా ఓ భారీ సిక్సర్ బాదడంతో టీమిండియా విజయం లాంఛనమే అని అంతా అనుకున్నారు. కానీ అతను కూడా అనవసర షాట్‌తో పెవిలియన్ చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన రవీంద్ర జడేజాతో కలిసి రాహుల్.. సింగిల్స్‌తో విజయం దిశగా జట్టును నడిపించాడు. జడేజా బౌండరీతో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# సిపిఐకి ఎమ్మెల్సీ సీటు

**కొత్తగూడెం మార్చి 9 నవభూమి ప్రతినిధి:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ మిత్రపక్షంగా తన పార్టీ కి ఎమ్మెల్సీ సీటు సాధించడంలో విజయం సాధించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో నాలుగింటిలో అధికార పక్షం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే బలం ఉంది. ఇందులో ఒక స్థానం తమకు కేటాయించాలని అసెంబ్లీ ఎన్నికలకు ముందే పొత్తుల్లో భాగంగా సిపిఐ పార్టీ కాంగ్రెస్ నుండి వాగ్దానం తీసుకుంది. అయితే కాంగ్రెస్ లో ఆశావాహులు పెరిగిపోవడంతో ఈసారి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయింపు కష్టమేమోనని వార్తలు వెలువడ్డాయి. వాటిని తోసిపుచ్చి కాంగ్రెస్ అధిష్టానం ఆదివారం ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో ఒక స్థానం సిపిఐ కి కేటాయిస్తున్నట్టు పేర్కొంది. దీంతో కూనంనేని సాంబశివరావు పార్టీకి సీటు సాధించడంలో విజయం సాధించారు. సిపిఐ కి సీటు దక్కకపోవచ్చు అని ఆదివారం కూడా పెద్ద ఎత్తున చర్చ కొనసాగింది. గవర్నర్ కోటాలో సిపిఐ కి సీట్ ఇస్తారని వినపడింది. అయితే వీటన్నిటిని కాదని కాంగ్రెస్ అధిష్టానం ముందుగా ఇచ్చిన మాట ప్రకారం సిపిఐ కి ఒక సీటు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో సిపిఐ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. తమకు ఒక సీటు కేటాయించాలని ఇటీవల రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు సిపిఎస్ సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ తదితరులు సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి రూ. 11 వేల కోట్లు

(1వపేజీ తరువాయి) మాట్లాడుతూ.. ఇలాంటి స్కూల్స్ దేశంలో ఎక్కడా లేవన్నారు. 20-25 ఎకరాల్లో అన్ని వసతులతో టీచింగ్ స్టాఫ్స్‌కి కూడా అక్కడే వసతి ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని డిప్యుటీ సీఎం తెలిపారు. అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు.ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో డిజిటల్ పాఠాలు ఉండేలా డిజైన్ చేశామన్నారు. ప్రైవేట్‌లో చదివించలేని పిల్లలకు కార్పొరేట్ స్థాయి వసతులతో విద్య అందిస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. రాష్ట్ర విద్యారంగంలో ఈ స్కూల్స్ విప్లవాత్మక నిర్ణయమని చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా.. ప్రజల జీవన స్థితిగతులు మార్చడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని డిప్యుటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రభుత్వం కోళ్లు, పశువుల రేకుల షెడ్లలో పాఠశాలలు ఏర్పాటు చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం రూ. 7.19 లక్షల కోట్లను అప్పు చేసిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన ఒక పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలని అన్నారు. ఆ దిశగా పనిచేస్తున్నామన్నారు. మంచి కార్యక్రమాలు చేస్తుంటే.. ఓర్వలేకనే ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# టీచకుడికి బుద్ధి చెప్పిన పోలీసులు

(1వపేజీ తరువాయి)చేశారు.మరోవైపు మనోహర్ రెడ్డిపై గతంలోనూ ఇలాంటి ఫిర్యాదులు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. పని చేసిన ప్రతి చోటా స్టూడెంట్స్?తో ఇలానే ప్రవర్తించినట్లు సమాచారం. ఈ మేరకు పలువురు తల్లిదండ్రులు సైతం అతనిపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. కాగా, తప్పుడు పనులు చేసి ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చారని పలువురు వారిపై మండిపడుతున్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని, మరోసారి ఇలాంటి ఘటనలకు ఎవ్వరూ పాల్పడకుండా తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక

(1వపేజీ తరువాయి)బీసీ వర్గానికి చెందిన వారు. చివరి నిమిషంలో భాజపా పెద్దల నుంచి ఒత్తిడి రావడంతో ఆ పార్టీకి ఒక సీటు కేటాయించినట్టు తెలుస్తోంది. ఇక ఎమ్మెల్సీ స్థానం ఆశించిన వారిలో సుమారు 25 మంది ఉన్నారు. వారిలో దాదాపు 10 మంది మాత్రం సీరియస్‌గా ప్రయత్నాలు చేసినట్టు సమాచారం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను సైతం తమకు మద్దతుగా ఉన్న నాయకులతో పాటు కలిసినట్టుగా కూడా చెబుతున్నారు. కానీ ఈసారి ఛాన్స్ దక్కని వారికి 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయని అప్పుడు అవకాశం కల్పిస్తామని ఆశావహులకు పార్టీ పెద్దలు సర్ది చెబుతున్నారు. బీజేపీకి ఒక సీటు సర్దుబాటు చేయడంతో ఒక స్థానాన్ని ఇవ్వాల్సి వచ్చిందని అంటున్నారు సీనియర్ నేతలు. ఇప్పటికే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి జవహర్, దువ్వారపు రామారావు, టీడీ జనార్ధన్‌కు అధిష్ఠానం నుంచి ఫోన్లు వెళ్లినట్టు సమాచారం. ఇక ఛాన్స్ దక్కించుకున్న నేతలు సీఎం చంద్రబాబు, లోకేష్ లకు తమ కృతజ్ఞతలు చెబుతున్నారు.

# 2 రోజుల్లో వెయ్యి మంది హతం

(1వపేజీ తరువాయి)నెలల కిందట పదవిని వదిలేసి రష్యాకు పారిపోయిన సంగతి తెలిసిందే. నాడు అసద్ ను కేవలం రెండు రోజుల్లో సాగనంపారు తిరుగుబాటుదారులు. అయితే, ఇప్పుడు అసద్ మద్దతుదారులు తిరుగుబాటు చేస్తున్నారు. దీంతో సిరియాలో మళ్లీ హింస చెలరేగింది. భద్రతా దళాలు, అసద్ వర్గం ఘర్షణల్లో రెండు రోజుల్లో వెయ్యిమంది పైగా ప్రాణాలు కోల్పోయారు. 2014లో సిరియాలో అసద్ కు వ్యతిరేకంగా తిరుగుబాటు మొదలైంది. దీన్ని రష్యా సాయంతో ఆయన అణచివేశారు. అయితే, ఆ అంతర్యుద్ధం మొదలైన తర్వాత అత్యంత ఘోరమైన ఘటనగా తాజా ఘటన అని అంటున్నారు. అసద్ మద్దతుదారులు దాడికి దిగగా భద్రతా దళాలు ప్రతి దాడి మొదలుపెట్టాయి. దీంతో 745 మంది సాధారణ పౌరులు, 125 మంది భద్రతా బలగాలు, 148 మంది అసద్ మద్దతుదారులు ప్రాణాలు కోల్పోయారు. ముస్లింలలోనే అసద్ ది అలావైట్ తెగ. ఈ వర్గం సిరియాలో మైనారిటీ. కానీ, 50 ఏళ్లకుపైగా సిరియాలో వీరిదే రాజకీయ అధికారం. అసద్ ను ఎట్టకేలకు సాగనంపినా లకాటియా ప్రాంతంలో ఆయన వర్గానికి పట్టుంది. ఇప్పుడీ ప్రాంతంలోనే తిరుగుబాటుతో విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయింది అసద్ కుటుంబంతో పాటు రష్యాకు పారిపోగా.. తిరుగుబాటుదారులు కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు. దీన్ని అసద్ వర్గం వ్యతిరేకిస్తూ జబ్లే నగరంలో భద్రతా సిబ్బందిపై దాడికి దిగారు. దీంతో అలావైట్లు అధికంగా ఉండే ప్రాంతాల్లోకి ప్రభుత్వ దళాలు వెళ్లి ఊచకోతకు దిగుతున్నట్లు తెలుస్తోంది. ఇళ్లకు నిప్పంటిచడంతో పెద్దఎత్తున ఘర్షణలకు దిగుతున్నారు. బనియాస్ పట్టణంలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలు వీధుల్లో, ఇళ్లలో పడి ఉన్నాయి. సిరియాలో అసద్ పాలన సమయంలో రష్యా దళాలు ఉన్నాయి. అసద్ తప్పుకొనే సమయంలోనే అవి కూడా వైదొలగాయి. ఇప్పుడు అక్కడ తిరుగుబాటుదారుల ప్రభుత్వానికి అమెరికా పరోక్ష మద్దతు ఉన్నట్లు చెబుతున్నారు. తాజాగా ఘర్షణలు ఎక్కడకు దారితీస్తాయో చూడాలి.

# ఉగ్రోష్ణత!

(1వపేజీ తరువాయి)తీసుకోవాలని కూర్మనాథ్ సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు కండువా లేదా రుమాలు తలకు కట్టుకోవాలని, వెంట గొడుగు తీసుకెళ్లాలని చెప్పారు.

కాగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొన్ని రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఎండలు, రాత్రి వేళ చలిగాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇవాళ (ఆదివారం) నంద్యాల జిల్లా ఆలమూరులో 40.3, కర్నూలు జిల్లా లద్దగిరిలో 39.6, వైఎస్ఆర్ కడప జిల్లా నల్లచెరువుపల్లిలో 39.4 సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. అలాగే సత్యసాయి జిల్లా కుటగుల్ల, పెనుకొండలో 38.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. ఎండలు పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు.

# ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రవ్యాప్తంగా బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీ ఎడ్‌సెట్-2025) షెడ్యూల్ విడుదలైంది. ఆదివారం వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో వర్సిటీ వైస్ చాన్సలర్, ఎడ్‌సెట్-2025 చైర్మన్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బైరు వెంకట్రామిరెడ్డి దీనిని విడుదల చేశారు. ఈ నెల 12 నుంచి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులను స్వీకరిస్తామని కన్వీనర్ పేర్కొన్నారు. మే 13 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు.



## జూనియర్లను కిడ్నాప్ చేసి కొట్టిన సీనియర్లు.. నలుగురు మెడికల్ స్టూడెంట్స్ సస్పెండ్



**అహ్మదాబాద్-నవభూమి:**జూనియర్ మెడికల్ స్టూడెంట్స్‌ను సీనియర్లు కిడ్నాప్ చేశారు. వారిని తిట్టడంతోపాటు కొట్టారు. జూనియర్ల ఫిర్యాదుపై మెడికల్ కాలేజీ యాజమాన్యం చర్యలు చేపట్టింది. నలుగురు సీనియర్ మెడికల్ స్టూడెంట్స్‌ను సస్పెండ్ చేసింది. గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో ఈ సంఘటన జరిగింది. మార్చి 7న ప్రభుత్వ వైద్య కాలేజీలో 2019 బ్యాచ్ స్నాతకోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్, సీనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది.కాగా, ముగ్గురు జూనియర్ మెడికల్ స్టూడెంట్స్‌ను నలుగురు సీనియర్ విద్యార్థులు ఒక చోటుకు రప్పించారు. వారిని బలవంతంగా కారులోకి ఎక్కించారు. కారు నడుపుతూ జూనియర్లను తిట్టడంతోపాటు కొట్టారు. వారిని బెదిరించారు.మరోవైపు ముగ్గురు జూనియర్ మెడికోలు ఈ సంఘటనపై పోలీసులతోపాటు కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో 11 మంది సభ్యుల కమిటీ వారి ఫిర్యాదును పరిశీలించింది. జూనియర్ మెడికల్ విద్యార్థులను అసభ్యకరంగా తిట్టి కొట్టిన సీనియర్ల చర్యను ర్యాగింగ్‌గా పరిగణించింది.కాగా, పీజీ డాక్టర్లైన మిలన్, పియూష్, మాన్, నరేన్‌ను శనివారం సస్పెండ్ చేసినట్లు ప్రభుత్వ మెడికల్ కాలేజీ డీన్ డాక్టర్ సుశీల్ కుమార్ ఝా తెలిపారు. వారి సర్టిఫికెట్లను నిలిపివేయాలని కమిటీ నిర్ణయించినట్లు వెల్లడించారు.

## బాలిక, పొరుగు వ్యక్తి అదృశ్యం.. చెట్టుకు వేలాడుతున్న మృతదేహాలు గుర్తింపు



**తిరువనంతపురం-నవభూమి:** ఒక బాలిక, పొరుగు వ్యక్తి మూడు వారాల కిందట అదృశ్యమయ్యారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. డ్రోన్ల సహాయంతో విస్తృతంగా వెతికారు. చివరకు బాలిక ఇంటి సమీపంలోని చెట్టుకు వేలాడుతున్న వారిద్దరి మృతదేహాలను పోలీసులు గుర్తించారు. కేరళలోని కాసరగోడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 11న పైవలికే గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలిక అదృశ్యమైంది. పొరుగున నివసించే 42 ఏళ్ల ప్రదీప్ కూడా అదే రోజు నుంచి కనిపించడంలేదు. దీంతో ఫిబ్రవరి 12న బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రదీప్‌పై వారు అనుమానం వ్యక్తం చేశారు.కాగా, బాలిక, పొరుగు వ్యక్తి ప్రదీప్ మొబైల్ ఫోన్లు స్విచ్చాఫ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారి మిస్సింగ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 52 మందితో కూడిన పోలీస్ బృందాలు పలు చోట్ల వెతికాయి. చివరకు ఆదివారం బాలిక ఇంటి సమీపంలోని ప్రాంతంలో చెట్టుకు వేలాడుతున్న వారిద్దరి మృతదేహాలను పోలీసులు గుర్తించారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలిక, పొరుగింటి వ్యక్తి మిస్సింగ్, మృతిపై మరింతగా దర్యాప్తు చేస్తున్నారు.

## కదులుతున్న రైలు దిగబోయి పట్టుతప్పిన మహిళ.. కాపాడిన రైల్వే కానిస్టేబుల్..!



**ముంబై-నవభూమి:** ఓ మహిళ కదులుతున్న రైలు నుంచి దిగే ప్రయత్నంలో పట్టుతప్పి ప్లాట్‌ఫామ్‌పై పడిపోయింది. మహిళ పడుతుండగా గమనించిన రైల్వే కానిస్టేబుల్ పరుగున వెళ్లి ఆమెను పక్కకు లాగేశాడు. దాంతో ఆ మహిళ ప్రాణాలతో బయటపడింది. ముంబై లోని బోరివాలి స్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను భారత రైల్వే మంత్రిత్వ శాఖసోషల్ మీడియాలో షేర్ చేసింది.రైల్వే పోలీసు చేసిన సాయాన్ని 'మిషన్ జీవన్ రక్ష'గా రైల్వే శాఖ అభివర్ణించింది. 'మహారాష్ట్రలోని బోరివాలి స్టేషన్‌లో కదులుతున్న రైలు నుంచి దిగుతున్నప్పుడు ఒక మహిళ పట్టు కోల్పోయి రైలుకు-ప్లాట్‌ఫామ్‌కు మధ్యలోకి జారిపోయింది. అక్కడే ఉన్న రైల్వే కానిస్టేబుల్ వేగంగా స్పందించి ఆమెను పైకి లాగడంతో ప్రమాదం తప్పింది. ఆయన చర్య అభినందనీయం. ప్రజలు రైళ్లలో ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవడానికి మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు' అని రైల్వేశాఖ పేర్కొన్నది.కాగా, గత నెలలో ముంబైలోని అంధేరి రైల్వే స్టేషన్‌లోనూ ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. అప్పుడు 40 ఏళ్ల వ్యక్తి రెండు బ్యాగులు మోసుకుంటూ కదులుతున్న రైలు ఎక్కేందుకు ప్రయత్నించాడు. కానీ పట్టుదొరకపోవడంతో కిందపడ్డాడు. వెంటనే స్పందించిన రైల్వే పోలీసులు అతడిని రక్షించారు. కాగా, బొరివాలీలో రైలు నుంచి జారిపడ్డ మహిళను రైల్వే పోలీస్ వేగంగా స్పందించి బయటకు లాగిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## అమెరికాలో హిందూ ఆలయంపై విద్వేషపు రాతలు.. ఖండించిన ఇండియా..!



అగ్ర రాజ్యం అమెరికా లో హిందూ ఆలయాల పై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా కాలిఫోర్నియా రాష్ట్రంలోని హిందూ ఆలయంపై కొందరు విద్వేషపు రాతలు రాశారు. చినో హిల్స్‌లోని బాప్స్ శ్రీ స్వామినారాయణ్ మందిరం పై కొందరు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ఆలయ అధికారులు ఎక్స్ వేదికగా ఈ దుశ్చర్య గురించి వెల్లడించారు.

భారత్ ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'కాలిఫోర్నియాలోని చినో హిల్స్‌లో హిందూ దేవాలయంపై జరిగిన దాడి హేయమైన చర్య. ఇలాంటి హేయమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనకు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా ప్రార్థనా స్థలాలకు తగిన భద్రత కల్పించాలని కోరుతున్నాం' అని జైశ్వాల్ పేర్కొన్నారు.గత ఏడాది సెప్టెంబర్‌లోనూ ఇలాంటి ఘటనలే చోటుచేసుకున్నాయి. కాలిఫోర్నియా శాక్రమెంటోలోని బాప్స్ శ్రీ స్వామినారాయణ మందిరంపై విద్వేషపూరిత రాతలు రాశారు. దానికి ముందు సైతం న్యూయార్క్‌లోని బాప్స్ మందిరం వద్ద దుండగులు ఇదేవిధంగా వ్యవహరించారు.

## బైక్‌పై వెళ్తున్న జర్నలిస్ట్‌ను వాహనంతో ఢీకొట్టి.. కాల్పులు జరిపి హత్య



**లక్నో-నవభూమి:** బైక్‌పై వెళ్తున్న జర్నలిస్ట్‌ను దుండగులు వాహనంతో ఢీకొట్టారు. ఆ తర్వాత అతడిపై కాల్పులు జరిపి హత్య చేశారు. కలకలం రేపిన ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. రాఘవేంద్ర బాజ్‌పాయ్ ఒక హిందీ దినపత్రికకు స్థానిక విలేకరిగా పని చేస్తున్నాడు. ఆర్టీఏ కార్యకర్త కూడా అయిన ఆయనకు శనివారం మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఫోన్ వచ్చింది. దీంతో ఇంటి నుంచి బైక్‌పై బయలుదేరాడు.కాగా, లక్నో-ఢిల్లీ జాతీయ రహదారిపై బైక్‌పై వెళ్తున్న జర్నలిస్ట్ రాఘవేంద్రను ఒక వాహనం ఢీకొట్టింది. ఆ తర్వాత అతడిపై మూడు రౌండ్లు కాల్పులు జరిగాయి. రక్తం మడుగుల్లో పడి ఉన్న రాఘవేంద్ర రోడ్డు ప్రమాదానికి గురై మరణించినట్లుగా తొలుత పోలీసులు భావించారు.మరోవైపు మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతడి శరీరంపై మూడు బుల్లెట్ గాయాలున్నట్లు డాక్టర్లు గుర్తించారు. దీంతో జర్నలిస్ట్ రాఘవేంద్రను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితులను అరెస్ట్

# ఎంత సేపు పనిచేయాలి.. సౌమ్య స్వామినాథన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో పనిగంటలపై చర్చ తీవ్రమవుతోంది. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే ఎక్కువసేపు పని చేయాల్సి వస్తుందని కొందరు భావిస్తుంటే, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిమిత గంటల పని చేయడం ఉత్తమమని మరికొందరు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు. -అధిక పని గంటలు.. శరీరంపై ప్రభావం స్వామినాథన్ మాట్లాడుతూ 'ఎక్కువసేపు పని చేయడం వల్ల సామర్థ్యం తగ్గుతుందని, అలసిపోయినప్పుడు శరీరం చెప్పినట్లు వినాలని' సూచించారు. కొంతకాలం పాటు అధికంగా పని చేయడం సాధ్యమేనని, అయితే దీర్ఘకాలం పాటు అలాంటి పని తీరు కొనసాగించడం శ్రేయస్కరమికాదని పేర్కొన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో వైద్య, ఆరోగ్య రంగాల్లోని వారు రెండేళ్ల పాటు తీవ్ర ఒత్తిడిలో పనిచేశారని, దీని ప్రభావంగా కొందరు వృత్తులనే విడిచిపెట్టాల్సి వచ్చిందని వివరించారు. మాస్టర్ ప్లాన్ -ఉత్పాదకతకు విరామం అవసరం ఉత్పాదకతను మెరుగుపరచాలంటే కేవలం గంటల కొద్దీ పనిచేయడం కంటే, మానసిక విశ్రాంతిని కూడా ప్రాధాన్యత ఇవ్వాలని స్వామినాథన్ సూచించారు. "మీరు టేబుల్ వద్ద 12 గంటలు కూర్చుంటే సరిపోదు. ఎనిమిది గంటల తర్వాత మీ పనితీరు ఎలా ఉందో విశ్లేషించుకోవాలి. గంటల సంఖ్యకంటే పని నాణ్యత ప్రధానంగా ఉండాలి" అని ఆమె అభిప్రాయపడ్డారు. అదనంగా, మానవ శరీరానికి నిద్ర అత్యవసరమని, మంచి నిద్ర తీసుకోకపోతే ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. -భారత కార్మికులపై వివిధ అభిప్రాయాలు భారత యువత వారానికి 70 గంటలు పని చేయాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. కొందరు దీనిని సమర్థిస్తుండగా, మరికొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ ఈ వ్యాఖ్యలకు మరింత ఊతమిస్తూ, వారానికి 90 గంటలు పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పిన విషయం మరోసారి చర్చకు దారి తీసింది. -సమతుల్యమైన విధానం అవసరం పని గంటలు పెంచితేనే ఉత్పాదకత పెరుగుతుందని అనుకోవడం సరైన దృక్కోణం కాదని, దాని స్థానంలో సమతుల్యమైన పని-జీవిత సమతుల్యతపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. దేశ అభివృద్ధికి, వ్యక్తిగత ఆరోగ్యానికి హానికరం కాకుండా సమతుల్య విధానాన్ని అవలంభించడం అవసరం. పునరాలోచన అవసరమైన ఈ సమస్యపై సమాజంలోని అన్ని వర్గాలు చర్చించి సమతుల్య నిర్ణయాన్ని తీసుకోవడం సమాజ హితానికి తోడ్పడుతుంది.

## అమ్మ అడిగిందని ఆమెను తీసుకొని స్కూటర్ మీద తీర్థయాత్రలు



**న్యూఢిల్లీ-నవభూమి:** బంధాలు.. అనుబంధాల చిక్కదనం తగ్గిపోతున్న ఈ రోజుల్లో అమ్మ కోసం.. ఆమె నోటి నుంచి వచ్చిన మాట కోసం లక్షల జీతాన్ని వదిలేసి.. ఆమెను తీసుకొని తీర్థయాత్రలు చేస్తున్న ఈ సూపర్ కొడుకు గురించి తెలుసుకోవాల్సింది. నలుగురికి చెప్పాల్సిందే. తీర్థయాత్రల్ని స్కూటర్ మీద చేస్తున్న ఈ అమ్మాకొడుకులు.. ఇప్పటికి 92 వేల కి.మీ. ప్రయాణించారు. త్వరలోనే లక్ష కిలోమీటర్ల మార్కును చేరుకోవటానికి దగ్గరగా ఉన్నారు. ఇంతకూ ఆ అమ్మా.. కొడుకుల కథేంటి? వారెందుకు తీర్థయాత్రల ట్రిప్ పెట్టుకున్నారు? ఇంతకూ ఈ సూపర్ కొడుకు ఏమంటారు? అన్న వివరాల్లోకి వెళితే.. కర్ణాటకలోని మైసూర్ కు చెందిన క్రిష్ణకుమార్ ఐటీ ఉద్యోగి. రూ.లక్షల్లో జీతం వచ్చేది. నాలుగేళ్ల క్రితం వారింట్లో చోటు చేసుకున్న విషాదం మొత్తం సీన్ మారిపోయేలా చేసింది. నాలుగేళ్ల క్రితం క్రిష్ణకుమార్ తండ్రి దక్షిణామూర్తి అకాలమరణం చెందారు. దీంతో అతడి తల్లి రత్నమ్మ మనోవేదనకు గురయ్యారు. ఒక్కడే కొడుకు కావటంతో ఇంటికి వచ్చేశారు క్రిష్ణకుమార్. తీర్థయాత్రలు చేద్దామని తల్లి కోరటంతో ఉద్యోగానికి రాజీనామా చేసిన అతను 2018 జనవరి 14న యాత్ర మొదలు పెట్టారు. తండ్రి ఇష్టంగా కొనుక్కున్న స్కూటర్ మీదనే ప్రయాణించాలని నిర్ణయించారు. ఇప్పటివరకు కేరళ.. తమిళనాడు.. పుదుచ్చేరి.. కర్ణాటక.. తెలంగాణ.. గోవా.. నాగాలాండ్.. త్రిపుర.. అసోం.. మేఘాలయ.. మిజోరం.. మహారాష్ట్ర.. ఆంధ్రప్రదేశ్ లతో పాటు నేపాల్.. భూటాన్.. మయన్మార్ దేశాల్లోని ఆలయాల్ని దర్శించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 92,591 కిలోమీటర్లు తిరిగినట్లుగా చెప్పారు. ప్రస్తుతం కాకినాడలోని రాఘవేంద్రస్వామి మఠాన్ని సందర్శించారు. ఇలాంటి కొడుకులు ఎంతమందికి ఉంటారు చెప్పండి? అందుకే.. ఇతడు సూపర్ కొడుకుగా చెప్పాలి.

## రష్యా నుంచి కొనుగోలు చేసిన ముడిచమురు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఉక్రెయిన్ తో సాగుతున్న యుద్ధం వేళ రష్యా మీద పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించటం తెలిసిందే. దీంతో.. రష్యా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురైంది. ఇలాంటి వేళ.. రష్యా నుంచి భారీ ఎత్తున ముడిచమురును తక్కువ ధరకు మన దేశం కొనుగోలు చేయటం తెలిసిందే. ఈ కొనుగోలుకు సంబంధించిన ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. ఉక్రెయిన్ తో యుద్ధం ఆరంభం నుంచి ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ దాదాపు 112.5 బిలియన్ యూరోల ముడిచమురును కొనుగోలు చేసినట్లుగా సెంట్రల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ ఒక రిపోర్టులో వెల్లడించింది. మన రూపాయిల్లో చెప్పాలంటే ఇది రూ.1.5 లక్షల కోట్లతో సమానం. ఇందులో శిలాజ ఇంధనాలకు సంబంధించి రష్యాకు లభించిన చెల్లింపు వివరాలు ఇందులో ఉన్నాయి. యుద్ధం ఆరంభం నుంచి రష్యా శిలాజ ఇంధన ఎగుమతుల ద్వారా 835 బిలియన్ యూరోల ఆదాయాన్ని ఆర్జించింది. రష్యా నుంచి భారీగా ముడిచమురు కొనుగోలు చేసిన దేశాల్లోచైనా 235 బిలియన్ యూరోల ఇందనాల్ని కొనుగోలు చేసింది. భారత్ 205.84బిలియన్ యూరోల ఇంధనాల్ని కొనుగోలు చేసింది. ఇలా కొన్న ఇంధనాల్లో బొగ్గు.. గ్యాస్.. ముడి చమురు ఉన్నాయి. యుద్ధం కారణంగా విధించిన ఆంక్షలతో రష్యా చమురు చౌకగా లభిస్తున్న నేపథ్యంలో భారీ ఎత్తున కొనుగోళ్లు చేపట్టింది. దీంతో చౌకగా ఇంధనాలు లభించాయి. అయితే..ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చిందంటున్నారు. అప్పట్లో బ్యారెల్ కు 18 - 20 శాతం వరకు రాయితీ లభించగా.. ఇప్పుడు మాత్రం మూడు శాతం మాత్రమే రాయితీ లభిస్తున్నట్లుగా వెల్లడైంది.

## తీగ లాగితే దొరికిన 'అంతర్జాతీయ గోల్డ్ స్మగ్లింగ్ సిండికేట్' డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్



**బెంగళూరు - నవభూమి:** కన్నడ నటి రన్యా రావు 14 కిలోగ్రాముల బంగారాన్ని దుబాయ్ నుంచి భారత్ కి తరలిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన సంగతి తెలిసిందే. బంగారం స్మగ్లింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నందుకు రన్యా రావు అరెస్టు అయ్యారు. పోలీసుల విచారణలో బంగారం స్మగ్లింగ్‌లో పాల్గొన్న అంతర్జాతీయ మహిళల సిండికేట్ గురించి కీలకమైన విషయాలను రన్యా వెల్లడించిందని సమాచారం. కొందరు మహిళలు ఈ స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లో ఉండగా, తాను కూడా భాగమయ్యానని రన్యా అంగీకరించింది. ఈ బృందం అంతర్జాతీయ స్థాయిలో స్మగ్లింగ్ చేస్తుంది. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఈ సిండికేట్‌తో సంబంధం కలిగి ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ కార్యకలాపాలలో పాల్గొన్న ఇతర సభ్యుల కోసం పోలీసులు ఇప్పుడు వెతుకుతున్నారు. ఆట మొదలెట్టేశాడు.. ఐపీఎల్ టీమ్ ఫుల్ ఖుష్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ రన్యా గురించిన సమస్త సమాచారం తెలుసుకుని, తనను వెంబడించగా చివరికి ఆమె పట్టుబడింది. అనంతరం రన్యా నివాసంలో తదుపరి సోదాల్లో, చట్ట అమలు అధికారులు లక్షలాది రూపాయల విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రన్యా ప్రకటనల తర్వాత సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఇప్పుడు ఈ కేసు బాధ్యతను చేపట్టింది. వారు సిండికేట్ కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. అంతర్జాతీయ బంగారం స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లో పాల్గొన్న ఇతర సభ్యుల గుట్టును వెలికితీసేందుకు కృషి

## ఫాల్కన్ స్కామ్ : నిందితుడి విమానాన్ని సీజ్ చేసిన ఈడీ?



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రముఖ ఫాల్కన్ కుంభకోణంలో ప్రధాన నిందితుడైన అమర్ దీప్‌కు చెందిన ఓ విమానాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్లో స్వాధీనం చేసుకుంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. అతను రూ. 14 కోట్లతో ఈ విమానాన్ని కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం అమర్ దీప్ సహా ఈ స్కామ్‌లో ప్రధాన నిందితులంతా పరారీలో ఉన్నారు. -పవన్, కావ్య ఈడీ అదుపులో ఈ భారీ మోసంలో కీలకంగా వ్యవహరించిన నిందితులలో పవన్, కావ్య అనే ఇద్దరు ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఫాల్కన్ సంస్థ తమ వద్ద డిపాజిట్లు పెడితే తక్కువ కాలంలోనే భారీ లాభాలు అందిస్తామని మోసం చేసి, మొత్తం 6979 మంది నుంచి రూ. 1700 కోట్ల వరకు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. %ూశ్రీంశీ =ముం% - పంచె కట్టులో తలా.. ఆట మొదలెట్టేశాడు.. ఐపీఎల్ టీమ్ ఫుల్ ఖుష్ - సాధారణ ప్రజల్ని మోసం చేసిన నిందితులు ఫాల్కన్ కంపెనీ అధిక వడ్డీ లాభాల ప్రలోభంతో డిపాజిట్లను స్వీకరించి, అనంతరం మూలధనాన్ని తిరిగి చెల్లించకుండా మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితులు న్యాయం కోసం అధికారులను ఆశ్రయించగా, ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. దీంతో కంపెనీ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. -ఈడీ దర్యాప్తు వేగవంతం.. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశముంది. పరారీలో ఉన్న నిందితులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా ఈడీ దర్యాప్తు వేగవంతం చేసింది. బాధితులు తమ డబ్బు తిరిగి పొందే అవకాశం ఎంతవరకు ఉంటుందనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ కుంభకోణం గురించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలుగు చూడనున్నాయి. అధికారుల ప్రకారం, మరిన్ని ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ కూడా కొనసాగుతోంది.

## సెలవు నిరాకరించడంతో.. సెలైన్ బాటిల్‌తో స్కూల్‌కు వెళ్లిన టీచర్



**భువనేశ్వర్-నవభూమి:**అనారోగ్యం బారిన టీచర్‌కు సెలవు నిరాకరించారు. దీంతో ఆయన సెలైన్ బాటిల్‌తో స్కూల్‌కు హాజరయ్యాడు. ఇది చూసి తోటి ఉపాధ్యాయులు అతడ్ని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు స్పందించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఒడిశాలోని బాలంగీర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖైంసా ఆదర్శ విద్యాలయంలో ప్రకాష్ భోయ్ మ్యాథ్స్ టీచర్‌గా పని చేస్తున్నాడు. మార్చి 6న మరణించిన తాత అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ఊరికి వెళ్లాడు.కాగా, టీచర్ ప్రకాష్ అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో తనకు సెలవు మంజూరు చేయాలని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రధాన్‌ను కోరాడు. అయితే ఆయన అభ్యర్థనను ఆమె తిరస్కరించింది. జిల్లా విద్యా అధికారి అయిన డీపీసీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. దీంతో ఉపాధ్యాయుడు ప్రకాష్ అనారోగ్యంతో డీపీసీ కార్యాలయానికి చేరుకున్నాడు.మరోవైపు టీచర్ ప్రకాష్ ఆరోగ్యం మరింత క్షీణించింది. దీంతో సెలవు కోసం ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌కు మళ్లీ ఫోన్ చేశాడు. అయితే ఎగ్జామ్స్ వెరిఫికేషన్ కోసం మధ్యాహ్నం 2 గంటల కల్లా స్కూల్‌కు రావాలని ఆమె చెప్పింది. దీంతో ఎలాంటి చికిత్స పొందకుండానే స్కూల్‌కు వచ్చి సాయంత్రం వరకు పని చేశాడు. ఆ రాత్రికి మాత్రలు వేసుకున్నాడు.కాగా, మరునాడు కూడా సెలవు మంజూరు కాకపోవడంతో టీచర్ ప్రకాష్ చికిత్స కోసం హాస్పిటల్‌కు వెళ్లాడు. అనారోగ్య పరిస్థితిని గమనించిన డాక్టర్ అతడికి సెలైన్ పెట్టారు. అయితే సెలవు మంజూరుకాకపోవడంతో ఉపాధ్యాయుడు ప్రకాష్ ఆ సెలైన్ బాటిల్‌తోనే స్కూల్‌కు హాజరయ్యాడు. గమనించిన తోటి టీచర్లు అతడ్ని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు.మరోవైపు గతంలో కూడా ఆ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ తనకు సెలవు నిరాకరించినట్లు టీచర్ ప్రకాష్ ఆరోపించాడు. ఈ నేపథ్యంలో బ్లాక్ విద్యాధికారి ఈ సంఘటనపై స్పందించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.


## జైలు నుంచి బెయిల్‌పై వచ్చి 45 రోజుల్లో నీతిగా రూ.30 కోట్లు సంపాదించిన రౌడీ షీటర్..!




**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** తానొక రౌడీషీటర్ అతని పేరు పింటూ మహరా అతనిపై హత్యలు బలవంతపు వసూళ్లు సహా మొత్తం 12 కేసులున్నాయి..! అతడి తండ్రి కూడా నేరస్థుడే..! ఆయన నేరాలు చేస్తూ చివరికి జైల్లోనే ప్రాణాలు కోల్పోయాడు..! పింటూ సోదరుడు కూడా రౌడీ షీటరే..! అంటే అతని కుటుంబం మొత్తానికి నేరచరిత్ర ఉంది..! అలాంటి వ్యక్తి ఈ మధ్య బెయిల్‌పై జైలు నుంచి బయటికి వచ్చాడు..! కేవలం 45 రోజుల్లో ఎలాంటి అక్రమాలు, అవినీతికి పాల్పడకుండా ఏకంగా రూ.30 కోట్లు సంపాదించాడు..! మరి అదెలా సాధ్యమైందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..ఉత్తరప్రదేశ్‌లోని త్రివేణి సంగమంలో ఇటీవల 45 రోజులపాటు కుంభమేళా కొనసాగింది. ఈ కుంభమేళాలో పడవల యజమాని అయిన పింటూ మహరా సామాన్యుల నుంచి ప్రముఖుల వరకు ఎంతో మందిని తన పడవల ద్వారా గమ్య స్థానాలకు చేర్చారు. కుంభమేళా జరిగిన 45 రోజులు పడవలను నడపడం ద్వారా ఆయన ఏకంగా రూ.30 కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చుకున్నాడు. ఈ విషయాన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా అసెంబ్లీలో వెల్లడించాడు. పింటూను విజేత అని ప్రశంసించారు.అయితే పింటూ విజయం వెనుక చాలా రిస్క్ ఉందట. కుంభమేళాకు ముందు అతని దగ్గర కేవలం 60 పడవలు మాత్రమే ఉండేవట. కానీ కుంభమేళా కోసం అతను మరో 70 పడవలు సిద్ధం చేసుకున్నాడు. దాంతో అతని మొత్తం పడవల సంఖ్య 130కి చేరింది. అందుకు పెద్దఎత్తున ఖర్చయ్యింది. భారీగా అప్పులు తీసుకొచ్చి మరీ ఆ పడవలు కొన్నాడు. ఇంట్లో బంగారం మొత్తం తాకట్టు పెట్టాడు. 2019లో జరిగిన అర్ధకుంభమేళాలో అతని దగ్గరున్న పడవలు సరిపోలేదట. దాంతో మహాకుంభమేళాకు రద్దీ మరింత ఎక్కువగా ఉంటుందని ముందుగానే అంచనా వేసి, ఖర్చుకు మించిన ఆదాయం తప్పకుండా వస్తుందనే ధైర్యంతో పడవలను భారీగా పెంచుకున్నాడట.ఈ కుంభమేళా సందర్భంగా పింటూ భారీగా సంపాదించుకోవడమే కాదు.. మొత్తం 300 మంది యువతకు ఉపాధి కల్పించాడు. కొడుకు పింటూ విజయంపై ఆయన తల్లి స్పందించారు. కుంభమేళాకు ముందు తమకు ఉన్నదంతా ఊడ్చి పెట్టుబడిగా పెట్టామని, ఆ గంగమ్మ తల్లి తమ మొర ఆలకించిందని చెప్పారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
సోమవారం
10 । మార్చి । 2025





## కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ఘోరం.. ఇద్దరిపై గ్యాంగ్‌రేప్



కొప్పల్,నవభూమి: కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ఘోరం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్‌కు చెందిన ఓ పర్యాటకురాలి(27)తోపాటు మరో స్థానిక మహిళపై(29) దుండగులు సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. కొప్పల్ జిల్లాలో గురువారం రాత్రి ఈ దారుణం జరిగింది. మహిళల వెంట వచ్చిన ముగ్గురు పురుషులను కాల్వలోకి తోసేసి, నేరగాళ్లు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. అమెరికా, మహారాష్ట్రకు చెందిన ఇద్దరు పర్యాటకులు ఈదుకుంటూ ఒడ్డుకు చేరి ప్రాణాలతో బయటపడగా, ఒడిశాకు చెందిన బిబాశ్ కాలువలో కొట్టుకుపోయి మృతిచెందాడు. శనివారం ఉదయం అతడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. బాధితురాలైన స్థానికురాలి కథనం ప్రకారం సనాపూర్ సమీపంలోని తుంగభద్ర లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద రాత్రి వేళ తామంతా నక్షత్రాలను వీక్షిస్తుండగా.. బైక్‌పై వచ్చిన దుండగులు మొదట తమకు పెట్రోల్ దొరుకుతుందా అని అడిగారని.. ఆ తర్వాత వంద రూపాయలివ్వాలని డిమాండ్ చేశారని తెలిపారు. అయితే డబ్బులివ్వడానికి తాము నిరాకరించడంతో వారు లైంగిక దాడికి పాల్పడ్డారని తెలిపారు.

## సవరణలు కోరితే చిక్కులే!

ఎస్సీ వర్గీకరణ అనేది ముప్పయ్యేండ్ల ఉద్యమమే కాదు, అంతకుముందు ఇరవై ఏళ్లుగా నానుతున్న సమస్య. ఇది ఎస్సీ కులాల్లోని అసమానతలను రాజ్యాంగబద్ధంగా సమానంగా పంచుకునేందుకు కృష్ణ మాదిగ, కృపాకర్ మాదిగ, బ్రహ్మయ్య మాదిగ, కనకారావు మాదిగ, ఇంకా కొద్దిమంది మాదిగ యువత కలిసి 1994లో 'మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి' (ఎంఆర్‌పిఎస్) ఒంగోలు ఈదుమూడి నుంచి ఉద్యమంగా మొదలైంది. 59 ఎస్సీ కులాల్లో రిజర్వేషన్లని మాలలు దాని అనుబంధ కులాలే తొంబై శాతం పొందుతున్నాయని, అవి మాదిగ అణగారిన ఎస్సీ కులాల అందరికీ సమానంగా పంపకం జరగాలని మాదిగలు గత ముప్పై ఏళ్లుగా పోరాడుతున్నారు. కానీ ఎస్సీ కులాల రిజర్వేషన్లను ఎక్కువగా అనుభవిస్తున్న ఆధిపత్య ఎస్సీలు "ఇది దళిత ఐక్యతకు దెబ్బ అని, రాజకీయ పార్టీలు మమ్మల్ని విడదీస్తున్నారని, రాజ్యాంగ విరుద్ధమని అంబేద్కర్ సిద్ధాంతానికి వ్యతిరేకమ"ని కోర్టులకు పోయి వర్గీకరణ కాకుండా చేశారు. ఈ పరిస్థితుల్లో 2024 ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ కులాలకు ఒక పెద్ద ఆశాదీపం. వర్గీకరణ రాజ్యాంగబద్ధమనీ, దేశమంతా సామాజిక, ఆర్థిక, విద్యా విషయాల్లో వ్యత్యాసం ఉందని, వర్గీకరణ రిజర్వేషన్ హక్కుల్లో భాగమనీ, ఆయా రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చునీ స్పష్టంగా తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు ఉత్తర్వు వచ్చిన వెంటనే దేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా ముందు తెలంగాణ సీఎం చేసిన అనుకూల ప్రకటన తెలంగాణ రాష్ట్ర మాదిగ, అనుబంధ కులాలు సామాజిక న్యాయ కాముకుల్లోనే కాక దేశవ్యాప్తంగా అనుకూల సందేశంగా వెళ్లింది. ఆ తర్వాత వర్గీకరణ అమలు కోసం జరగాల్సిన ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం, ఆ కమిటీ కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీ 1952 చట్టం ప్రకారం ఏకసభ్య కమిటీగా సీనియర్ జడ్జి షమీమ్ అక్తర్‌ని నియమించడం హర్షణీయం. ఈ ఏడాది ఫిబ్రవరి 2న కమిషన్ విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజికంగా అత్యంత వెనుకబడిన ఎస్సీ కులాలని మొదటి గ్రూపుగా, మొదటి గ్రూప్ కంటే కొంత మెరుగైన కులాల్ని రెండవ గ్రూపుగా, విద్య-ఉద్యోగ-ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందిన కులాల్ని మూడవ గ్రూపులో చేర్చి నివేదిక సమర్పించింది. ఈ నివేదికను అసెంబ్లీ ఫిబ్రవరి 4న ఆమోదించి, ఆ తీర్మానాన్ని ఆర్టికల్ 338 ప్రకారం నేషనల్ ఎస్సీ కమిషన్‌కి పంపి, లీగల్ ప్రాబ్లమ్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎందుకంటే 1997లో అసెంబ్లీలో చేసిన ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని నేషనల్ ఎస్సీ కమిషన్‌కి పంపించలేదనే కారణం చూపించి, ఇది రాజ్యాంగ విరుద్ధమని వర్గీకరణ వ్యతిరేకులు హైకోర్టులో పిటిషన్ వేసి కొట్టేయించారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ని, ఎస్సీ వర్గీకరణ నివేదికని అసెంబ్లీ ఆమోదించిన సమయాలను మాదిగ, దాని అనుబంధ కులాలు వేడుకలు చేసుకోవాల్సిన గొప్ప సందర్భం ఇది. కానీ 30 ఏళ్ల నుంచి వర్గీకరణ ఉద్యమంగా ఉంటూ పంపక న్యాయాన్ని అన్ని రాజకీయ పార్టీలను ఆలోచింపజేసిన దండోరా నాయకుడు 'మాల అనుబంధ కులాలకు ఒక పర్సెంట్, మాలలకు నాలుగు పర్సెంట్ చేయాలనడం, మూడు గ్రూపులు కాకుండా నాలుగు గ్రూపులు చేయాలని డిమాండ్ చేయడం ఎవరి ప్రయోజనాల కోసం? ఇంకా ఎస్సీ కులాల్లో ఎవరికీ అసంతృప్తి, ఆవేదన ఉండకుండా అందరికీ న్యాయం జరగాలనే వాదన మాదిగ, సహ కులాల సమాజాలు ఎలా అర్థం చేసుకోవాలి? ఎస్సీల్లో రిజర్వేషన్ పంపకాలు సమానంగా లేవనీ మాల, మాల అనుబంధ కులాలు ఎస్సీ రిజర్వేషన్లను తొంబై శాతం పొందుతున్నారని, రిజర్వేషన్లను పొందని, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో వెనకబడిన ఎస్సీ మాదిగ, మాదిగ సహ కులాలకు రాజ్యాంగబద్ధంగా పంపిణీ న్యాయం జరగాలని కదా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం వచ్చింది. ఇప్పుడు మాలలకు అదనంగా రాలేదనే అన్యాయ ఆవేదనకు, అసంతృప్తికి దండోరా నాయకుడు ఆసరా ఇవ్వడం వల్ల నష్టపోయేది ఎవరు? ఈ రోజు దాకా ఎస్సీ వర్గీకరణకు, ఎస్సీ సమానత్వాల వ్యతిరేక క్యాంపుగా ఉండి దశాబ్దాల తరబడి అడ్డుబడింది ఎస్సీల్లో ఎదిగిన మాల కులాలే కదా. 1997లో హైకోర్టులో, 1999 వర్గీకరణ అమలు చట్టాన్ని, 2004లో సుప్రీంకోర్టులో సాంకేతిక కారణాలు చూపించి అణగారిన ఎస్సీ కులాలకు రిజర్వేషన్లని దూరంబెట్టి అడ్డుకున్నవాళ్లు కూడా వీరే. ఆ అడ్డుపుల్లలు సరిపోలేదని ఈ మధ్య వర్గీకరణ అనుకూలమైన సుప్రీంకోర్టు జడ్జిమెంట్ మీద కూడా 32 రివ్యూ పిటిషన్లు వేసి క్యూరేటివ్ డిస్మిసల్స్‌తో వెనక్కి తగ్గారు. అర్థ శతాబ్ద దండోరా పోరాటం, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఎస్సీ వెనకబడిన కులాల కోసమే గాని అభివృద్ధి చెందిన కులాల కోసం కాదు. కమిషన్ చేసిన మూడు గ్రూపుల్లో మాదిగలకు జరిగిన నష్టం పెద్దగా ఏమీ లేదు. ఎస్సీ కులాల్లో ఎవరికీ అసంతృప్తి, ఆవేదన ఉండొద్దు, అందరికీ న్యాయం జరగాలనడం, కమిషన్ గడువు పొడిగింపజేయడం వల్ల సమస్యను ఇంకా మానని పుండుగా జటిలం చేసే కథనే ఇది. ఒకసారి కమిషన్ ఇచ్చిన రిపోర్టు, అసెంబ్లీ ఆమోదం పొందిన నివేదికను మళ్లీ కాలపరిమితి పొడిగించి, సవరణలు చేయమని డిమాండ్ చేయడం అంటే రాజ్యాంగపరమైన చిక్కుల్ని తెచ్చుకోవడమే. దానివల్ల మాదిగ, చర్మకార కులాల వర్గీకరణ హక్కు మళ్లీ వెనక్కుపోయే ముప్పు పొంచి ఉన్నది. ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం రేపు వచ్చే లీగల్ సమస్యలన్నీ పక్కనపెట్టి కమిషన్‌ని పొడిగించడానికి అనుమతించింది.

ఇది అవకాశంగా తీసుకుని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులు సుప్రీంకోర్టు చెప్పిన 'రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్లు వర్గీకరణ చేయరాదు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం వర్గీకరణ చేస్తే తిరిగి సమీక్షిస్తాం. అవసరం ఉంటే కొట్టేస్తాం' ఈ స్టేట్‌మెంట్‌ని అవకాశంగా తీసుకొని రేపు వర్గీకరణ వ్యతిరేకులు కోర్టుకెడితే సమస్య వెనక్కొచ్చి ఎప్పటి చిప్ప యెనుగులనే మిగుల్తది. తస్మాత్ జాగ్రత్త!

# 'పి 4'తో పేదరికం పోతుందా?



'పి 4' విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని (జీరో పావర్టీ) సమూలంగా నిర్మూలిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్నారు. సమాజంలో ఉన్నత స్థితిలో వున్న 10 శాతం మంది, పేదరికంలో అట్టడుగున వున్న 20 శాతం పేదలను దత్తత తీసుకుంటే పేదరికం నిర్మూలించబడుతుందంటున్నారు. ఆయన చేసిన విజ్ఞప్తులకు స్పందించి దానధర్మాలు చేయడానికి సంపన్నులు క్యూలో సిద్ధంగా వున్నారట. అందుకని పేదలను గుర్తించే పని వేగంగా చేయాలని ఈ ఉగాది నుండే ఈ కార్యాన్ని ప్రారంభించాలని అధికార యంత్రాంగాన్ని చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తునారు. పి4 విధానం ద్వారా పేదరికాన్ని నిర్మూలించి విజనరీ (దార్శానికుడుగా) నాయకుడుగా నిలువనున్నారని ఆయన అనుయాయులు, మీడియా అనుచరులు సంబరపడిపోతున్నారు. పేదరికాన్ని నిర్మూలించడం ఇంత తేలకైన వ్యవహారమా?

**'పి4' అంటే ఏంటి?**

'పి4' అంటే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్. ప్రభుత్వం, ప్రైవేటు కంపెనీలు, ప్రజలు కలిసి భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చెబుతున్నారు. ఈయన 1995లో అమలు చేసిన ప్రపంచబ్యాంకు సంస్కరణల్లో భాగంగా 'పి3' పబ్లిక్, ప్రైవేటు, పార్టనర్షిప్ విధానాన్ని అమలు చేసి అద్భుతాలు సాధించానని ఆ స్ఫూర్తితో 'పి4' రూపొందించానంటున్నారు. ఈసారి ప్రజల భాగస్వామ్యం ఎందుకు చేరింది? కంపెనీలు పరిశ్రమలు పెట్టాలంటే భూసేకరణ చేయాలి. అందుకు చట్టబద్ధంగా పరిహారం ఇవ్వాలి, పునరావాసం, ఇతర సదుపాయాలు కల్పించాలి. ఇవి అమలు చేయడం కంపెనీల యజమానులకు ఇష్టం లేదు. భూ సేకరణ చట్టాన్ని మార్చాలని చాలా కాలంగా వారు ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో తమకు అండగా నిలిచే యజమానులకు అదనపు లాభాలు రావాలంటే చట్టాన్ని సవరించాలి, సవరిస్తే భూమి కోల్పోయిన రైతులు నుండి వ్యతిరేకత వస్తుంది. ఈ పరిస్థితి నుండి బాధిత రైతులను, ప్రజలను మభ్యపెట్టేందుకు కనుక్కున్నదే ఈ పి4 విధానం. ప్రభుత్వ భూ సేకరణలో ఆస్తులు కోల్పోయిన వారిని కంపెనీల్లో భాగస్వాములుగా చేర్చుకుంటే ఎలాంటి పరిహారం, పునరావాసం కల్పించాల్సిన అవసరం వుండదు. ఒకే బోనులో పులి, మేక వుంటే ఏం జరుగుతుందో వేల కోట్ల రూపాయల పెట్టుబడి వున్న యజమానులతో, తమకున్న కొద్దిపాటి ఆస్తి కోల్పోయిన పేదలు భాగస్వాములుగా మారితే అదే జరుగుతుంది. ఇప్పటికే సోలార్ ఎనర్జీ పేరుతో లక్షల ఎకరాల భూమిని అదాని, అంబానీ, టాటా లాంటి పెద్ద కంపెనీలకు ప్రభుత్వమే రైతుల నుండి కౌలు పేరుతో అప్పగిస్తుంది. ఎకరం భూమి సంవత్సరానికి రూ. 30,000 కౌలు ఇచ్చేటట్లు ఒప్పందాలు చేయిస్తుంది. ఈ కంపెనీలు ఆ భూమిని బ్యాంకులో తాకట్టు పెట్టి తీసుకున్న రుణాన్ని చెల్లించకపోయినా, రైతుకు సకాలంలో లీజు చెల్లించకపోయినా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందో లేదో స్పష్టం చేయడంలేదు. కంపెనీ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే న్యాయస్థానం ద్వారా రైతు రక్షణ పొందవచ్చు అని ప్రభుత్వ నేతలు సూక్తులు వల్లిస్తున్నారు. ఆస్తి కోల్పోయిన వారు కోర్టుకు వెళ్లడం, న్యాయాన్ని పొందడం ఎంత వరకు సాధ్యం?

**పేదలను కోత కోయడం**

2047 వికసిత ఆంధ్రప్రదేశ్ విజనరీలో భాగంగా ముఖ్యమంత్రి ఈ 'పి4' కు మరో కొత్త భాష్యం చెబుతున్నారు. పబ్లిక్, ప్రజలు, దాతలు (ఫిలాంత్రఫిక్), పార్టనర్‌షిప్ అంటున్నారు. అట్టడుగునున్న 20 శాతం పేదలను, అత్యున్నతంగా వున్న 10 శాతం సంపన్నులు దాతృత్వం ద్వారా ఆదుకుంటారట! దీనిద్వారా 2023 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తారట! మొదట రాష్ట్రంలో 4 గ్రామాల్లో పి 4 విధానాన్ని 5,869 కుటుంబాలకు పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు. దాతల సహాయంతో పేదరికాన్ని నిర్మూలించే ఈ విధానాన్ని రానున్న ఉగాది నుండి రాష్ట్రమంతటా అమలు చేస్తారు. ఇందుకోసం ఇంటింటి సర్వే ద్వారా అర్హులను గుర్తించే పని చేస్తున్నారు. మొదటి దశ కింద 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే జరుగుతుంది. రెండవ దశలో మిగిలిన 16 జిల్లాల్లో మార్చి 8 నుంచి సర్వే ప్రారంభమవుతుంది. మొదటి దశ కింద 52 లక్షల కుటుంబాలు, రెండవ దశ కింద 76 లక్షల కుటుంబాలను సర్వే చేస్తారు. 27 ప్రశ్నలతో ఉన్న ఈ సర్వే పత్రంలో 2 ఎకరాల మాగాణి లేదా ఐదు ఎకరాల మెట్ట భూమి, 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వాడుతున్నవారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి వున్నవారిని, నాలుగు చక్రాల వాహనం వున్నవారిని, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఆదాయపన్ను చెల్లిస్తున్నవారిని, ఇంటి స్వభావాన్ని బట్టి, వారు వాడుతున్న గ్యాస్ వినియోగాన్ని బట్టి ఈ సర్వే నుండి మినహాయిస్తారు. అంటే వారంతా పేదలు కాకుండా పోతారు. ఇలా అన్ని రకాల మినహాయింపుల తర్వాత మిగిలాల్సిన కుటుంబాలు 40 లక్షలట! సర్వే చేయకుండానే కుటుంబాల సంఖ్య తేల్చేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ పొందుతున్న పేదలు ఒక కోటి 48 లక్షలమంది వున్నారు. ఇందులో కోటి ఎనిమిది లక్షల మంది ఈ సర్వే నుండి మినహాయించబడతారు. సర్వే పేరుతో కోటి మందిని పేదరికం నుండి నిర్మూలించేస్తారు. మిగిలిన 40 లక్షల మందిని 'సమృద్ధి బంధనమ్' అనే ప్లాట్‌ఫాంలో చేరుస్తారు. రాష్ట్రం, దేశం, విదేశాల్లో వున్న సంపన్న దాతలు ఈ పేదలను ఎంచుకుని వారికి దానధర్మాలు చేసి వారి దాతృత్వాన్ని చాటుకుని పేదరికం నుండి విముక్తులను చేస్తారు. ఇందులో ప్రభుత్వం పాత్ర మ్యాచింగ్, ఎనర్జింగ్, ట్రాకింగ్‌కే పరిమితం అవుతుందని, అంతకు మించి ఎలాంటి ఆర్థిక వ్యవహారాల్లో తలదూర్చదని పాలకులు చెబుతున్నారు.

**దానధర్మాలతో పేదరికం అంతం కాదు**


దాతల దాతృత్వ విధానం కొత్తదేమీ కాదు. రాజుల కాలం నుండి ఇలాంటి దానధర్మాల సిద్ధాంతం వుంది. కొందరి దగ్గర సంపద పోగుబడడం, అత్యధికమంది పేదరికంలో మగ్గడం పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంత కాలం కనిపించే శాశ్వత సమస్య. ఈ అసమానతలు తగ్గించేందుకు రాజ్యం సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించాలని కీన్స్ లాంటి ఆర్థికవేత్తలు చెప్పారు. తాము పోగేసుకున్న కోట్ల సంపదలో అప్పుడప్పుడు తృణమో, ఫణమో విదల్చి కీర్తిప్రతిష్టలు పోగేసుకుంటున్న కార్పొరేట్ యజమానులు వున్నారు. యజమానులు సంపాదించుకున్న సొమ్ము నుండి కార్మికులకు దానధర్మాలు చేయాలనే మహాత్మా గాంధీ ధర్మకతృత్వ సిద్ధాంతం, భూస్వాముల నుండి భూదానం పొంది పేదలకు పంచిపెడతానని 1951 ఏప్రిల్ 18న తెలంగాణలో పోచంపల్లిలో వినోభా బావే ప్రారంభించిన భూదానోద్యమం ఏమైందో చూస్తున్నాము. పేదరిక నిర్మూలన కోసమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ప్రకటించి వేల కోట్లు కేటాయిస్తున్నా అది ఎందుకు అంతం కావడంలేదు? పేదరిక నిర్మూలన అనేది దాతల సహాయంతో, ప్రభుత్వాల అరకొర పథకాలతో పరిష్కారమయ్యే సమస్య కాదన్నది జగమెరిగిన సత్యం. పేదరికం శాశ్వతంగా నిర్మూలించబడాలంటే ఈ వ్యవస్థను సమూలంగా మార్చడమే పరిష్కారం. ఈ వాస్తవాన్ని ప్రజలు గమనించకుండా మభ్యపెట్టేందుకు పాలకులు ఇలాంటి జిమ్మిక్కులు చేస్తుంటారు. అందులో చంద్రబాబు నాయుడు సిద్ధహస్తులు.

**రాష్ట్రంలో పేదరికం**

ఇటీవల అసెంబ్లీలో ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన 2024-25 రాష్ట్ర సామాజిక, ఆర్థిక సర్వే రిపోర్టు ప్రకారం దేశంలో మన రాష్ట్రం ఎనిమిదో అతి పెద్ద రాష్ట్రం. కానీ పేదరికంలో తొమ్మిదో స్థానంలో వున్నాం. పౌష్టికాహారంలో పదవ, శిశు మరణాలలో పదకొండవ, పాఠశాలలో వుండాల్సిన పిల్లల్లో 25వ, తాగునీటి సమస్యలో 18వ స్థానాల్లో వున్నాం. గిరిజనులు ఎక్కువగా వున్న విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు, వ్యవసాయం మీద ఆధారపడిన కర్నూలు, ప్రకాశం, అనంతపురం లాంటి జిల్లాలు అత్యధిక పేదరికంలో వున్నాయని ఈ రిపోర్టు తేల్చింది. పెరుగుతున్న నిరుద్యోగం, వ్యవసాయంలో ఉపాధి తగ్గిపోవడం, భూమి, ఇల్లు, మంచినీరు, విద్య, వైద్యం, విద్యుత్ లాంటివి అత్యధిక మందికి లేకపోవడం పేదరికానికి కారణాలు. వీటిని దాతలు ఎలా పరిష్కరిస్తారు? ఒకవైపు జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలు తీవ్ర సమస్యల్లో కూరుకుపోతుంటే సంపన్నులు దానాలు ఎందుకు చేస్తారు? డాలర్లు సంపాదిద్దామని వెళ్లిన వారిలో కొందరు సంకెళ్ళతో తిరిగి వస్తుంటే, మరికొందరు ఆందోళనలతో గడుపుతుంటే ఈ నెల 12న సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దాతలకు 'పి4' విధానం గురించి బహిరంగ లేఖ రాశారు. 1995లో తాను చేపట్టిన సంస్కరణల వల్లే రాష్ట్రంలో ఉపాధి పెరిగి, సంపద సృష్టి జరిగి, సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన వారు ఉన్నత స్థానాలకు చేరారని, గ్లోబల్ సిటిజన్ల నుండి గ్లోబల్ లీడర్లుగా ఎదిగారని ఆ లేఖలో చెప్పుకున్నారు. తాజాగా పది సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047 విజన్‌ను అమలు చేసి తెలుగుజాతిని ప్రపంచంలో నెంబర్1 చేసేందుకు మీ సహాయం కావాలని దాతలను కోరారు.

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా చెబుతూ వచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు పేదల దత్తత అందుకున్నారు. గతంలో జన్మభూమి పేరుతో గ్రామాల దత్తత, ఇప్పుడు పేదల దత్తత సంక్షేమ పథకాల కోతలో భాగమే. గారడీ విద్యతో కొంత కాలం భ్రమలు కలిగించవచ్చు గానీ, వాస్తవాలను ఎల్లకాలం కప్పి వుంచలేరు.

# అంతరించిపోతున్న భాషలు - నిశ్శబ్ద విపత్తు



సాంస్కృతిక గుర్తింపుకు భాష అత్యంత కీలకం. అయితే, ప్రపంచీకరణ ప్రభావంతో భాషల వైవిధ్యం వేగంగా తగ్గిపోతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 7,000 భాషల్లో 43% అంతరించిపోతున్నాయని, రెండు వారాలకు ఒక భాష కనుమరుగవుతోందని యునెస్కో హెచ్చరిస్తోంది. విద్య, వ్యాపారం, మీడియా రంగాల్లో ప్రధాన భాషల పెరుగుదల వల్ల చిన్న భాషలు క్రమంగా అదృశ్యమవుతున్నాయి. ఇవి తమ గొప్ప సాంస్కృతిక వారసత్వంతో పాటు పూర్తిగా అదృశ్యమవడం ఆందోళన కలిగించే విషయం.

ఇంగ్లీష్, మాండరిన్, స్పానిష్ వంటి భాషల ప్రాబల్యం పెరుగుతుండటంతో ప్రాదేశిక భాషలు మాట్లాడే వారి సంఖ్య తగ్గుతోంది. 90% ఆన్‌లైన్ కంటెంట్ కేవలం 12 భాషలలోనే ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది చిన్న భాషలకు డిజిటల్ ప్రపంచంలో నిలదొక్కుకునే అవకాశాలను మరింత సంకుచితం చేస్తోంది. పట్టణీకరణ ప్రజల సంభాషణ తీరును కూడా ప్రభావితం చేసింది. ఎండేంజర్డ్ లాంగ్వేజెస్ ప్రాజెక్ట్ నివేదిక ప్రకారం, 2100 నాటికి ప్రపంచంలోని సగం భాషలు అంతరించిపోతాయని, ప్రధాన భాషలే ఆధిపత్యం చెలాయించే నగరాలకు ప్రజలు ఎక్కువగా వలస వెళ్లడం ఇందుకు ప్రధాన కారణమని వెల్లడించింది. విద్యా విధానాల వల్ల ఈ భాషా క్షీణత మరింత వేగవంతమవుతోంది. 2023లో ఎథ్నోలాగ్ నిర్వహించిన అధ్యయనంలో, 40% కి పైగా పిల్లలు తమ మాతృభాషలో కాకుండా ఇతర భాషల్లో విద్య అభ్యసిస్తున్నారని తేలింది. భారతదేశంలో గత 50 ఏళ్లలో 220 కి పైగా భాషలు కనుమరుగయ్యాయని, పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం 197 భాషలు ఇంకా అంతరించిపోతున్న స్థితిలో ఉన్నాయని పేర్కొంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని కార్నిష్, జపాన్‌లోని ఐను, యునైటెడ్ స్టేట్స్‌లోని యుచి వంటి భాషలు కూడా మాట్లాడేవారి కొరత కారణంగా అస్తిత్వ సంక్షోభంలో ఉన్నాయి.



టెక్నాలజీ, సోషల్ మీడియా ఈ భాషా క్షీణతను మరింత వేగవంతం చేస్తున్నాయి. ఫేస్‌బుక్, యూట్యూబ్, టిక్‌టాక్ వంటి డిజిటల్ వేదికలు ప్రధానంగా ప్రపంచ భాషలకే ప్రాధాన్యం ఇస్తుండటంతో, స్థానిక భాషలకు తగినంత ప్రోత్సాహం లభించడం లేదు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం 2022లో నిర్వహించిన అధ్యయనం ప్రకారం, 30 ఏళ్లలోపు యువత తాము వారసత్వంగా పొందిన భాషను 60% తక్కువగా ఉపయోగిస్తున్నట్లు తేలింది. ఇది భాషా వినియోగంలో తరం మార్పును స్పష్టంగా చూపిస్తోంది.


అంతరించిపోతున్న ప్రాంతీయ భాషలను పునరుజ్జీవింపజేసే ప్రయత్నాలు ప్రస్తుతం ఊపందుకున్నాయి. ద్విభాషా విద్యా కార్యక్రమాలు, డిజిటల్ నిఘంటువులు, భాషా పరిరక్షణ ప్రణాళికలు వంటి చర్యల ద్వారా ఈ భాషలను డాక్యుమెంట్ చేసి ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు, సాంస్కృతిక సంస్థలు చురుకుగా వ్యవహరిస్తున్నాయి. ఉదాహరణగా, న్యూజిలాండ్ మావోరీ భాష పునరుద్ధరణలో గణనీయమైన పురోగతి సాధించింది. ప్రభుత్వ మద్దతుతో, 1996లో 18% మాత్రమే మాట్లాడిన ఈ భాషను 2021 నాటికి 30% కంటే ఎక్కువ మంది మాట్లాడే స్థాయికి తీసుకువచ్చారు. అలాగే, వేల్స్, హవాయిల్లో చేపట్టిన భాషా సంరక్షణ కార్యక్రమాలు కూడా సరైన ప్రణాళిక, మద్దతుతో భాషా పునరుజ్జీవనం సాధ్యమని చూపిస్తున్నాయి.

భాషల కనుమరుగవడం కేవలం భాషా సమస్య మాత్రమే కాదు. ఇది భారీ సాంస్కృతిక నష్టానికి దారితీస్తుంది. ప్రపంచీకరణ కమ్యూనికేషన్ విధానాలను మార్చుతున్న ఈ సమయంలో, భాషా వారసత్వాన్ని పరిరక్షించడం సమాజాల ముఖ్య బాధ్యతగా మారింది. భాషా విద్యను అభివృద్ధి చేయడం, డిజిటల్ వేదికలపై ప్రాదేశిక భాషలకు ప్రాధాన్యం కల్పించడం, అనుకూల విధానాలను అమలు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ఈ భాషలను సంక్రమింపజేయడం సాధ్యమవుతుంది. తక్షణ చర్యలు తీసుకోకపోతే, మన జీవితకాలంలోనే అనేక భాషలు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉంది, ఇది భాషా వైవిధ్యాన్ని తగ్గించి, సాంస్కృతిక సంపదను దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మహమ్మద్ అక్బర్**
**జర్నలిస్ట్, నవభూమి డైలీ**
**మహబూబాబాద్.**

## భక్తి

# సేవే పరమావధి



సమాజానికి మొదటి గురువు... మహిళ. వారికి ఉన్న గొప్ప బలం... మాతృత్వం. సృష్టిని కొనసాగించడం కోసం, భావి తరాలను తీర్చిదిద్దడం కోసం భగవంతుడు అది వారికి ఇచ్చిన వరం, బాధ్యత కూడా. తల్లులు ప్రయత్నించినట్టయితే, తమ పిల్లల్లో మన ఘనమైన సంప్రదాయం గురించి ఆలోచనలు నాటుకొనేలా చేయగలరు. ఆడపిల్లలను, మహిళలను గౌరవించడం ఎంత ముఖ్యమనే పాఠాలు నేర్పగలరు. వారు సరైన పరిస్థితులు సృష్టించినప్పుడు... పిల్లలు ఆదర్శవంతులైన పౌరులుగా ఎదుగుతారు. మన సంస్కృతిపట్ల ఆపేక్షను వారిలో కలిగించగలం. వారి వ్యక్తిత్వాలను సమున్నతంగా రూపుదిద్దగలం. మనిషికి సంబంధించిన చాలా అంశాలను అతనిలోని జన్యువులు నిర్ధారిస్తాయని సైన్స్ చెబుతోంది. కానీ పెరుగుతున్న పిల్లలపై తల్లి, ఇల్లు, పరిసరాలు, పరిస్థితులు చూపే ప్రభావం చాలా పెద్దది.

ఈ రోజు మహిళలు జీవితాల్లో ఎలా పురోభివృద్ధి సాధించాలా అనేది మాత్రమే ఆలోచిస్తున్నారు. అది మంచిదే. మహిళలు అన్ని రంగాల్లో కచ్చితంగా ముందుకు సాగాల్సిందే. కానీ, అప్పుడప్పుడు ఆగి, వెనక్కి తిరిగి చూసుకోవడం కూడా మంచిది. ఎందుకంటే వారి వెనుక వారిని అనుసరించే, అనుకరించే పిల్లలు ఉంటారు. రేపటి సమాజం శక్తి, సౌందర్యం, పరిమళం... వీటన్నిటినీ నిర్ణయించేది నేటి తల్లులే. తల్లి పాలు పిల్లల శరీరానికి పోషకాలు అందించడమే కాదు, వారి మెదడు, తెలివితేటలు, హృదయం అభివృద్ధి చెందడానికి కూడా దోహదం చేస్తాయి. అదేవిధంగా, ఒక ఆదర్శమూర్తిగా తల్లి నేర్పే జీవిత పాఠాలు, విలువలు పిల్లలకు వారు భవిష్యత్తులో ఉపయోగించుకోగలిగే బలాన్నీ, ధైర్యాన్ని అందిస్తాయి. కేవలం తల్లి పాత్ర గురించి ఇంతగా చెప్పడానికి కారణం ఏమిటంటే... మహిళ బలం ఆమె మాతృత్వంలోనే ఉంది. మాతృత్వం అనేది లోకాన్ని రూపాంతరీకరించే ఒక శక్తి. ఇతరుల హృదయాలను అర్థం చేసుకోవడం ద్వారా ఆ శక్తి పని చేస్తుంది. మహిళలో స్వతస్సిద్ధంగా ఉండే ఈ మమకారం చాలా విలువైనది. మహిళలు నిస్సహాయులో, వేరేవారిపై ఆధారపడేవారో కాదు. వారికి సింహాల్లా గర్జించే ధైర్యం, శక్తి ఉన్నాయి. వారు వేరొకరు వెలిగించే కొవ్వొత్తులలాంటివారు కాదు. స్వయంప్రకాశకత్వం కలిగిన సూర్యుడులాంటివారు. సరైన అవకాశాలు, స్వేచ్ఛ లభిస్తే వారు అద్భుతాలు చెయ్యగలరు. తెలివితేటల్లో కానీ, సామర్థ్యంలో కానీ మహిళలు పురుషులకు ఏమాత్రం తక్కువ కాదు. ఎలాంటి పనినైనా చక్కగా నిర్వర్తించగలిగే సంకల్పబలం, సృజనాత్మక శక్తి వారికి ఉన్నాయి. ఏ రంగంలోనైనా వారు అత్యుత్తమ శిఖరాలు సాగించగలరు. ఆధ్యాత్మిక రంగానికి కూడా ఇది వర్తిస్తుంది. దీన్ని సాధించడానికి స్వచ్ఛమైన హృదయం, మేథోపరమైన సామర్థ్యం ఉండాలి. ఏ పనినైనా సానుకూల దృక్పథంతో ప్రారంభించాలి. ఆరంభం మంచిగా ఉంటే... అది మంచిగా కొనసాగుతుంది, ముగింపు సైతం మంచిగానే ఉంటుంది. దీనికి సాధన కావాలి. అలా సాధన చేసే క్రమంలో సహనం కలుగుతుంది, తమ పట్ల విశ్వాసం, తోటివారి పట్ల ప్రేమ బలపడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఏ రంగంలోనైనా నాయకత్వం అంటే ఆధిపత్యం కోసమో, నియంత్రణ కోసమో కాకూడదు. ఇతరులకు ప్రేమతో, ఆప్యాయతతో సేవ చెయ్యడమే మనకు పరమావధి కావాలి.



ముఖం మీద మొటిమలను దాచడానికి మేకప్ వేసుకునేటప్పుడు కొన్ని మెలకువలు పాటించాలి. లేదంటే మొటిమలు మరింత స్పష్టంగా కనిపించే ప్రమాదం ఉంది. మొటిమలను దాచే మేకప్ మెలకువలు ఇవే!

## మొటిమలను దాచేద్దాం



మాయిశ్చరైజర్: మేకప్ చర్మం మీద సమంగా అంటుకోవాలంటే, మొదట ముఖాన్ని శుభ్రంగా కడిగి, మాయిశ్చరైజర్ పూసుకోవాలి. జిడ్డు చర్మం కలిగిన వాళ్లు మాయిశ్చరైజర్ వాడకూడదు.

ప్రైమర్: మేక్‌పకు ముందు అనుసరించవలసిన చిట్కా ఇది. మేకప్ ఉత్పత్తులు చర్మంలోకి ఇంకిపోకుండా ప్రైమర్ తోడ్పడుతుంది. హెచ్చుతగ్గులు లేకుండా మేకప్ చర్మం మీద పరుచుకోవడానికి వీలుగా, ప్రైమర్ చర్మాన్ని సిద్ధం చేస్తుంది.

కరెక్టర్: మొటిమలను కరెక్టర్‌తో కనిపించకుండా చేయవచ్చు. ఇందుకోసం ఎర్రగా ఉండే మొటిమల మీద ఆకుపచ్చని కరెక్టర్ అద్ది, పైన కన్‌సీలర్ అద్దుకోవాలి. ఇలా చేయడంవల్ల మొటిమ ఎరుపు రంగు తగ్గి, చర్మంలో కలిసిపోతుంది. మొటిమ ఎరుపు రంగులో లేకపోతే, నేరుగా కన్‌సీలర్‌నే అద్దవచ్చు. కన్‌సీలర్‌ను మొటిమ మీద అద్దాలే తప్ప, రుద్దకూడదు.లిక్విడ్ ఫౌండేషన్: బ్రష్ లేదా మేకప్ స్పాంజ్‌తో ముఖం మీద ఫౌండేషన్‌ను వేసుకోవాలి. అంటే ముఖం మీద ఫౌండేషన్ చుక్కలుగా అద్ది, బ్రష్ లేదా స్పాంజ్‌తో ముఖాన్ని అద్దినట్టు చేస్తూ, ముఖమంతా పరుచుకునేలా చేయాలి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
సోమవారం
10 । మార్చి ।

# ఆమెకు.. సెల్యూట్..?

'పైకి కనిపించే మూడు సింహాలు నీతికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపాలైతే.. కనిపించని ఆ నాలుగో సింహమేరా ఈ పోలీస్'.. అనే పురుషాధిక్య పోలీసింగ్‌లో తెగువ చూపుతున్న మగువలు ఎందరో ఉన్నారు. విధి నిర్వహణకు అంతఃకరణశుద్ధితో ప్రమాణం చేసినప్పటి నుంచి ఆడబిడ్డల రక్షణకు అహర్నిశలూ శ్రమిస్తున్నారు వీళ్లు. ఉన్న పదవికి, ఇండియన్ పోలీస్ సర్వీస్‌కు వన్నె తెస్తున్నారు. ఆ కోవలో శిఖాగోయెల్, సౌమ్యమిశ్రా, స్వాతిలక్రా, సుమతి, చందన దీప్తి తదితరులు ముందువరుసలో నిలుస్తారు. శాంతిభద్రతలు, జైళ్లు, హోంగార్డ్స్ అండ్ ఆర్గనైజేషన్, ఇంటెలిజెన్స్, రైల్వే పోలీసు విభాగాల్లో కీలకంగా ఉన్న మహిళా అధికారులే వీరు. తమ విధి నిర్వహణలో మహిళల రక్షణ, అభ్యున్నతి కోసం ప్రతి దశలోనూ తమవంతు సహకారం చేస్తున్నవారే..

**రవికుమార్ తోటపల్లి**

**నక్సల్ ప్రాంతాల్లో చెరగని ముద్ర..**

**సౌమ్య మిశ్రా..**



జైళ్లశాఖ తొలి మహిళా డైరెక్టర్ జనరల్‌గా సమర్థంగా విధులు నిర్వర్తిస్తున్నారు సౌమ్య మిశ్రా. వరంగల్, కరీంనగర్, విజయనగరం వంటి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఆమె పేరు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా గుర్తింపు పొందారు. జనజీవన స్రవంతిలో అన్నలను కలిపేందుకు తాను తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు ఆమెకు ఎనలేని కీర్తిని తీసుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎంసెట్ లీకేజీలో నిందితులను అరెస్టు చేసినా, మానవ అక్రమ రవాణాను సమర్థంగా అడ్డుకున్నా.. స్పెషల్ డ్రైవ్‌లతో చిన్నారులను అక్రమ రవాణా నుంచి కాపాడినా.. ప్రతిదాంట్లో తనదైన ముద్ర కనబరిచారు. 1994 నుంచి నేటి వరకూ తాను పోలీసు శాఖకు అందించిన సేవలకు గుర్తింపుగా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు, మెడల్స్ అందుకున్నారు.

తన విశిష్ట సేవలకు గుర్తింపుగానే ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి విశిష్ట సేవ పతకానికి సౌమ్యమిశ్రా ఎంపికయ్యారు. తన మొదటి పోస్టింగ్‌లన్నీ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలే అయినా విధుల్లో ఏనాడూ వెనకడుగు వేయలేదు. డ్యూటీలో కఠినంగా వ్యవహరించే సౌమ్యమిశ్రా.. ప్రేమను పంచడంలోనూ అదే విధంగా ఉండేవారు. తన హయాంలో మావోయిస్టుల లొంగుబాటుకు తీసుకున్న చర్యలు అద్భుత ఫలితాలను ఇచ్చాయి. ఎంతోమంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. వారికి రక్షణ, సదుపాయాలు కల్పించడంలో ఆమె ఎన్నడూ రాజీ పడలేదు. జీవ వైవిధ్యంపై యూఎన్ కన్వెక్షన్ కోసం 194 దేశాల ప్రతినిధులు హాజరవగా.. లా అండ్ ఆర్డర్ ఐజీగా ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా రక్షణ కల్పించారు. తన హయాంలో వచ్చిన మేడారం జాతరలో 90 లక్షల మంది భక్తులు హాజరైనా రక్షణ కల్పించడంలో ఎక్కడా రాజీ పడలేదు.

**షీటీమ్స్ విజయం వెనక..**

**స్వాతి లక్రా**



తెలంగాణ పోలీసుశాఖకు మణిహారంగా, మహిళ భద్రతలో ఎలాంటి రాజీలేని పోరాటం చేస్తున్న షీటీమ్స్ రూపకల్పన వెనక నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటే.. గత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా షీటీమ్స్‌కు విస్తృత ప్రచారం కల్పించి.. పోకిరీల తాటతీసి, వారిలో భయాన్ని కల్పించడంలో స్వాతిలక్రా పాత్ర మరువలేనిది. క్షేత్రస్థాయికి షీటీమ్స్‌ను తీసుకెళ్లి, అన్ని వేదికల ద్వారా మహిళల భద్రతపై ప్రచారం కల్పించి, మహిళల్లో ధైర్యం నింపడంలో ఆమె నిరంతరం కృషి చేశారు. ప్రస్తుతం ఆర్గనైజేషన్స్ అండ్ హోంగార్డ్స్ అడిషనల్ డీజీగా ఉన్న స్వాతి లక్రా.. 1995 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్. మహిళల భద్రతకు అదనపు డీజీపీగా ఆమె పనిచేసిన కాలంలో, బహిరంగ ప్రదేశాల్లో, ఆన్‌లైన్‌లో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి పనిచేసే షీ బృందాలను పరుగులు పెట్టించారు. అప్పటి నుంచి బహిరంగ ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు గణనీయంగా తగ్గాయి.

గత ప్రభుత్వానికి మంచిపేరూ వచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని.. నాటి ప్రభుత్వ ఆలోచన మేరకు తీవ్రమైన లైంగిక నేరాలకు గురైన మహిళలు, పిల్లలకు సమగ్ర సహాయ కేంద్రంగా తీర్చిదిద్దారు. నాడు భారత సుప్రీంకోర్టు కూడా భరోసా కేంద్రం పనిని గుర్తించింది. హైదరాబాద్‌లోని భరోసా కేంద్రాన్ని దేశంలోని ఇతర వన్ స్టాప్ కేంద్రాలకు నమూనాగా ఉపయోగించవచ్చని పేరొంది. తన ఐపీఎస్ ప్రయాణంలో ఎన్నో మెడల్స్, పురస్కారాలను అందుకున్నారు. 2020లో మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఆదర్శప్రాయమైన పోలీసింగ్ చొరవకు లీడర్‌షిప్ అవార్డు, 2021లో రాష్ట్రపతి పోలీస్ మెడల్, 2024లో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నుంచి అతి ఉత్కృష్ట్ సేవా పతక్‌ను పొందారు.

**డార్క్‌వెబ్‌లో ఓ ట్రాఫికర్‌గా మారి..**

**ఐజీ సుమతి**



దుష్ట శిక్షణ కోసం ఒక్కోసారి పోలీసులే దొంగల అవతారం ఎత్తాల్సి రావొచ్చు. అట్లాంటి ఆసక్తికరమైన విషయం తాను ఉమెన్‌సేఫ్టీ వింగ్‌లో పనిస్తున్నప్పుడు జరిగిందని ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగం ఐజీగా విధులు నిర్వర్తిస్తున్న 'లేడీ సింగం' బి.సుమతి తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్, పోర్న్ వీడియోల అప్‌లోడింగ్, చైల్డ్‌పోర్న్ లాంటివి అప్పట్లో డార్క్‌వెబ్ ద్వారా జోరుగా సాగేవి. ఈ క్రమంలో తన టీమ్‌ను ట్రాఫికర్స్‌గా మార్చి డార్క్‌వెబ్‌కు పరిచయం చేశారు సుమతి. అలా ఎరను సిద్ధం చేసి.. అతిపెద్ద తిమింగలాలను పట్టుకునేవారు. 'ఆపరేషన్ డార్క్‌వెబ్' పేరుతో తెలంగాణ నుంచి ఎవడైతే పోర్న్ వీడియోలు అప్‌లోడ్ చేస్తున్నాడో.. వాటి అడ్రస్‌లు తెలుసుకొని మరీ వెళ్లి అరెస్టు చేశారు. ఇలా ఓ ఐదారు నెలల కష్టం తర్వాత.. క్రమంగా డార్క్‌వెబ్ వేదికగా.. తెలంగాణ నుంచి హ్యూమన్ ట్రాఫికింగ్, పోర్న్ వీడియోలు విక్రయించే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోయింది. అలా ఆడబిడ్డల సంరక్షణకు తాను రచించిన ఆ పథకం నేటికీ విజయవంతంగా కొనసాగుతుండటం, సత్ఫలితాలను ఇవ్వడం ఆనందాన్ని ఇస్తున్నదని సుమతి చెబుతున్నారు. ఇంటెలిజెన్స్ ఐజీగా తాను నిర్వర్తిస్తున్న పాత్ర చాలా గొప్పదని అంటారామె. మరోవైపు తల్లిగా తన ఇద్దరి బిడ్డలను ఉన్నత మార్గంవైపు తీర్చిదిద్దుతున్నారు.

ఆడబిడ్డలను అర్థం చేసుకోవాలి..

ప్రపంచాన్ని ముందుకు నడిపించగల శక్తిసామర్థ్యాలు నేటి మహిళల్లో ఉన్నాయి. అట్లాంటి మహిళకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించడం మనందరి బాధ్యత. ఓ మహిళ ఇంట్లో ఉన్నా.. జిల్లా పరిధి దాటినా, దేశం దాటి విదేశాల్లో ఉన్నా కూడా తాను స్వేచ్ఛగా పనిచేసుకునే వాతావరణం ఉందో లేదో కూడా తెలుసుకోవాలి. మంచిచెడుల పరిస్థితులను అర్థం చేసుకునే సామర్థ్యం వారిలో ఉండాలి. ఆడబిడ్డలు ఉన్నతస్థానాలకు ఎదుగుతుంటే.. వారి లక్ష్యాలను తలిదండ్రులు అర్థం చేసుకోవాలి. అవసరమైన సహాయసహకారాలు అందించాలి.

**బి సుమతి, ఇంటెలిజెన్స్ ఐజీ**

**శిఖరమంత పనితనం..**

**డీజీ శిఖాగోయెల్**



డీజీ శిఖాగోయెల్.. తన పనితనమేంటో ఆమె దగ్గర ఉన్న డిపార్ట్‌మెంట్లను చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తెలంగాణలో ఏ ప్రభుత్వం ఉన్నా.. మొదటి ప్రాధాన్యం మహిళల భద్రతే! మహిళ భద్రంగా ఉన్నచోట.. రక్షణ వ్యవస్థ పటిష్ఠంగా ఉన్నదని అర్థం. రక్షణ వ్యవస్థ పక్కాగా పనిచేస్తే.. పెట్టుబడులకు, ఆర్థికాభివృద్ధికి తిరుగే ఉండదు. అంతటి అంతర్గతమైన సూత్రాన్ని తన భుజస్కంధాలపై వేసుకొన్నారు శిఖాగోయెల్. తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు డీజీగా సేవలు అందిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందిని పరుగులు పెట్టించి మరీ.. ప్రజలకు కొండంత నమ్మకాన్ని ఇస్తున్నారు. ఒక్క ఉమెన్ సేఫ్టీ వింగ్‌లోనే షీటీమ్స్, భరోసా, గృహహింస నిరోధక వ్యవస్థ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, ట్రాన్స్, ఎన్ఆర్ఐ, సాహస్, టీ-సేఫ్ వంటి పలు విభాగాలున్నాయి. ఇవన్నీ మహిళల రక్షణకు, మానవ అక్రమ రవాణా నియంత్రణకు అత్యంత కీలకం. అంతటి క్లిష్టమైన శాఖను సులువుగా నడిపిస్తూనే.. మరింత సంక్లిష్టమైన క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను సైతం సునాయాసంగా నిర్వహిస్తున్నారు శిఖాగోయెల్.

క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)లోనే ఒకప్పుడు పలు విభాగాలుగా ఉన్న ఉమెన్ సేఫ్టీవింగ్, ఫోరెన్సిక్‌సైన్స్‌లు ఇప్పుడు ప్రత్యేక విభాగాలుగా మారిపోయాయి. వాటికి కూడా తనే డీజీ. అంతటి పదవిని సైతం సునాయాసంగా డీల్ చేయడంలో, ఆయా విభాగాల అధిపతులకు లక్ష్యాలను నిర్దేశించడంలో తన నేర్పరితనం, నాయకత్వం అనన్యసామాన్యం. ఇక అన్నింటికంటే ముఖ్యమైన విభాగం సైబర్ క్రైమ్స్. ఒక్క చుక్క రక్తం చిందకుండా.. లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారు సైబర్ నేరగాళ్లు. అటువంటి ఆన్‌లైన్ దోపిడీ దొంగలకు మూకుతాడు వేస్తూ.. వందల కోట్ల ప్రజల సొమ్మును కాపాడి, ఆ డబ్బును బాధితులకు తిరిగి చెల్లించడంలో శిఖాగోయెల్ అండ్ టీమ్ క్రియాశీలంగా వ్యవహరిస్తున్నది. అన్నింటికీ మించి తను కూడా ఓ మాతృమూర్తి. కుటుంబ బాధ్యతతో పాటు.. వారి వ్యక్తిగత బాధ్యత, వృత్తిపరమైన బాగోగులు తనే దగ్గరుండి చూసుకుంటారు.

**సాయం కోరడానికి వెనకాడవద్దు..**

మహిళలు సమర్థులు. వారి భద్రత ఒక ప్రత్యేక హకు. మేము మీకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి నిరంతరం శ్రమిస్తూనే ఉంటాం. మీరు కూడా స్నృహతో, ఐక్యంగా ఉండాలని కోరుతున్నాను. మొదట మీ హకులను తెలుసుకోండి. మిమ్మల్ని రక్షించే చట్టాలను అర్థం చేసుకోండి. సహాయం అడగడానికి ఎప్పుడూ వెనుకాడకండి. హింస, వివక్ష, వేధింపులు%ో% సమస్య ఏదైనా సరే అవసరమైన సాయం తీసుకోండి. సైబర్ నేరాలపట్ల, ఆన్‌లైన్ వేదికగా జరిగే ఆకృత్యాలపట్ల అవగాహనతో ఉండండి. ఆపద ఎదురైతే ఏ క్షణమైనా డయల్ 100 మర్చిపోవద్దు.

**శిఖాగోయెల్, ఉమెన్‌సేఫ్టీ వింగ్ డైరెక్టర్ జనరల్**

**ఆ యాసిడ్ ఘటన కలచివేసింది..**

**చందనా దీప్తి..**



దశాబ్దం క్రితం వరంగల్ జిల్లాలో జరిగిన 'యాసిడ్ దాడి' ఘటనను ఎవ్వరూ అంత సులువుగా మర్చిపోలేరు. సరిగ్గా ఆ ఘటనతో స్ఫూర్తిపొందిన వారిలో ఐపీఎస్ చందనా దీప్తి ఒకరు. ఐఐటీ సాధించాలనే తన ఆశయాన్ని వదులుకొని.. ఐపీఎస్ అవ్వాలనే పట్టుదలతో చదివారు. 2012లో ఐపీఎస్ సాధించిన ఈ తెలుగమ్మాయి.. విధి నిర్వహణ కొంచెం భిన్న శైలిలో ఉంటుంది. సర్వీసులో అడుగుపెట్టి పదేళ్లు కావొస్తున్నా అదే క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావంతో ప్రజలకు సేవ చేస్తున్నారు. మహిళలపై దాడులు తగ్గాలంటే ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తీసుకునే చర్యలతో పాటు పురుషుల్లోనూ పరివర్తన రావాలనేది దీప్తి భావన. అందుకు తగ్గట్టుగానే ఐపీఎస్ అధికారిణిగా తన పరిధిలో మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తాను పనిచేసిన ప్రతిచోటా ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు పోలీస్ స్టేషన్ల వారీగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అప్పుడు పోలీస్‌స్టేషన్లలో మహిళ కానిస్టేబుళ్లంటే అంతగా గౌరవం ఉండేది కాదు. అలాంటి చర్యలను ఓసారి కండ్లారా చూసిన దీప్తి చందనా.. ముందు తన ఇంటినే చక్కదిద్దుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. పోలీస్‌శాఖలో పనిచేసే మహిళా కానిస్టేబుళ్లను అధికారులు, ఇతర సిబ్బంది గౌరవించేలా ప్రణాళికలు రచించారు.

తన పనితనం గురించి తెలుసుకున్న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఒక అమ్మాయి బాధ్యతను చందనకు అప్పగించారు. ఆ తర్వాత ఆమె బాధ్యతను తనే తీసుకున్న దీప్తి ఉన్నత చదువులు చదివిస్తున్నారు. ఓ జిల్లాకు పోలీస్ బాస్ అయినప్పటికీ.. గల్లీల్లో సైకిల్ వేసుకుని తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారంటే ఆమె ప్రజాపాలనకు ఎంత చేరువ అయ్యారో అర్థం చేసుకోవచ్చు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారిని ప్రేమగా పలకరించి వారి కష్టాలు తెలుసుకొని, ఆ సమస్యల పరిష్కారంలో అంతే శ్రద్ధ చూపారు. 'మహిళలపై దాడులు అరికట్టాలంటే ముందు పురుషుల్లో మార్పు రావాలి. మహిళలు తమ ఆత్మరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఎవరైనా వేధిస్తున్నారంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలి. ఇలాంటి అధికారులకు సమాజం కాస్త తోడుగా నిలబడితే చాలు..' అని ప్రస్తుతం రైల్వేస్ ఎస్పీగా ఉన్న చందనా దీప్తి చెబుతున్నారు. నిరాడంబరంగా ఉండడం ఆమె ప్రత్యేకత.

**సహాయ మీడియా**

## బియ్యం నీటిని పారేస్తున్నారా.. వాటితో అద్భుత ప్రయోజనాలు..



శతాబ్దాలుగా అందం చికిత్సలకు బియ్యం నీటిని ఉపయోగిస్తున్నారు. కొరియన్ మహిళలు తమ అందాన్ని కాపాడుకోవడానికి బియ్యం నీటిని విస్తృతంగా ఉపయోగిస్తారు. ఇందులో అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు కనిపిస్తాయి. ఇవి చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బియ్యం నీటిలో ఏ విటమిన్లు లభిస్తాయి? వాటిని చర్మానికి పూయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

**బియ్యం నీటిలో ఏ విటమిన్లు ఉంటాయి..**

బియ్యం నీటిలో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి. ఇందులో విటమిన్ బి1, విటమిన్ బి3, విటమిన్ బి5, విటమిన్ బి6 వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. విటమిన్ బి1 చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది. విటమిన్ బి2 చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. పొడిబారకుండా నిరోధిస్తుంది. విటమిన్ బి3 చర్మ ఛాయను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముడతలు పడకుండా కాపాడుతుంది. విటమిన్ బి5 చర్మాన్ని మృదువుగా చేస్తుంది. విటమిన్ బి6 చర్మాన్ని మొటిమల నుండి రక్షిస్తుంది, ఆరోగ్యంగా ఉంచుతుంది. విటమిన్ ఇ అనేది యాంటీఆక్సిడెంట్, ఇది చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి యవ్వనంగా ఉంచుతుంది.

**బియ్యం నీటిని ముఖానికి అప్లై చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు**

బియ్యం నీరు చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి, మెరిసేలా చేయడానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని తేమ చేస్తుంది. పొడిబారకుండా నిరోధిస్తుంది. బియ్యం నీరు చర్మపు రంగును ప్రకాశవంతం చేయడానికి సహాయపడుతుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. బియ్యం నీటిలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మాన్ని ముడతల నుండి రక్షిస్తాయి. ఇది వడదెబ్బ నుండి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది. చర్మాన్ని చల్లబరుస్తుంది. బియ్యం నీరు చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అనేక సమస్యల నుండి రక్షిస్తుంది.

**బియ్యం నీటిని ఎలా ఉపయోగించాలి?**

మీరు బియ్యం నీటిని ఫేస్ టోనర్, ఫేస్ మాస్క్ గా ఉపయోగించవచ్చు. మీరు బియ్యం నీటితో కూడా మీ ముఖాన్ని కడుక్కోవచ్చు. మీరు బియ్యం కడిగిన నీటిని 2 గంటలు అలాగే ఉంచాలి. తర్వాత, ఆ నీటితో మీ ఫేస్ ను శుభ్రం చేసుకోండి. అయితే, మీకు బియ్యం అలెర్జీ ఉంటే, మీ చర్మంపై ఉపయోగించే ముందు ఒకసారి నిపుణుల సలహా తీసుకోండి.

## ఆ హాలీవుడ్ సూట్లు మనవే

**చదివింది నాలుగో తరగతే. అయితేనేం... ఆమె చేత్తో కుడుతున్న సూట్లు ధరించేది మాత్రం హాలీవుడ్ హీరోలు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీలో ఇలాంటి వారు ఎంతో మంది కనిపిస్తారు..**

శ్రీసిటీలో ఎమ్మెస్సార్ గార్మెంట్స్ అనే సంస్థ 2010లో తన కార్యకలాపాలు ప్రారంభించింది. దీనిలో ప్రస్తుతం 148 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో 120 మంది మహిళలే కావటం ఒక విశేషం. పైగా వీరిలో చాలా మంది ఐదు క్లాసు వరకే చదువుకున్నారు. ఈ సంస్థలో పనిచేసేవారు తమ చేతితో శ్రద్ధగా సూట్లను కుడతారు. వీరు తయారుచేసే సూట్లు మన దేశంలో అందుబాటులో ఉండవు. అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, స్వీడన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతూ ఉంటాయి. వీటి ఖరీదు 2.5 లక్షల నుంచి 11 లక్షల వరకూ ఉంటుంది. "మా దగ్గర తయారయిన సూట్లను ఎక్కువగా హాలీవుడ్ సినిమాల్లో వాడుతూ ఉంటారు.." అని సంస్థ ప్రతినిధి వివరించారు.

**అంత సులభం కాదు..**

సాధారణంగా మనకు మార్కెట్లో లభించే సూట్లు మన శరీర కొలతలకు తగినట్లుగా ఉండవు. చేతితో కుడితే మాత్రం శరీర కొలతలకు అనుగుణంగా ఉంటాయి. ఈ విధంగా కుట్టాలంటే విదేశాలలో చాలా ఎక్కువ ఖరీదు అవుతుంది. అందువల్ల వారు తమ కొలతలను ఈ సంస్థకు పంపిస్తారు. దీనికి అనుగుణంగా ఇందులో పనిచేసే సిబ్బంది సూట్లను కుడతారు. అయితే ఇది సులభమైన పని కాదు. "దీనికి ప్రత్యేక నైపుణ్యం అవసరం. అందుకే మేము ముందు కొద్ది మందిని ఎంపిక చేసుకున్నాం. వారికి సుమారు ఆరేళ్ల పాటు శిక్షణ ఇచ్చాం. వారు బాగా ఆరితేరారని నమ్మకం వచ్చిన తర్వాత ఆర్డర్లు తీసుకోవటం ప్రారంభించాం. మా సంస్థ 2010లో ప్రారంభమయినా - 2016లోనే సూట్లను ఎగుమతి చేయటం ప్రారంభించాం. ప్రస్తుతం మాకు ఏడాదికి 12 కోట్ల టర్నోవర్ ఉంది" అని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. ఒక మిషన్ ద్వారా తయారుచేసిన సూట్లలో ఎన్ని కుట్లు ఉంటాయో తెలియదు. కానీ చేతితో కుట్టేడప్పుడు కొన్ని వేల కుట్లు వేయాల్సి వస్తుంది. "ఒక మిషన్‌తో సూటు కుడితే ఎనిమిది గంటలు పడుతుంది. మా దగ్గర ఎనిమిది రోజులు పడుతుంది. కానీ ఒక సెంటీమీటర్ కూడా తేడా ఉండదు" అని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.



## సామ్‌సంగ్ ఎస్23 ఫోన్‌పై బంపర్ ఆఫర్.. ఏకంగా రూ.50 వేల తగ్గింపు



ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయాలని ప్లాన్ చేసే వారిని వారి బడ్జెట్ కొంత ఆలోచనల్లో పడేస్తుంది. ఇలాంటి వారు సామ్‌సంగ్ సూపర్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్‌పై ఫ్లిప్‌కార్ట్ భారీ తగ్గింపును ప్రకటించింది. ఏకంగా ఈ ఫోన్‌పై రూ. 50,000 వరకు తగ్గింపు ఆఫర్ చేస్తున్నారు. సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్ అసలు ధర రూ.95,999గా ఉంది. ఈ ఫోన్ ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో 56 శాతం భారీ తగ్గింపు తర్వాత కేవలం రూ.41,999కే లభిస్తుంది. అంటే దాదాపు సగం ధరకే ఈ ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు.

అలాగే సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్‌ను ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా కొనుగోలు చేస్తే 5 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తున్నారు. ఐడీఎఫ్‌సీ బ్యాంక్ కార్డులపై రూ. 750 వరకు అదనపు తగ్గింపు అందుబాటులో ఉంటుంది. అలాగే మీరు మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను మార్చుకున్నప్పుడు దాదాపు రూ.39,150 వరకు తగ్గింపు వస్తుంది. మీ పాత ఫోన్‌పై ఎక్స్ఛేంజ్ ఆఫర్ రూ.15,000 ఎక్స్ఛేంజ్ వాల్యూ కడితే ఈ ఫోన్‌ను కేవలం రూ.26,999కే పొందవచ్చు.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ స్పెసిఫికేషన్లు

ప్రీమియం బిల్డ్ డిజైన్‌తో పాటు ఐపీ68 ద్వారా నీరు, ధూళి నిరోధకతతో అల్యూమినియం ఫ్రేమ్‌తో ఈ ఫోన్ ఆకట్టుకుంటుంది. 6.1 అంగుళాల డైనమిక్ ఎమోఎల్ఈడీ డిస్‌ప్లే, 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్, హెచ్‌డీఆర్10ం,, 1750 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్




## పెట్టుబడి పదివేలు.. రాబడి రూ.50వేలు.. మహిళలు ఇంటి చేయగలిగే బెస్ట్ బిజినెస్ ఐడియా..




**న్యూఢిల్లీ-నవభూమి:** అడుగు బయటపెట్టకుండా ఇంటి నుంచే డబ్బు సంపాదించే అవకాశం కోసం వెతుకుతున్నారా. ఇలా ఆలోచించే మహిళల కోసమే ఈ చక్కటి బిజినెస్ ఐడియాస్. కేవలం మీరు రూ.10వేల పెట్టుబడితో నాలుగింతల లాభం పొందగలిగే వ్యాపార ఆలోచనలు మీకోసం..

ఈ రోజుల్లో ఇంట్లో నుంచే పని చేసి ఆదాయం సంపాదించాలని అనుకునే మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే, ఏ పని చేయాలి? ఎక్కడి నుంచి ప్రారంభించాలి? ఎంత పెట్టుబడి అవసరం? అనే సందేహాలు చాలా మందికి ఉంటాయి. అయితే, తక్కువ పెట్టుబడితోనే ఇంట్లో నుంచి సులభంగా ప్రారంభించగల వ్యాపారాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు చెప్పబోయే రెండు బిజినెస్ ఐడియాలు మహిళలు ఎక్కడైనా, ఇంట్లో నుంచే సులభంగా ప్రారంభించవచ్చు.

**బ్యూటీ-పార్లర్**

బ్యూటీ పార్లర్ సేవలకు ఎప్పుడూ మంచి డిమాండ్ ఉంటుంది. మహిళలు అందంగా ఉండడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. మేకప్, ఫేషియల్, హెయిర్ కటింగ్, మెహందీ డిజైన్, పెడిక్యూర్, మేనిక్యూర్ వంటి సేవలను అందించడానికి ఇంట్లోనే చిన్న స్థాయిలో పార్లర్ ప్రారంభించవచ్చు. ప్రాథమికంగా బ్యూటీ థెరపీ మీద ఓ చిన్న కోర్సు చేస్తే ఇంకా నైపుణ్యం పెరుగుతుంది. ప్రారంభ దశలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగు వారితో ట్రై చేసి, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలి. నెమ్మదిగా మంచి నైపుణ్యం సంపాదించుకొని, కస్టమర్లను పెంచుకుంటూ వెళ్లాలి. మీ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటివాటిని ఉపయోగించుకోవచ్చు. ఈ బిజినెస్ ప్రారంభించడానికి చాలా తక్కువ పెట్టుబడితో సరిపోతుంది. ప్రాథమికంగా రూ.10,000 నుంచి రూ.20,000 పెట్టుబడి ఉంటే చాలనే చెప్పవచ్చు. మంచి ప్రమోషన్ చేస్తూ కస్టమర్ల నమ్మకాన్ని పొందితే.. నెలకు కనీసం 30,000 నుంచి 1 లక్ష రూపాయల వరకూ సంపాదించగలరు.ఇప్పుడు హ్యాండ్‌మేడ్ జ్యూవెలరీకి విపరీతమైన డిమాండ్ ఉంది. ముఖ్యంగా యువత, మహిళలు యూనిక్ డిజైన్లు కలిగిన చెవిపోగులు, గాజులు, నెక్‌లెస్‌లను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ బిజినెస్ మొదలు పెట్టడానికి పెద్ద స్కిల్స్ అవసరం లేదు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిలో వీటిని తయారు చేసే పద్ధతులు నేర్చుకోవచ్చు. మొదట తక్కువ పెట్టుబడితో మెటీరియల్స్ కొనుగోలు చేసి చిన్నగా ప్రారంభించాలి. కొద్దిగా ప్రాక్టీస్ చేసి మంచి డిజైన్లు సృష్టిస్తే, వాటిని ఇంట్లో నుంచే అమ్ముకోవచ్చు. మీరు వాట్సాప్ బిజినెస్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియా ద్వారా కస్టమర్లను సంప్రదించవచ్చు. అంతే కాకుండా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంలలో కూడా మీ ఉత్పత్తులను లిస్టింగ్ చేయవచ్చు. ఈ వ్యాపారం కోసం కేవలం రూ.5000 నుంచి రూ.10000 పెట్టుబడితో మొదలుపెట్టొచ్చని చెప్పవచ్చు. ఒకసారి మంచి కస్టమర్ బేస్ ఏర్పడిన తర్వాత నెలకు రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

## డెడ్‌లైన్స్ దగ్గర పడుతున్నాయ్..




**న్యూఢిల్లీ-నవభూమి:**ఈఎల్ఐ పథకం కోసం ఈపీఎఫ్ యూఏఎన్, బ్యాంకు ఖాతాలతో ఆధార్ సీడింగ్ యాక్టివేషన్ గడువును ఈపీఎఫ్ ఈ నెల 15 వరకు పొడిగించింది. ఈ అప్‌డేషన్ పూర్తయితే తప్ప ఈపీఎఫ్ఓ అందించే ఈఎల్ఐ పథకం ప్రయోజనాలను ఈపీఎఫ్ చందాదారులు అందుకోలేరు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ముగింపు దగ్గర పడుతోంది. దీంతో ఈ మార్చి నెలాఖరులోగానే ఈపీఎఫ్‌కు సంబంధించి యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్) యాక్టివేషన్, ఎంప్లాయి లింక్డ్ ఇన్సెంటివ్ (ఈఎల్ఐ) పథకం, ఎంప్లాయీస్ లింక్డ్ ఇన్సూరెన్స్ (ఈడీఎల్ఐ) పథకం, పన్ను ఆదా పెట్టుబడులు, ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధించి మీ బ్యాంకు ఖాతాలతో మీ ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలి.

**ఆ వివరాలు మీకోసం**

ఈపీఎఫ్ యూఏఎన్: ఈఎల్ఐ పథకం కోసం ఈపీఎఫ్ యూఏఎన్, బ్యాంకు ఖాతాలతో ఆధార్ సీడింగ్ యాక్టివేషన్ గడువును ఈపీఎఫ్ఓ ఈ నెల 15 వరకు పొడిగించింది. ఈ అప్‌డేషన్ పూర్తయితే తప్ప ఈపీఎఫ్ఓ అందించే ఈఎల్ఐ పథకం ప్రయోజనాలను ఈపీఎఫ్ చందాదారులు అందుకోలేరు.బీమా ప్రయోజనాలు: ఈపీఎఫ్ సంస్థ అందించే కొన్ని బీమా ప్రయోజనాలు అందుకోవాలన్నా ఈ నెల 15లోగా ప్రతి ఈపీఎఫ్ సభ్యుడూ తన యూఏఎన్‌ను యాక్టివేట్ చేసుకోవాలి. ఈ పథకం కింద ప్రతి ఈపీఎఫ్ చందాదారుడికీ రూ.7 లక్షల వరకు కవరేజీ లభిస్తుంది.

ఐటీఆర్ ఫైలింగ్/అప్‌డేషన్: గత రెండేళ్లలో మీరు ఫైల్ చేసిన ఐటీ రిటర్న్‌ల్లో పొరపాట్లు దొర్లినా లేదా ఏదైనా ఆదాయాన్ని పేర్కొనక పోయినా ఈ నెలాఖరులోగా ఆ పొరపాట్లను సరిదిద్ది ఈ నెలాఖరులోగా కొత్త ఐటీ రిటర్న్ ఫైల్ చేయవచ్చు.

పన్ను ఆదా పెట్టుబడులు: ఒకవేళ మీరు పాత పన్ను విధానంలో ఉంటే ఈ నెలాఖరులోగా మీ పన్ను ఆదా పెట్టుబడులు పూర్తి చేయాలి. ఎన్‌పీఎస్, ఈపీఎఫ్, పీపీఎఫ్, ఐదేళ్ల కాల పరిమితి ఉండే ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఈఎల్ఎస్ఎస్ ఈ కోవలోకి వస్తాయి.

## ఒక్కసారిగా బంగారం ధరలు ఎందుకు పెరుగుతున్నాయి.. ఈ రేట్లను ఎవరు నిర్ణయిస్తున్నారు.. ?



**న్యూఢిల్లీ-నవభూమి:**24 క్యారెట్ల బంగారం ధర రూ. 87,710 చేరుకోవడం పసిడి ప్రియులకు షాకిస్తోంది. గడిచిన ఏడాది కాలంలో బంగారం ధరల్లో దాదాపు 34 శాతం పెరుగుదల కనిపించడం గమనార్హం. మరి ఇంతలా బంగారం ధరలు పెరగడానికి కారణాలేంటి.. ప్రపంచవ్యాప్తంగా పసిడి ధరలు ఆకస్మికంగా ఎందుకు పెరుగుతున్నాయి అనే విషయాలను పరిశీలిస్తే అనేక కారణాలు కనిపిస్తున్నాయి.. అవేంటో చూద్దాం..

వరుసగా రెండు రోజులు తగ్గిన బంగారం ధరలు మార్చి 8న 10 గ్రాములకు రూ.550 పెరిగి రూ.87,710కి చేరుకున్నాయి. ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఈ విలువైన పసుపు లోహం ధర పెరుగుతోంది. మన దేశంలో కూడా పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిలో మాత్రమే కాకుండా.. బంగారం మీద కూడా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఎక్కడైనా కొంత నష్టాలు రావొచ్చు.. కానీ బంగారం మాత్రం ఎప్పుడూ పెరుగుతూ ఉంటుందనే భావన మనవారిలో స్థిరపడింది. దీంతో గోల్డ్ డిమాండ్ రెట్టింపవుతోంది. అసలు బంగారం ధరల పెరుగుదలకు ఇవి అసలైన కారణాలు..

**ఈ సంవత్సరం బంగారం ఎంత పెరిగింది?**

ప్రపంచ మార్కెట్లో బంగారం ధరలు ఔన్సుకు %$%2,911.17 వద్ద ఉన్నాయి. వారి డేటా ప్రకారం ఈ వస్తువు గత సంవత్సరంలో 34% పైగా మరియు గత ఆరు నెలల్లోనే దాదాపు 16% పెరిగింది. గోల్డ్‌మన్ సాచ్స్ విశ్లేషకులు ఈ సంవత్సరం అదనంగా 8% పెరుగుదలను అంచనా వేస్తున్నారు, ధరలు ఔన్సుకు %వి%3,100 కు చేరుకునే అవకాశం కూడా లేకపోలేదని అంటున్నారు.

**సుంకం - అతిపెద్ద కారణం**

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, బంగారం ధరల్లో ఎక్కువ లాభాలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపుల చుట్టూ ఉన్న అనిశ్చితి వల్లనే జరుగుతున్నాయి. "పరస్పర సుంకాలు" విధించే ఆయన కార్యనిర్వాహక ఉత్తర్వు ఏప్రిల్ 2, 2025 నుండి అమల్లోకి వస్తుంది. కెనడా మరియు మెక్సికోపై 25% దిగుమతి పన్ను మరియు చైనా వస్తువులపై 10% పన్నుకు సంబంధించి కూడా ఆయన అనేక సందర్భాల్లో తిప్పికొట్టారు.

**ఫెడ్ చర్యలు.. ధరల పెరుగుదల**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ చర్యలతో బంగారం ఇటీవలి పెరుగుదల ప్రారంభమైంది. జూన్ 2022లో ద్రవ్యోల్బణం 9.1%కి చేరుకోవడంతో, ఫెడ్ జూలై 2023 వరకు రేట్లను పెంచింది, ఆపై సెప్టెంబర్ 2024 వరకు వాటిని స్థిరంగా ఉంచింది. మళ్లీ రేటు కోతలు ఆశించడంతో, పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపారు, ఇది ఫిబ్రవరి 2024 నుండి ధరలను పెంచడానికి దారితీసింది.

**కేంద్ర బ్యాంకులు బంగారు నిల్వలు..**

బిలియన్ల కొద్దీ బంగారు నిల్వలను కలిగి ఉన్న సెంట్రల్ బ్యాంకులు, ముఖ్యంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో డిమాండ్‌లో మరో తరంగాన్ని నడిపించాయి. గత మూడు సంవత్సరాలలో, సెంట్రల్ బ్యాంకులు ఏటా 1,000 టన్నులకు పైగా కొనుగోలు చేశాయి, 2024లో రికార్డు స్థాయిలో 1,180 టన్నులను తాకింది, ఇది 2022లో 1,082 టన్నులు మరియు 2023లో 1,037 టన్నులు.

**భారతదేశం బంగారు నిల్వలను పెంచుకుంది**

2024లో పోలాండ్ 89.54 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతో భారతదేశం రెండవ అతిపెద్ద కొనుగోలుదారుగా నిలిచింది. చైనా 44.17 టన్నులు కొనుగోలు చేసింది. సెప్టెంబర్ 2024 నాటికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద 854 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కలిగి ఉంది.

**భౌగోళిక రాజకీయ అనిశ్చితి**

భౌగోళిక రాజకీయ అస్థిరత సమయంలో, ముఖ్యంగా రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడం మరియు ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రిక్తతలు పెరగడం వంటి సంఘటనల తర్వాత బంగారం డిమాండ్ బాగా పెరుగుతుంది. ఇటువంటి ఘర్షణలు అనిశ్చితిని సృష్టిస్తాయి, పెట్టుబడిదారులు మరియు కేంద్ర బ్యాంకులు ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేయడానికి ప్రేరేపిస్తాయి, ఇది డిమాండ్‌ను పెంచుతుంది మరియు ధరలను పెంచుతుంది.

**మహమ్మారికి ముందు.. తర్వాత..**

2020 మహమ్మారి తర్వాత బంగారం డిమాండ్ పెరిగింది, దీని వలన ధరలు పెరిగాయి. ఆభరణాల తయారీ, సాంకేతికత, పెట్టుబడులు మరియు కేంద్ర బ్యాంకులు ఈ పెరుగుదలకు ఆజ్యం పోశాయి. 2024లో, మొత్తం బంగారం డిమాండ్ రికార్డు స్థాయిలో 4,974 టన్నులకు చేరుకుంది, దీని మొత్తం విలువ ఇప్పటివరకు ఎన్నడూ లేనంతగా %వి%382 బిలియన్లు.

**ధరలు ఎవరు నిర్ణయిస్తారు..?**

భారత్‌లో 'ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్' గోల్డ్ రేటును నిర్ధారించే ప్రధాన సంస్థ. ఇందులో దేశంలోని అతిపెద్ద గోల్డ్ డీలర్స్ ఉంటారు. నిత్యం బంగారం ధరలను నిర్ణయించడానికి ఐబీజేఏ.. వీరితో కలిసి పనిచేస్తుంది. రేటును డీలర్ల కొనుగోలు, దిగుమతి పన్నులు, కరెన్సీ హెచ్చు తగ్గులు, స్థానిక పన్నులు వంటి వాటిని బేరీజు వేసుకుని నిర్ణయించడం జరుగుతుంది.

## మార్కెట్‌లో ఈవీ స్కూటర్ల జోరు.. అతివలు మెచ్చినవి ఇవే..!








**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలోని ఆటోమొబైల్ రంగంలో ప్రస్తుతం ఈవీ వాహనాల జోరు పెరిగింది. ముఖ్యంగా ఈవీ స్కూటర్ల అమ్మకాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు ఈవీ స్కూటర్ల వెర్షన్లు రిలీజ్ చేస్తున్నాయి. అయితే విరివిగా దొరికే ఈ స్కూటర్స్‌లో ఏ స్కూటర్ ఎంచుకోవాలనే అనుమానం అందరికీ ఉంటుంది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో అందుబాటులో ఉండే ఈ స్కూటర్స్‌లో మహిళలు ఎక్కువగా ఇష్టపడే స్కూటర్లపై ఓ లుక్కేద్దాం.

ఒడిస్సే రేసర్ లైట్ M2 /M%V%2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటార్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ - కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి.

ఒడిస్సే రేసర్ లైట్ వీ2 /వీ%ు%2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటార్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫయర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ %ు% కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి.ఓలా ఎస్1 ఎయిర్ ఈవీ స్కూటర్ ధర రూ. 1.07 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 151 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్ 5.5 సెకన్లలో 0 నుంచి 60 కి.మీ.ల వేగాన్ని అందుకుంటుంది. ఈ స్కూటర్ గరిష్టంగా గంటకు 90 కి.మీ.ల వేగంతో దూసుకుపోతుంది. ఫీచర్ల పరంగా ఈ స్కూటర్ ఏడు అంగుళాల కలర్ టీఎఫ్‌టీ స్క్రీన్, మూవ్ ఓఎస్ 4.0, డిజిటల్ స్పీడోమీటర్‌తో పాటు నావిగేషన్, బ్లూటూత్, వైఫైలతో వస్తుంది.

ఓలా ఎస్1 ఎయిర్ ఈవీ స్కూటర్ ధర రూ. 1.07 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 151 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్ 5.5 సెకన్లలో 0 నుంచి 60 కి.మీ.ల వేగాన్ని అందుకుంటుంది. ఈ స్కూటర్ గరిష్టంగా గంటకు 90 కి.మీ.ల వేగంతో దూసుకుపోతుంది. ఫీచర్ల పరంగా ఈ స్కూటర్ ఏడు అంగుళాల కలర్ టీఎఫ్‌టీ స్క్రీన్, మూవ్ ఓఎస్ 4.0, డిజిటల్ స్పీడోమీటర్‌తో పాటు నావిగేషన్, బ్లూటూత్, వైఫైలతో వస్తుంది.

హీరో ఎలక్ట్రిక్ ఆప్టిమా సీఎక్స్ ఈవీ స్కూటర్ ధర రూ.1.06 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ స్కూటర్ 550 వాట్స్ బీఎల్‌డీసీ మోటారుతో శక్తిని పొందుతుంది. అలాగే ఈ స్కూటర్ 1.2 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తుంది. 52.2వీ, 30 ఏహెచ్ లిథియం ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4-5 గంటలు పడుతుంది. ఈ స్కూటర్ సింగిల్, డబుల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తుంది. డబుల్ బ్యాటరీ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ.లు ప్రయాణించగలదు, గంటకు 45 కి.మీ.ల గరిష్ట వేగాన్ని అందుకోగలదు.

హీరో ఎలక్ట్రిక్ ఆప్టిమా సీఎక్స్ ఈవీ స్కూటర్ ధర రూ.1.06 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ స్కూటర్ 550 వాట్స్ బీఎల్‌డీసీ మోటారుతో శక్తిని పొందుతుంది. అలాగే ఈ స్కూటర్ 1.2 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తుంది. 52.2వీ, 30 ఏహెచ్ లిథియం ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4-5 గంటలు పడుతుంది. ఈ స్కూటర్ సింగిల్, డబుల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తుంది. డబుల్ బ్యాటరీ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ.లు ప్రయాణించగలదు, గంటకు 45 కి.మీ.ల గరిష్ట వేగాన్ని అందుకోగలదు.

నియో ఎస్ఎక్స్ ఎట్రాన్స్ ఈవీ స్కూటర్ రూ. 73,999 (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉంటుంది. ఈ ఈవీని 47 కి.మీ/గం గరిష్ట వేగంతో పాటు 1.8 కేడబ్ల్యూహెచ్ లిథియం అయాన్ బ్యాటరీతో సమర్థవంతమైన ఎలక్ట్రిక్ స్కూటర్‌గా పరిగణిస్తారు. ఈ స్కూటర్ 85-101 కి.మీ పరిధిని అందిస్తుంది.

నియో ఎస్ఎక్స్ ఎట్రాన్స్ ఈవీ స్కూటర్ రూ. 73,999 (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉంటుంది. ఈ ఈవీని 47 కి.మీ/గం గరిష్ట వేగంతో పాటు 1.8 కేడబ్ల్యూహెచ్ లిథియం అయాన్ బ్యాటరీతో సమర్థవంతమైన ఎలక్ట్రిక్ స్కూటర్‌గా పరిగణిస్తారు. ఈ స్కూటర్ 85-101 కి.మీ పరిధిని అందిస్తుంది.ఒడిస్సే స్నాప్ స్కూటర్ ధర రూ. 79,999 (ఎక్స్-షోరూమ్). సొగసైన డిజైన్, వాటర్ ప్రూఫ్ బ్యాటరీ, వల్ల పట్టణ ప్రయాణానికి అనువుగా ఉంటుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 100 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. అలాగే ఈ స్కూటర్‌ను నాలుగు గంటల్లో పూర్తిగా రీఛార్జ్ చేయవచ్చు. ఏదైనా ప్రామాణిక 3-పిన్ ప్లగ్‌తో అనుకూలత కారణంగా ఛార్జింగ్ సులభం.

ఒడిస్సే స్నాప్ స్కూటర్ ధర రూ. 79,999 (ఎక్స్-షోరూమ్). సొగసైన డిజైన్, వాటర్ ప్రూఫ్ బ్యాటరీ, వల్ల పట్టణ ప్రయాణానికి అనువుగా ఉంటుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 100 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. అలాగే ఈ స్కూటర్‌ను నాలుగు గంటల్లో పూర్తిగా రీఛార్జ్ చేయవచ్చు. ఏదైనా ప్రామాణిక 3-పిన్ ప్లగ్‌తో అనుకూలత కారణంగా ఛార్జింగ్ సులభం.

## రూపాయి పయనమెటు.. సుంకాల మోతతో కరెన్సీకి మరిన్ని చిల్లులు పడే అవకాశం



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న రక్షణాత్మక చర్యలు ఇతర దేశాల పాలిట శాపంగా మారుతున్నాయి. పలు దేశాలపై ప్రతికూల సుంకాలు విధింపుతథ్యమని హెచ్చరికలు జారీ చేయడంతో ఆయా దేశాలు బెంబేలెత్తుతున్నాయి. ఈ సుంకాల పెంపుతో దేశీయ పెట్రోకెమికల్స్, ఫార్మా ఎగుమతులపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నాయి. ఈ దెబ్బకు కరెన్సీ తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావచ్చునని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. టారిఫ్ సెగతో అనూహ్యంగా అమెరికా కరెన్సీ డాలర్ విలువ బలపడుతుండటంతో దీంతో రూపాయి విలువ మరింత దిగజారుతున్నది.

గడిచిన నెల రోజుల్లో డాలర్ విలువ 10 శాతం వరకు బలపడటంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురికావాల్సి వస్తున్నదని, ఇది ఏ మాత్రం మంచిదికాదని, ముఖ్యంగా రూపాయి విలువ మరింత దిగజారుతున్నదని వెల్లడించారు. కరెన్సీ పతనమవుతుండటంతో దిగుమతి చేసుకునే వస్తువులకు అధికంగా చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఇది పెద్ద దెబ్బలాంటిదని అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యంగా దేశీయ వినిమయంలో 80 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు ఇది ఎదురుదెబ్బ. డాలర్ బలపడిన లేదా పతనం చెందిన ఇతర దేశాల కరెన్సీలకు ముచ్చెమటలు తప్పవని హెచ్చరిస్తున్నారు. మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాన్ని విధించబోతున్నట్లు ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు.

అమెరికా దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న టారిఫ్ కంటే భారత్ దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న టారిఫ్ అధికంగా ఉండటంతో ఇటీవల ట్రంప్ హెచ్చరికలు జారీచేశారు. ఒకవేళ సుంకాలను తగ్గించకపోతే మీమీద ప్రతికార సుంకాలను విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన భారత్..అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న పన్నును తగ్గించేయోచనలో ఉన్నది.

**పసిడి ధరలు కూడా..**

ట్రంప్ దెబ్బతో అతి విలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. ఇదే క్రమంలో బంగారం, వెండి ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. ప్రస్తుతం వెండి రూ.93 వేల నుంచి రూ.97 వేల స్థాయిలో కదలాడుతున్నది.

త్వరలో కిలో వెండి ఏకంగా రూ.1.15 లక్షలకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నారు. అలాగే రూ.87 వేల స్థాయిలో కదలాడుతున్న బంగారం సమీప భవిష్యత్తులో రూ.90 వేలను తాకే అవకాశాలున్నాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 2,900 డాలర్ల నుంచి 2,940 డాలర్ల స్థాయిలో కదులుతున్నది. ఒకవేళ 3 వేల డాలర్లను దాటితే దేశీయంగా రూ.90 వేల నుంచి లక్షకు చేరుకునే ఆస్కారం ఉన్నదని విశ్లేషకులు అంటున్నారు. సుంకాల విధింపు నిర్ణయంతో ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఇదే సమయంలో బిట్‌కాయిన్ ధర 3 శాతం పడిపోయింది.

## బంగారం కొనాలా.. ధరలు ఎలా ఉన్నాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:**భారతీయులకు బంగారంపై మక్కువ ఎక్కువ. పెట్టుబడుల కోసమే కాకుండా శుభకార్యాలు, పండుగలు, ఇతర పర్వదినాల్లో కూడా బంగారం కొనుగోళ్లపై మక్కువ చూపుతుంటారు. ఇలాంటి వారికి నిత్యం బంగార ధరలపై దృష్టి పెట్టాలి. హెచ్చుతగ్గులపై స్పష్టమైన అంచనాలతో బంగారంపై పెట్టుబడి పెడితే మంచి లాభాలు కళ్ల చూడొచ్చు. ప్రస్తుతం భారత్‌లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 87710గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80400గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.99,100కు చేరింది.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (24కే, 22కే) ఇవే..

న్యూఢిల్లీ: రూ.87,860బీ రూ.8,055
ముంబై: రూ.8,771బీ రూ.8,040
కోల్‌కతా: రూ.8,771బీ రూ.8,040
చెన్నై: రూ.86,220బీ రూ.79,035
బెంగళూరు: రూ.86,040 బీ రూ.78,870
హైదరాబాద్: 86,110బీ రూ.78,934
అహ్మదాబాద్: రూ.86,090బీ రూ.78,916
పూణె: రూ.85,970బీ రూ.78,806బీ

**డెడ్‌లైన్స్ దగ్గర పడుతున్నాయ్..**

వచ్చే వారం బంగారం ధరల్లో స్వల్ప హెచ్చుతగ్గులు మినహా పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక వెండి ధరలు స్థిరంగా కొనసాగవచ్చన్న అంచనాలు ఉన్నాయి. దేశంలోని వివిధ నగరాల మధ్య బంగారం వెండి, ధరల్లో కూడా స్వల్ప వ్యత్యాసాలు ఉంటాయి. స్థానికంగా డిమాండ్, రవాణా ఖర్చులు, స్థానిక డ్యూటీలు, ఇతర సుంకాలు, నగల తయారీ ఖర్చులు వంటివన్నీ వివిధ నగరాల మధ్య ధరల్లో వ్యత్యాసానికి కారణంగా అవుతాయి.

## ట్రంప్ నిర్ణయంతో వచ్చే నెల నుండి భారత్‌లో ఐఫోన్ల ధరలు పెరుగుతాయా?

**న్యూఢిల్లీ-నవభూమి:**ఐఫోన్లు, మాక్‌బుక్‌లు వంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు వచ్చే నెల నుండి ఖరీదైనవి కావచ్చు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్ను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుండి అమలు కానుంది. దీని అర్థం భారతదేశం నుండి అమెరికాకు వెళ్లే వస్తువులపై అమెరికా నుండి భారతదేశానికి వచ్చే వస్తువులపై విధించే పన్ను అదే విధంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భారతదేశంలో ఐఫోన్‌లను తయారు చేసి అమెరికాతో సహా ప్రపంచ మార్కెట్‌లో విక్రయించే ఆపిల్‌కు భారీ దెబ్బ తగలవచ్చు.

**కఠినమైన డొనాల్డ్ ట్రంప్ వైఖరి:**

ట్రంప్ తన ఒక ప్రకటనలో అమెరికా నుండి భారతదేశానికి వచ్చే ఆటోమోటివ్ విడిభాగాలపై విధించిన 100 శాతానికి పైగా పన్ను గురించి ప్రస్తావించారు. ఇప్పుడు అమెరికా కూడా అదే పన్ను విధించబోతోందని అన్నారు. ఆయన తన ప్రకటనలో ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రస్తావించలేదు.



## అస్వస్థతకు గురైన భారత ఉపరాష్ట్రపతి!



న్యూఢిల్లీ-నవభూమి:భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ఆదివారం ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరారు. ఛాతీ నొప్పి, అసౌకర్యం కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. 73 ఏళ్ల ధంఖర్‌ను ఆదివారం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆసుపత్రికి తరలించారు. ధంఖర్‌ను ఎయిమ్స్‌లోని కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ యూనిట్లో చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, పరిశీలనలో ఉన్నారని, వైద్యుల బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఉపరాష్ట్రపతి ఆస్పత్రిలో చేరడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ ఆయన ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు. వెంటనే అవసరమైన సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. గతంలో భారతీయ జనతా పార్టీ నాయకుడిగా ఉన్న జగదీప్ ధంఖర్, 2022 ఆగస్టు 11న భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి మార్గరెట్ అల్వాను ఓడించి, ఆయన ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారు.



## నితీష్‌కు ఎన్నికల ఆఫర్‌పై తేజస్వి ఎంతమాట అన్నారంటే..?



పాట్నా-నవభూమి:బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన పార్టీల మధ్య రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తో తిరిగి చెలిమికి ఆర్జేడీ మంతనాలు సాగిస్తోందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆర్జేడీ నేత నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఆదివారంనాడు ఘాటు సమాధానం ఇచ్చారు. "ఇలాంటి ఐడియాలు మీకు ఎవరిస్తారు? ఆయనను మేము ఎందుకు ఆహ్వానించాలి? అలాంటి ఆఫర్ ఏమీ లేదు. డోంట్ టాక్ నాన్సెన్స్" అని మండి పడ్డారు. తనకు, లాలూజీకి తప్పితే ఇతరులెవ్వరికీ ఆఫర్ ఇచ్చే అథారిటీ లేదనీ, అలాంటి ఆఫర్ ఏదీ తమ వద్ద లేనేలేదని స్పష్టం చేశారు.రాజకీయ కూటములు తరచు మారే అలవాటు నితీష్ కుమార్‌కు ఉంది. ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో ఉన్న ఆయన ఎన్నికలకు ముందు కానీ, ఆ తర్వాత కానీ ఫిరాయింపులకు పాల్పడే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ యాదవ్‌కు ఒకప్పుడు ప్రత్యర్థిగా ఉన్న నితీష్ 2015 రాష్ట్ర ఎన్నికల్లో ఆర్జేడీతో పొత్తుపెట్టుకుని విజయం సాధించారు. ఎన్నికలైన రెండేళ్ల తర్వాత ఆర్జేడీతో తెగతెంపులు చేరుకుని తిరిగి బీజేపీతో చేతులు కలిపి సీఎం అయ్యారు. 2020 ఎన్నికల్లో జేడీయూ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఆ తర్వాత మళ్లీ రెండేళ్ల తర్వాత ఆర్జేడీ కూటమితో చెలిమిచేశారు. 2024లో లోక్‌సభ ఎన్నికలకు ముందు చివరిసారిగా నితీష్ ఎన్డీయేలో చేరారు.

కౌంటర్..ఎన్‌కౌంటర్

కాగా, గత కొద్ది రోజులుగా నితీష్ కుమార్, తేజస్వి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంటోంది. లాలూ ప్రసాద్‌ను తానే ముఖ్యమంత్రిని చేశానని నితీష్ ఇటీవల అసెంబ్లీలో తేజస్విపై విరుచుకుపడ్డారు. లాలూ సొంత కులస్థులే (యాదవులు) వ్యతిరేకించినా తాను మాత్రం లాలూను సపోర్ట్ చేశానని చెప్పారు. ఇందుకు తేజస్వి ఘాటు రిప్లయ్ ఇచ్చారు. ఆర్జేడీ సపోర్ట్‌తోనే నితీష్ రెండుసార్లు సీఎం అయ్యారని, ఆయన పార్టీని కాపాడింది కూడా తామేనని చెప్పారు. నితీష్ కంటే ముందే లాలూ ప్రసాద్ రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తు చేసారు.

## ఇలాంటి ఫేసియల్ చేయించుకోవాలంటే గట్స్ ఉండాలేమో..



న్యూఢిల్లీ-నవభూమి:ఓ సెలూన్ నిర్వాహకుడు ఫేసియస్ చేసే విధానం చూసి అంతా అవాక్కవుతున్నారు. యువకుడి ముఖంపై ముందుగా తెల్లటి రంగులో ఉన్న ఫోమ్ వంటి పదార్థాన్ని పూసేస్తాడు. ఇంతవరకూ అంతా బాగానే ఉంది కానీ..ప్రస్తుతం యువత అందంగా కనిపించేందుకు ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు సెలూన్లలో వందలు, వేల రూపాయలు చెల్లించి ఖరీదైన ఫేషియల్స్ చేయించుకోవడం చూస్తుంటాం. కస్టమర్లను ఆకట్టుకునే క్రమంలో కొందరు సెలూన్ నిర్వాహకులు వివిధ రకాల ఫేషియల్స్ చేస్తూ ఆకట్టుకోవడం చూస్తుంటాం. ఇలాంటి విచిత్ర ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఓ సెలూన్ నిర్వాహకుడు కస్టమర్‌కు ఫేసియస్ చేసే విధానం చూసి అంతా అవాక్కతున్నారు. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. "ఇలాంటి ఫేసియల్ చేయించుకోవాలంటే గట్స్ ఉండాలేమో".. అంటూ కామెంట్లు చేస్తున్నారు.సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఓ సెలూన్ నిర్వాహకుడు ఫేసియస్ చేసే విధానం చూసి అంతా అవాక్కవుతున్నారు. యువకుడి ముఖంపై ముందుగా తెల్లటి రంగులో ఉన్న ఫోమ్ వంటి పదార్థాన్ని పూసేస్తాడు. ఇంతవరకూ అంతా బాగానే ఉంది కానీ.. ఇక్కడే ఎవరూ ఊహించని ఘటన చోటు చేసుకుంది.అతడి ముఖంపై ఫోమ్ పూసిన తర్వాత కూరగాయలు కోసే కత్తి తీసుకుని ముఖం మొత్తం సుతిమెత్తగా గీకుతూ శుభ్రం చేస్తాడు. ఆ తర్వాత ముఖంపై నీళ్లు కొట్టి తన ఫేసియస్ కార్యక్రమాన్ని ముగిస్తాడన్నమాట. ఇలా విచిత్రమైన పద్ధతిలో ఫేసియస్ చేసి.. అందరినీ అవాక్కయ్యేలా చేస్తున్నాడన్నమాట.కాగా, ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. "ఓరి నాయనో.. ఇదెక్కడి ఫేసియల్‌రా నాయనా".. అంటూ కొందరు, "ఖర్చు తక్కువ మన్నిక ఎక్కువ".. అంటూ మరికొందరు, వివిధ రకాల ఎమోజీలతో ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 7 వేలకు పైగా లైక్‌లు, 4 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

## కేరళ ప్రభుత్వానికి సవాల్‌గా మారిన మరో మహమ్మారి..

### ఈ సంక్షోభం నుంచి గట్టెక్కగలదా..

న్యూఢిల్లీ-నవభూమి: ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరిగినప్పటికీ కేరళ రాష్ట్రంలోకి వీటి ప్రవాహాన్ని అడ్డుకోవడంలో సమర్థవంతంగా పనిచేసింది. ఇదొక్కటే కాదు, నిఫా లాంటి ప్రాణాంతక వైరస్‌నూ వ్యాప్తి చెందకుండా నిరోధించగలిగిన కేరళను డ్రగ్స్ మాఫియా కమ్మేసింది. అదీ ఎంతలా అంటే..ఈ దక్షిణాది రాష్ట్రం ఇప్పుడు పంజాబ్ కంటే దారుణంగా మాదకద్రవ్యాల సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. గాడ్స్ ఓన్ కంట్రీలో దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా మాదకద్రవ్యాల హింసలో భయంకరమైన పెరుగుదల నమోదైంది. ఇప్పుడు సింథటిక్ మాదకద్రవ్యాలు కేరళ పాఠశాలల్లోకి చొచ్చుకుపోయి భావితరాల బతుకును నాశనం చేస్తున్నాయి.

4 ఏళ్లలో 330% పెరిగిన కేసులు..కేరళలో మాదకద్రవ్యాల వినియోగం భయంకర స్థాయికి చేరుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా మత్తు పదార్థాల ప్రభావం పెరిగిపోతూ.. ఇప్పుడు రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీలు, ఇళ్లు..ఇలా అందరికీ ప్రాణహానిగా మారింది. 2024లో కేరళలో 24,517 మాదకద్రవ్య కేసులు నమోదవగా, 2025 మొదటి నెలలోనే 2,000 కేసులు వచ్చాయి. గత నాలుగేళ్లలో 87,101 కేసులు నమోదయ్యాయి. 93,599 మందిని అరెస్ట్ చేశారు. ఇది కేరళ చరిత్రలోనే అతి పెద్ద డ్రగ్ సంక్షోభంగా మారింది. డ్రగ్స్ ప్రభావం తీవ్రంగా ఉండే పంజాబ్ కంటే ఎక్కువ కేసులు కేరళలో నమోదవడం దక్షిణాది రాష్ట్రాలను కలవరపెడుతోంది. రాష్ట్ర అసెంబ్లీలో మాదకద్రవ్యాలపై ప్రత్యేకంగా చర్చించాల్సిన పరిస్థితి వచ్చింది. న్యాయమూర్తి జస్టిస్ వీ.జి. అరుణ్ మాట్లాడుతూ 2021 నుండి 2024 మధ్య డ్రగ్ కేసుల సంఖ్య 330% పెరిగిందని.. గంజాయికి బదులు సింథటిక్ డ్రగ్స్‌ముఖ్యంగా మెత్ వంటి పదార్థాల వినియోగం విపరీతంగా పెరిగాయని అన్నారు.డ్రగ్స్ మత్తులో తల్లినే చంపారు..డ్రగ్స్ వాడకంతో మానవ సంబంధాలు తారుమారవుతున్నాయి. ఇటీవల కాలంలో తల్లిదండ్రులను హత్య చేసిన సంఘటనలు కలచివేస్తున్నాయి. కోజికోడ్ జిల్లాలో ఓ యువకుడు తన తల్లిని నిర్దాక్షిణ్యంగా చంపేశాడు. "నాకు జన్మనిచ్చినందుకు శిక్ష వేశాను" అని పోలీసులు చెప్పిన మాటలు అందరినీ భయాందోళనకు గురిచేశాయి. మరో సంఘటనలో 25 ఏళ్ల వ్యక్తి తన తల్లికి గొంతు కోసి చంపాడు. మత్తులో ఉన్న కొంత మంది పిల్లలు తల్లిదండ్రులను డబ్బుల కోసం హింసిస్తుండటంతో.. తల్లిదండ్రులే ఆత్మహత్యలు చేసుకోవడం వంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

డ్రగ్స్ హబ్‌లుగా విద్యాలయాలు..పాఠశాలలు, కళాశాలలు డ్రగ్స్ హబ్‌లుగా మారిపోతున్నాయి. విద్యార్థులు గంజాయితో పాటు సింథటిక్ డ్రగ్స్ కు బానిసలవుతున్నారు. కొంత మంది ఉపాధ్యాయులను బెదిరించే స్థాయికి చేరుకున్నారు. ఇటీవల ఒక హైస్కూల్ విద్యార్థుల బృందం పొరపాటున ఎక్సైజ్ కార్యాలయంలోకి వెళ్లి గంజాయి బీడీ తాగడానికి మ్యాచ్ అడిగిన ఘటన అధికారులు షాక్‌కు గురి చేసింది. దీంతో తల్లిదండ్రులు పిల్లలపై గట్టి నిఘా పెట్టేందుకు డ్రగ్ టెస్ట్ కిట్స్ కొనుగోలు చేస్తున్నారు.సూపర్ బైక్స్‌లో డెలివరీ..డ్రగ్ సరఫరా విస్తృతంగా విరుచుకుపడుతోంది. బెంగళూరు, చెన్నై డ్రగ్ మార్కెట్‌లుగా మారాయి. అంతర్జాతీయంగా, జర్మనీ, థాయిలాండ్, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి డ్రగ్స్ కేరళకు చేరుతున్నాయి. డార్క్ వెబ్, క్రిప్టోకరెన్సీ ద్వారా లావాదేవీలు జరుగుతుండటంతో పోలీసులు కనీసం సరైన ఆధారాలు కూడా సేకరించలేకపోతున్నారు. ఇంటర్నెట్ ద్వారా ఆర్డర్ ఇచ్చి కోడ్ ద్వారా డబ్బులు చెల్లించి సూపర్ బైక్స్ ద్వారా కొంత మంది విపరీత వేగంతో డ్రగ్స్ డెలివరీ చేస్తున్నారు.

ఈ పరిస్థితి మరింత తీవ్రతరం కాకముందే కేరళ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు కలసి విస్తృత ఆపరేషన్లు చేయాలని.. విద్యార్థులకు సరైన అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వాలు కేవలం కేసులు తగ్గించడంపైనే కాకుండా మాదకద్రవ్య వినియోగం పూర్తిగా తగ్గేలా చర్యలు తీసుకోవాలి.

## రాజమౌళి, మహేశ్ బాబుకు షాక్.. ఎస్ఎస్ఎంబీ-29 వీడియో లీక్..



హైదరాబాద్-నవభూమి: దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఎస్ఎస్ఎంబీ-29 ) సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. అయితే లీక్?ల భయం ఈ చిత్ర యూనిట్?ను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల సినిమా సెట్?కు సంబంధించిన వీడియో ఒకటి లీక్ అవ్వగా.. తాజాగా చిత్రీకరణకు సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఆ వీడియోను చూసిన చిత్ర యూనిట్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. హైదరా బాద్?లో ఇటీవల షూటింగ్ జరిగినప్పుడు సెట్ వీడియో లీక్ అయ్యింది. ఇప్పుడు ఏకంగా షూటింగ్ వీడియోనే సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. లీక్ అయిన వీడియోలో మహేశ్ బాబు నడుచుకుంటూ వస్తుంటే.. మరో వ్యక్తి అతన్ని నెట్టుకుంటూ ముందుకు తోస్తున్నాడు. చివరికి చక్రాల కుర్చీలో కూర్చున్న ఓ వ్యక్తి ముందు మహేశ్ మోకాళ్లపై కూర్చుంటాడు. అయితే ఈ షూటింగ్ ఒడిశాలో జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు వీడియో లీక్ కావడంపై మహేశ్ ఫ్యాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ వ్యవహారంపై దర్శకుడు రాజమౌళి, చిత్రయూనిట్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి

## దారుణం.. గ్రూప్‌ను తొలగించాడని వాట్సాప్ అడ్మిన్‌పై కోపంతో..




న్యూఢిల్లీ-నవభూమి: వాట్సాప్ గ్రూపులు.. ప్రస్తుతం సమాచారం ఇచ్చి పుచ్చుకునేందుకు ఇవే ప్రధానమైన సాధనాలు. కాలనీ వాసులు, అపార్ట్‌మెంట్ వాసులు, ఒకే రోడ్డులో ఉండేవారు, ఇలా జనాలు రకరకాల సమూహాలుగా గ్రూపులు ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. అయితే, గ్రూపుల్లో చిన్న చిన్న విషయాలు తగాదాలకు దారి తీయడం కామన్. అయితే, పాకిస్థాన్‌లో ఈ వివాదం ఏకంగా హత్యకు దారి తీసింది. ఇందుకు సంబంధించిన ఉదంతం ప్రస్తుతం ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.ఖైబర్ పాఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో పెషావర్ నగర శివారుల్లోని రెజీ అనే ప్రాంతంలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అష్ఫాఖ్ ఖాన్ అనే వ్యక్తి వాట్సా గ్రూపు నిర్వహిస్తున్న అడ్మిన్ ముస్తాఖ్ అహ్మద్‌ను తుపాకీతో కాల్చి చంపేశాడు. తనను గ్రూపు నుంచి తొలగించాడన్న అక్కసుతో ఈ పని చేశాడు. గ్రూపు నుంచి తొలగింపును సామరస్యంగా పరిష్కరించుకునేందుకు తొలుత ఇద్దరూ ఓ చోట కలిశారు. అష్ఫాక్ తన వెంట తుపాకీ కూడా తెచ్చుకున్నాడు. ఇద్దరు మాట్లాడుకుంటుండగానే అష్ఫాక్ తన తుపాకీతో ఒక్కసారిగా ముస్తాక్‌పై కాల్పులకు తెగబడటంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఆఫీసులో మీ భార్యకు ఇటువంటి పరిస్థితి ఎదురైతే చూస్తూ కోర్చోవద్దు.. నెటిజన్ పోస్టు వైరల్‌అయితే, వారి మధ్య వివాదం నెలకున్నట్టు తమకు అసలు తెలియదని మృతుడి సోదరుడు పేర్కొన్నారు. ఈ దారుణం వెలుగులోకి వచ్చే వరకూ తమకు వారి మధ్య రగడ జరుగుతోందని తెలీదన్నారు. చాలా చిన్న విషయం ఇంత దారుణానికి దారి తీస్తుందని తాము అస్సలు ఊహించలేదని అన్నారు. ఈ ఘటనపై సోషల్ మీడియాతో పాటు స్థానికంగా కూడా కలకలం రేగింది. రమ్జాన్ పవిత్ర మాసంలో ఇలా జరగడంపై అనేక మంది విచారం వ్యక్తం చేశారు. ఆయుధాలు సులువుగా లభించడం, స్థానిక తెగల విశ్వాసాలు, చట్టబద్ధ పాలన లేకపోవడం వంటివి ఈ దారుణాలకు కారణమవుతున్నాయని అన్నారు. మరోవైపు, హంతకుడి కోసం స్థానిక పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ఇక బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు.

## కాలిఫోర్నియాలోని హిందూ ఆలయంపై దాడి.. భారత్ ఖండన




న్యూఢిల్లీ-నవభూమి: అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి జరిగింది. అక్కడి చినో హిల్స్‌లోని ప్రముఖ హిందూ ఆలయం బాప్స్ శ్రీ స్వామినారాయణ్ మందిర్‌పై కొందరు భారత్ వ్యతిరేక రాతలు రాశారు. దీనిపై పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. భారత్ ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఇందుకు బాధ్యులైన వారిపై స్థానిక అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.

కేంద్ర విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఈ ఘటనపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక ప్రకటన విడుదల చేశారు. "కాలిఫోర్నియాలోని చినోహిల్స్‌లో హిందూ ఆలయాన్ని ధ్వంసం చేసినట్టు వచ్చిన వార్తలు చూశాం. ఇలాంటి దుశ్చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందుకు బాధ్యులైన వారిపై స్థానిక అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలిని డిమాండ్ చేస్తున్నాం. ప్రార్థనా స్థలాలకు తగిన భద్రత కల్పించాలని కూడా కోరుతున్నాం" అని జైశ్వాల్ పేర్కొన్నారు.కాగా, ఆ ఘటనను నార్త్ అమెరికాలో హిందూ కమ్యూనిటీకి సంబంధించిన సమస్యలపై దృష్టి సారించిన అడ్వకసీ గ్రూప్ "కొయలీషన్ ఆఫ్ హిందూస్ ఆఫ్ నార్త్ అమెరికా" సైతం ఖండించింది. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇంతవరకూ చినో హిల్స్ పోలీసు శాఖ ఎలాంటి ప్రకటన చేయలేదు. గత ఏడాది సెప్టెంబర్‌లో కూడా కాలిఫోర్నియాలోని సాక్రమెంటోలోని బాప్స్ శ్రీస్వామినారాయణ మందిరంపై "హిందూస్ గో బ్యాగ్" అంటూ విద్వేషపూరిత రాతలు రాశారు.

పెళ్లి వేడుక కోసం బయలుదేరి వెళ్లారు.. ఇంతలోనే ఊహించని ఘటన.. చివరకు..

పెళ్లి వేడుక కోసం వెళ్లి మిస్సయిన ముగ్గురు వ్యక్తులు.. మూడు రోజుల తర్వాత శవాలుగా మారడం జమ్మూకశ్మీర్‌లో తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాద ప్రభావిత ప్రాంతంలో ముగ్గురు మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకీ.. ఆ ముగ్గురు మృతికి కారణమేంటి?.. ప్రమాదవశాత్తు చనిపోయారా?.. ఉగ్రవాదుల హస్తం ఏమైనా ఉందా?...

## పెళ్లి వేడుక కోసం బయలుదేరి వెళ్లారు.. ఇంతలోనే ఊహించని ఘటన..



జమ్మూకశ్మీర్-నవభూమి:పెళ్లి వేడుక కోసం వెళ్లి మిస్సయిన ముగ్గురు వ్యక్తులు.. మూడు రోజుల తర్వాత శవాలుగా మారడం జమ్మూకశ్మీర్‌లో తీవ్ర కలకలం రేపింది. మూడు రోజుల క్రితం జాడతెలియకుండా పోయిన ముగ్గురు కశ్మీర్ యువకులు శవాలై తేలారు. భద్రతా బలగాలు తీవ్ర గాలింపు చర్యలతో మూడు రోజుల తర్వాత ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. కథువా జిల్లా బిల్లావార్ పర్వత ప్రాంతం దగ్గర మృతదేహాలను గుర్తించారు. మరణించిన వారిని మర్వాన్ నివాసితులు వరుణ్ సింగ్ (15), యోగేష్ సింగ్ (32), దర్శన్ సింగ్ (40) గా గుర్తించారు. పెళ్లి వేడుకలో పాల్గొనేందుకు వెళ్లిన ఈ ముగ్గురు యువకులు ప్రమాదానికి గురై మరణించి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.ఈ ముగ్గురు బుధవారం (మార్చి 5న) వివాహ వేడుకకు హాజరయ్యేందుకు కథువా నుంచి బయలు దేరారు.. మర్వాన్ నుండి సురాగ్‌కు వివాహ ఊరేగింపులో పాల్గొనేందుకు వెళ్లిన అనంతరం వారి ఆచూకీ తెలియకుండా పోయింది. అయితే.. వీరిలో ఒకరు తాము కొండప్రాంతంలో దారితప్పామంటూ కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు.. దీంతో కుటుంబసభ్యులు పోలీసులను సంప్రదించారు.మార్చి 6న మల్హార్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ముగ్గురు తప్పిపోయినట్లు ఫిర్యాదు అందిందని పోలీసులు తెలిపారు. మిస్సింగ్ కేసును నమోదు చేసిన పోలీసులు.. వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. ఆర్మీ, జమ్మూ కశ్మీర్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టింది. డీజీఐ అధికారితో సహా ఇద్దరు సీనియర్ అధికార్లు సైతం గాలింపు చర్యల్లో పాల్గొన్నారు.ఈ క్రమంలోనే.. కథువా జిల్లా బిల్లావార్ పర్వత ప్రాంతంలో ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. అయితే.. ఉగ్రవాద ప్రభావిత ప్రాంతం కావడంతో టెర్రరిస్టులు కిడ్నాప్ చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ.. దీనిని పోలీసులు ధ్రువీకరించలేదు. ఈ క్రమంలో.. పోలీసు గాలింపు చర్యలతో మృతదేహాలు లభ్యం కాగా.. ప్రమాదం కారణంగానే మరణించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. పోస్ట్‌మార్టం తర్వాత పూర్తి వివరాలు వెల్లడవుతాయని జమ్మూకశ్మీర్ అధికారులు తెలిపారు.అయితే.. వారి మరణానికి కారణాన్ని నిర్ధారించడానికి పోస్ట్‌మార్టం కోసం వైద్యుల బోర్డును ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలాఉంటే.. ఈ ఘటనకు ఒక ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించింది.. కానీ పోలీసులు ఆ సంబంధాన్ని నిర్ధారించలేదు. పూర్తి దర్యాప్తు తర్వాతనే వివరాలను వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## ఈ సమయంలో చైన్ లాగితే.. రైలు ప్రయాణంలో

### జరిమానా విధించరు.. ఎందుకో తెలుసా?



న్యూఢిల్లీ-నవభూమి:భారతీయ రైల్వే.. దేశంలోనే అతి పెద్ద రవాణా వ్యవస్థ. గతంలో దేశం మొత్తానికి ఒక బడ్జెట్ ఉంటే.. భారతీయ రైల్వేకు మరో బడ్జెట్ ఉండేది. కానీ మోదీ ప్రభుత్వం ఈ రైల్వే బడ్జెట్‌ను తీసి వేసి.. దానిని సాధారణ బడ్జెట్‌లో కలిపేసింది. అంటే భారతీయ రైల్వే అంతపెద్ద వ్యవస్థ అని అందరికి తెలిసిందే. ప్రపంచంలోనే భారతీయ రైల్వే నాలుగో స్థానంలో ఉంది. అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రయాణికుల కోసం ఎన్నో సదుపాయలనే కాదు.. కొత్త కొత్త రైళ్లను సైతం ప్రవేశపెడుతోంది. మరికొద్ది రోజుల్లో బుల్లెట్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. ఇక వందే భారత్ రైళ్లు మాత్రం ప్రజలకు అందుబాటులోకి వచ్చేశాయి.ఇక ప్రయాణికుల కోసం కేంద్రం ఎన్నో సదుపాయాలను అందు బాటులోకి తీసుకు వస్తుంది. అలాగే రైల్వే నిబం ధనలను సైతం కఠినతరం చేసింది.. చేస్తోంది. ఇక ఎటువంటి కారణం లేకుండా రైళ్లు ఆలస్యం గా రావడంతో చాలా సార్లు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టారు. అందుకు రైలులో చైన్ లాగడం ఒక కారణం.


చైన్ లాగడం కారణంగా.. రైళ్లు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో తీవ్ర ఆలస్యమవుతుంది. ఈ క్రమంలో రైళ్లు అనవసరంగా ఆలస్యం కాకుండా చూసేందుకు భద్రతా బలగాలు ఆపరేషన్ 'టైమ్ కీపింగ్' కింద అలాంటి వారిపై నిఘా ఉంచాయి. రైలులో కారణం లేకుండా చైన్ లాగినందుకు ఎంతో మందికి రైల్వే అధికారులు జరిమానా విధిస్తున్న సంగతి తెలిసిందే.

**ఏ పరిస్థితుల్లో ట్రైన్‌లో చైన్ లాగవచ్చు:**

కదులుతున్న రైలులో మంటలు చెలరేగితే చైన్ లాగి.. ఆపవచ్చు.ప్రయాణ సమయంలో మీతో పాటు వృద్ధులు, వికలాంగులు ఉంటే, వారు రైలు ఎక్కడానికి ఇబ్బంది పడుతుంటే.. అదే సమయంలో రైలు కదలడం ప్రారంభిస్తే.. ఆ పరిస్థితిలో అలారం చైన్ లాగడం చేయవచ్చు. మీతో పాటు చిన్న పిల్లలు ప్రయాణించాల్సి ఉంటే.. వారు స్టేషన్‌లో ఉండి పోయి.. రైలు కదిలితే.. ఆ సమయంలో చైన్ లాగ వచ్చు. ప్రయాణంలో ప్రయాణికుల ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణిస్తే.. అటువంటి పరిస్థితులలో అలారం గొలుసు లాగవచ్చు. రైలు ప్రయాణంలో దొంగతనం లేదా దోపిడీ జరిగినప్పుడు కూడా చైన్ లాగవచ్చు.

అయితే కారణం లేకుండా చైన్ లాగితే మాత్రం శిక్ష తప్పదు.. ఆ శిక్ష ఏమిటంటే..? రైలులో ప్రయాణికుడు సరైన కారణం లేకుండా అనవసరంగా చైన్ లాగితే.. అతడికి శిక్ష తప్పదు. ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం చేస్తే.. అతడిపై రైల్వే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవచ్చు. అలారం చైన్‌ని లాగడం వల్ల ఆ రైలుతో పాటు, ఆ ట్రాక్‌పై తర్వాత వచ్చే అన్ని ఇతర రైళ్లు కూడా ఆలస్యమవుతాయి. ఈ నేపథ్యంలో రైల్వే చట్టం- 1989, సెక్షన్ 141 అనుసరించి.. సరైన కారణం లేకుండా రైలు చైన్ లాగితే రూ.1000 జరిమానా లేదా ఓ ఏడాది జైలు శిక్ష విధిస్తారు. అంతేకాదు.. ఏకకాలంలో ఈ రెండు శిక్షలను సైతం విధించే అవకాశం సైతం ఉంది. అంటే ఓ ప్రయాణికుడికి 1 ఏడాది జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించే అవకాశముంది.

## నిజాయితీగా ఉంటే బంధాలు బలపడతాయా



న్యూఢిల్లీ-నవభూమి:ఏబంధానికైనా నీతినిజాయతీలే పునాది. ఈ విషయంలో జంటలు మరింత శ్రద్ధ పెట్టాలి. మనసులో ఏదీ దాచుకోకుండా పంచుకుంటే చర్చకు ఆస్కారం ఏర్పడుతుంది. అపోహలు తొలగిపోతాయి. మనసులు మరింత దగ్గరవుతాయి. అయితే, కొన్ని సందర్భాల్లో అవతలి వారికి ఉన్నది ఉన్నట్టు చెప్పేస్తే గొడవలు కూడా వస్తాయి. చివరకు అవి చినికిచినికి గాలివానగా మారిన సందర్భాల్లో కూడా అందరికీ తెలిసిందే. మరి జీవత భాగస్వామితో నిజాయితీగా ఉండాలా వద్దా అని తేల్చుకోలేకపోతున్న వారికి సైకాలజిస్టులు సవివరమైన సమాధానం చెప్పారు. ప్రత్యేకంగా ఓ అధ్యయనం నిర్వహించి దాని ఫలితాలు జనాలతో పంచుకున్నారు.యూనివర్సిటీ ఆఫ్ రాచెస్టర్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 200 మంది జంటల్ని పరిశీలించారు. నిజాయతీగా ఉన్న సందర్భాల్లో జంటల బంధం బలోపేతమైందా లేక బలహీనపడిందా అన్ని పరిశీలించారు. ఈ అధ్యయనంలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా భాగస్వామితో నిజాయతీగా ఉండటంతో పాటు అవతలి వారు తమ మనసులో ఉన్నది నిజాయితీగా చెబుతున్నారన్న నమ్మకం కలిగినప్పుడు ఆ జంట బంధం బలపడినట్టు సంతోషంగా ఉన్నట్టు అధ్యయనకారులు గుర్తించారు. నిజాయితీగా వ్యవహరించినప్పుడు అవతలి వారిలో సానుకూల మార్పులు రావడాన్ని కూడా గుర్తించారు. మనసులో ఉన్నది పూర్తిగా చెప్పకపోయినప్పటికీ అవతలి వారిని మన ప్రయత్నం కదిలిస్తే కూడా మంచి ఫలితాలు ఉన్నట్టు తేల్చారు. కాబట్టి, నిజాయితీగా ఉంటూనే అవతలి వారి మనసును కాయపరచకుండా నిజాలు చెప్పగలిగితే అసలైన ప్రయోజనం ఉంటుందని తేల్చారు.కాబట్టి, అవతలి వారు తమతో నిజాయతీగా ఉన్నారన్న భావన ప్రధానంగా జంటలను దగ్గర చేస్తుందని అధ్యయనకారులు గుర్తించారు. అప్పుడప్పుడు మనసులో ఉన్న విషయాలను సూటిగా చెప్పకపోయినా పెద్ద ప్రమాదం ఉండదని తేల్చారు. కానీ, నిజాయితీగా ఉండేందుకు అవతలి వారు 100 శాతం ప్రయత్నిస్తున్నారన్న భావన కలిగితే జంటలు సగం విజయం సాధించినట్టేనని చెప్పారు. ఒక్కోసారి నిజాయితీగా వ్యవహరించినప్పుడు అవతలి వారు గాయపడ్డా దీర్ఘకాలంలో ఇదే వారి బంధాన్ని బలోపేతం చేస్తుందని కూడా గుర్తించారు.



## రాజమండ్రిలోని గోదావరిలో అస్థికలు కలిపి ఫుల్ ఎమోషనల్ అయిన రష్మీ గౌతమ్

జబర్దస్త్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న రష్మీ గౌతమ్ ఇప్పుడు టాప్ యాంకర్స్‌లో ఒకరిగా మారింది. ప్రస్తుతం ఢీ, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి షోలు చేస్తుంది. వీలున్నప్పుడల్లా సినిమాలు చేస్తూ అడపాదడపా సోషల్ మీడియాలో సందడి చేస్తూ అలరిస్తుంటుంది. ఒకప్పుడు రష్మీ, సుధీర్ రొమాన్స్ బుల్లితెరపై ఆడియన్స్ కి మంచి వినోదాన్ని అందించగా, వారి రొమాంటిక్ ముచ్చట్లు ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచాయి. వారిద్దరు పెళ్లి చేసుకుంటారా అనే అనుమానం కూడా కలిగింది. కాని ఇప్పుడు వారిద్దరు ఎవరి ప్రాజెక్టులతో వారు బిజీగా ఉన్నారు. అయితే రష్మీ జంతు ప్రేమికురాలు అన్న విషయం మనందరికి తెలిసిందే. చాలా సందర్భాల్లో రష్మీ జంతువులపై తన ప్రేమ చాటుకుంది. లాక్ డౌన్ టైంలో ఫుడ్ లేక అల్లాడుతున్న జంతువులకు రష్మీ స్వయంగా ఆహారం అందించి మానవత్వం చాటుకుంది. ఇక జంతువులపై హింసాయుత సంఘటనలు ఏమైనా జరిగితే రష్మీ వెంటనే సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ ఉంటుంది. ఇటీవల రష్మీ ఇంట్లో బాధాకర సంఘటన చోటు చేసుకుంది. రష్మీ ప్రేమగా పెంచుకుంటున్న తన పెట్ మరణించింది. తన పెంపుడు కుక్కకి రష్మీ చుట్కి గౌతమ్ అని పేరు పెట్టగా, ఆ కుక్క కొద్ది రోజుల క్రితం మరణించింది. ఆ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియ చేసింది రష్మీ. ఇక ఇప్పుడు ఆమె చుట్కిఅస్తికలని రాజమండ్రి గోదావరి నదిలో కలిపింది. ఈ వీడియోని తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ వీడియోని తన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ప్రస్తుతం వైరల్ గా మారింది. మరణించిన సమయంలో కుక్కపై రష్మీ పూలమాలలు వేసిన ఫోటో ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసింది.






## అవార్డుల్లో హంసలా మెరిసిన కృతి

ప్రతిష్ఠాత్మక ఐఫా డిజిటల్ అవార్డ్స్ – 2025 వేడుకలు జైపూర్‌లో కన్నుల పండుగగా సాగాయి. డిజిటల్ స్ట్రీమింగ్ లో ఉత్తమమైన సినిమాలు, సిరీస్ లను పురస్కారాలు వరించాయి. ఉత్తమ నటిగా 'దోపట్టీ' కోసం కృతి సనోన్ ఐఫా పురస్కారాన్ని గెలుచుకుంది. ఈ సినిమాతో కృతి సనోన్ నిర్మాతగాను ఆరంగేట్రం చేసింది. ఆ ఆనందం ఆవర్ణం అయిన వేళ కృతి సనోన్ ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. కృతి ఈ అవార్డుల కార్యక్రమంలో మెరుపులా కనిపించింది. 'వైట్ అండ్ వైట్'లో రాణీ హంసలా మెరిసిపోయిన కృతి ఫోటోగ్రాఫ్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారాయి. ముఖ్యంగా కృతి అవార్డ్స్ నైట్‌లో షో స్టాపర్ గా నిలిచింది. అవార్డ్ గెలుచుకున్న సందర్భంగా కృతి తన ఆనందాన్ని అస్సలు దాచుకోలేకపోయింది. నా మొదటి ప్రొడక్షన్ చదోపట్టీకి 'ఐఫా ఫస్ట్ డిజిటల్'లో ఉత్తమ నటిగా మొదటి అవార్డును అందుకున్నానని కృతి మురిసిపోయింది. దో పట్టీకి రెండు పెద్ద విజయాలు. నా భాగస్వామి కనికాథిల్లాన్ (ఉత్తమ కథారచయిత) కి అభినందనలు !! బెస్ట్ స్టోరి.. బెస్ట్ యాక్టర్ అవార్డులు దక్కాయి! అని కృతి తెలిపింది. ఐఫాకు, ప్రేక్షకులందరి ప్రేమ మద్దతుకు ధన్య వాదాలు! అని ఆనందం వ్యక్తం చేసింది. ఈ గొప్ప క్షణం కోసం తనను వేదికపై ఉత్తమంగా కనిపించేలా చేసినందుకు తన బృందా నికి అభినందనలు! తెలిపింది. తన కాస్ట్యూమ్స్– మేకప్ టీమ్ ని మరువకుండా ధన్యవాదాలు తెలిపింది. జీవిత పోరాటం గురించి రాధిక వ్యాఖ్యలు కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కృతి సనన్ చివరిసారిగా నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్ దో పట్టిలో కనిపించింది. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కాజోల్, షహీర్ షేక్ కూడా కీలక పాత్రల్లో నటించారు. కరీనా, టబులతో కలిసి నటించిన 'క్రూ' చిత్రంతో కమర్షియల్ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు ప్రముఖ బిజినెస్ మేన్ వారసుడితో కృతి షికార్లు చర్చనీయాంశంగా మారాయి.

# వీరమల్లు బ్యూటీ కూడా కత్తి దూస్తుందా?





పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న 'హరి హరహర వీరమల్లు'లో నిధి అగర్వాల్ నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈమెతో పాటు నర్గీస్ ఫక్రీ, నోరా ఫటేహీ కూడా నటిస్తోంది. మరి వీళ్లలో హీరోయిన్ ఎవరు? అంటే నిధి అగర్వాల్ అనే తెలుస్తోంది. అయితే ఇది ఔరంగజేబుపై వీరమల్లు పోరాటమని ఇప్పటికే తేలిపోయింది. ఇప్పటి వరకూ కథపై క్లారిటీ లోపించినా ఛావా రిలీజ్ తర్వాత వీరమల్లు కత్తి దూసేది ఔరంగజేబు పైనని అర్దమైంది. పవన్ కళ్యాణ్ లాంటి పెద్ద స్టార్ హీరో అయితే ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. వార్ వన్ సైడ్. ఇక హీరోయిన్ పాత్ర అంటే? ఇలా కనిపించి అలా వెళ్లిపోయేదిగానే ఉంటుంది. హీరో సరసన డాన్సులకు, కొన్ని రొమాంటిక్ సన్నివేశాలకే పరిమితం అనే అంతా నమ్ముతారు. అయితే నిధి అగర్వాల్ మాత్రం తన పాత్ర అలా ఉండదని ధీమా వ్యక్తం చేసింది. ఇందులో నిధి అగర్వాల్ పంచమి అనే పాత్ర పోషి స్తుంది. ఈ పాత్రకు సినిమాలో ఓ బలమైన స్టోరి ఉందంటోంది. ఆ పాత్ర చాలా శక్తివంతంగా ఉంటుందంది. పంచమి పాత్ర ఓ లక్ష్యం కోసం పనిచేస్తుందిట. అందరూ అందంగా కనిపించే నిధిని మాత్రమే చూస్తారనుకుంటే అది అపోహ మాత్రమేనని అమ్మడు చెబుతుంది. ఇప్పటికే నిధి అగర్వాల్ ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ అయింది. అందులో ఎంతో అందంగా కనిపిస్తుంది. అచ్చం యువరాణినే తలపిస్తుంది. అయితే నిధి అగర్వాల్ తాజా వ్యాఖ్యల్ని బట్టి ఈ అమ్మడు కూడా సినిమాలో పవన్ కళ్యాణ్ లాగే కత్తి కూడా దూస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం నిధి అగర్వాల్ చేతిలో ఉన్నది కూడా ఈ ఒక్క సినిమానే. దీనిపై చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా హిట్ అయితేనే మరో సినిమాలో ఛాన్స్. లేదంటే కెరీర్ కష్టమే అన్న ప్రచారం ఇప్పటికై మొదలైపోయింది.

## ఫేమస్ అవ్వడం కోసమే ఇద్దరి మధ్యా చిచ్చు పెట్టిందా?



ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన చిన్న సినిమాలు సంచలనమైతే అందులో నటీనటులు ఓవవర్ నైట్ లో ఫేమస్ అయిపోతారు. అలాంటి చిన్న సినిమాల్లో ఇటీవల రిలీజ్ అయిన ప్రదీప్ రంగనాద్ నటించి డ్రాగన్ ఒకటి. తెలుగు, తమిళ్ లో ఈ సినిమా మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రదీప్ సంగతి పక్కన బెడితే ఇందులో సెకెండ్ హీరోయిన్‌గా నటించిన కయాదు లోహర్ బాగా ఫేమస్ అయింది. అమ్మడు స్కిన్ షోతో కుర్రాళ్లలో కాకలు పుట్టించింది. సొగసరి అందానికి యువత ఫిదా అవుతుంది. సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోనూ నిలిచింది. అప్పుడే తెలుగు సినిమాలు కూడా సైన్ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న ఓ సినిమాలో ఎంపికైందని సమాచారం. అయితే ఈ భామ కోలీవుడ్ లో ఇద్దరు స్టార్ హీరోల అభిమానుల మధ్య పెద్ద చిచ్చే రేపింది. ఇటీవల ఓ కాలేజ్ ఈవెంట్లో అభిమానులు మీకు ఇష్టమైన హీరో ఎవరని అడిగితే తలపతి విజయ్ పేరు చెప్పింది. సర్ అంటే చాలా ఇష్టమని తెలిపింది. అందులోనూ విజయ్ నటించిన తేరి సినిమా ఎన్నిసార్లు చూసానో? తనకే తెలియదదంది. అయితే ఇదే బ్యూటీ గతంలో తన అభిమాన హీరోగా ధనుష్ పేరు చెప్పింది. అతడి హిట్ సినిమాల గురించి తెగ పొగిడేసింది. ఇలా ఇద్దరుహీరోల పేర్లు చెప్పడంతో? ఆ హీరోల అభిమానుల మధ్య చిచ్చు రేగింది. విత పోరాటం గురించి రాధిక వ్యాఖ్యలు ఇద్దరు హీరోల అభిమానులు కయాదు ను లైక్ చేసిన వారు కావడంతో ఈ కుంపటి మొదలైంది. కయాదు కు మా హీరో మాత్రమే క్రష్ అంటూ ఇరువురు హీరోల అభిమానులు సోషల్ మీడియాలో యుద్దానికి తెర తీసారు. అయితే కయాదు ఇలా చెప్పడానికి కారణం ఇద్దరు హీరోల అభిమానుల మధ్య మరింత ఫేమస్ అవ్వం కోసమే ఈ డ్రామాకి తెర తీసిందంటూ మరికొంత మంది అభిమానులు మండి పడుతున్నారు. దీనికి తెర పడాలంటే కయాదు హీరోలిద్దరు సమానమే అంటే తప్ప పంచాయతీ తెగదు.

## జీవిత పోరాటం గురించి రాధిక వ్యాఖ్యలు



జీవితంలో సవాళ్లు ఎదురైనా ధైర్యం కోల్పోవద్దని సూచించారు రాధిక శరత్ కుమార్. సవాళ్లకు సహనంతో ఎదురెళ్లాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, వెటరన్ నటి రాధిక తన జీవితంలోని కొన్ని క్లిష్టమైన విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేసారు. మహిళలు బలంగా ఉండాలని, సవాళ్లు ఎన్ని ఎదురైనా ధైర్యం కోల్పోవద్దని సూచించారు. అన్నిటినీ ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. ఇటీవల ఒక సినిమా షూటింగ్ సమయంలో తనకు మోకాలికి గాయమైందని రాధిక వెల్లడించారు. చాలా మందులు వాడినా రకరకాల చికిత్సలు చేయించుకున్నా కానీ.. ఉపశమనం లభించలేదు. పలుమార్లు థెరపీ సెషన్ల తర్వాత కూడా నొప్పి వేధించింది. చివరికి శస్త్రచికిత్స చేయించుకోవలసి వచ్చింది. ప్రతిదీ బాధిస్తుంది. అయినా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలి. నొప్పికి వెరవ కూడదని రాధిక అన్నారు. సర్జరీకి ముందు తన సినిమా కమిట్‌మెంట్లన్నీ పూర్తయ్యేలా చూసుకున్నానని రాధిక పేర్కొన్నారు.. షూటింగులలో పాల్గొంటున్నప్పుడు తీవ్రమైన నొప్పిని భరించాల్సి వచ్చేది. కోలుకునే సమయంలో తనను చిన్నపిల్లలా చూసుకున్నందుకు తన భర్త, నటుడు శరత్‌కుమార్ కు కృతజ్ఞతలు తెలిపింది. సవాళ్లతో కూడిన కాలంలో అతని సంరక్షకుడిగా తన భర్త నిలిచాడని ఇది ఎప్పటికీ మరువలేనని రాధిక చెప్పారు. తెలుగు, తమిళ పరిశ్రమల్లో అగ్ర కథానాయికగా కొనసాగిన రాధిక బుల్లితెరపైనా నటిగా ఓ వెలుగు వెలుగుతున్నారు. రాడాన్ మీడియా బుల్లితెర రంగంలో అగ్రగామిగా కొనసాగుతోంది. రాధిక శరత్‌కుమార్‌కు తమిళనాడుతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో భారీ ఫాలోయింగ్ ఉంది.

## కేన్ విలియమ్సన్ అవుట్.. కుల్దీప్‌కు రెండో వికెట్



**న్యూదిల్లీ–నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్ జట్టు 75 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది. 13వ ఓవర్ రెండో బంతికి కేన్ విలియమ్సన్‌ను కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో అతనికే క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. విలియమ్సన్ 14 బంతుల్లో 11 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ జట్టుకు.. ఓపెనర్లు శుభారంభాన్ని అందించారు. ఓపెనర్లు విల్ యంగ్, రచిన్ రవీంద్ర జోడి తొలి వికెట్‌కు 57 పరుగులు జోడించారు. 57 పరుగుల వద్ద స్పిన్నర్ వరుణ్ బౌలింగ్‌లో విల్ యంగ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత 11వ ఓవర్లో 69 పరుగుల స్కోరు వద్ద న్యూజిలాండ్‌కు రెండో దెబ్బ తగిలింది.
రోహిత్ 11వ ఓవర్లో కుల్దీప్‌ను బౌలింగ్‌కు దించాడు. తాను వేసిన తొలి బంతికే రచిన్ రవీంద్రను క్లీన్ బౌల్డ్ చేశాడు. రచిన్‌కు రెండుసార్లు అవుట్ అయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. అయినా.. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. రచిన్ 29 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 37 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. 13 ఓవర్‌లో 75 పరుగుల స్కోరు వద్ద న్యూజిలాండ్‌కు మూడో దెబ్బ తగిలింది. కుల్దీప్ యాదవ్.. కేన్ విలియమ్సన్‌ను పెవిలియన్‌కు పంపాడు. 13 ఓవర్ల తర్వాత, న్యూజిలాండ్ స్కోరు మూడు వికెట్లకు 77 పరుగులు చేసింది. ప్రస్తుతం డారిల్ మిచేల్, టామ్ లాథమ్ క్రీజులో ఉన్నారు.

## నాలుగో వికెట్ కోల్పోయిన న్యూజిలాండ్.. 25 ఓవర్లకు స్కోర్



**న్యూదిల్లీ–నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్ జట్టు 108 పరుగుల వద్ద నాలుగో వికెట్ కోల్పోయింది. 24వ ఓవర్ జడేజా వేసిన రెండో బంతికి టామ్ లేథమ్ (14) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ జట్టుకు.. ఓపెనర్లు శుభారంభాన్ని అందించారు. ఓపెనర్లు విల్ యంగ్, రచిన్ రవీంద్ర జోడి తొలి వికెట్‌కు 57 పరుగులు జోడించారు. 57 పరుగుల వద్ద స్పిన్నర్ వరుణ్ బౌలింగ్‌లో విల్ యంగ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత 11వ ఓవర్లో 69 పరుగుల స్కోరు వద్ద న్యూజిలాండ్‌కు రెండో దెబ్బ తగిలింది. రోహిత్ 11వ ఓవర్లో కుల్దీప్‌ను బౌలింగ్‌కు దించాడు. తాను వేసిన తొలి బంతికే రచిన్ రవీంద్రను క్లీన్ బౌల్డ్ చేశాడు. రచిన్‌కు రెండుసార్లు అవుట్ అయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. అయినా.. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. రచిన్ 29 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 37 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. 13 ఓవర్‌లో విలయమ్సన్ (14) మూడో వికెట్‌ను కోల్పోయింది. ఇక 24వ ఓవర్‌లో నాలుగో వికెట్‌ను కూడా చేజార్చుకుంది. ప్రస్తుతం క్రీజులో గ్లెన్ ఫిలిప్స్, డారిల్ మిచెల్ ఉన్నారు. 25 ఓవర్లకు న్యూజిలాండ్ స్కోర్ 114/4

## రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తాడా..? చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఏం నిర్ణయం



**న్యూదిల్లీ–నవభూమి:** ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ ఆదివారం భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగనున్నది. సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను భారత్ ఓడించగా.. న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాను ఓడించి టైటిల్ రేసులోకి వచ్చింది. 25 సంవత్సరాల తర్వాత.. మరోసారి ఈ రెండు జట్లు ఐసీసీ పరిమిత ఓవర్ల ఫార్మాట్ టైటిల్ మ్యాచ్‌లో తలపడనున్నాయి. ఈ కీలక మ్యాచ్ తర్వాత.. భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఈ ఫార్మాట్‌లో తన భవిష్యత్ గురించి భారీ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది.

**ధోనీ క్లబ్‌లో రోహిత్ చేరే ఛాన్స్..**

చాలాకాలం పాటు నైపుణ్యం కలిగిన బ్యాట్స్‌మన్‌గా, కెప్టెన్‌గా భారత జట్టుకు సేవలందించిన రోహిత్ శర్మకు ఇది చివరి పరిమిత ఓవర్ల ఐసీసీ టోర్నమెంట్ అయ్యే అవకాశం ఉన్నది. ఈ టైటిల్ రేసులో టీమిండియా బలమైన పోటీదారుగా నిలుస్తున్నది. హిట్‌మన్ నాయకత్వంలో ఇప్పటివరకు ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా అజేయంగా నిలిచింది. భారత్ ట్రోఫీని గెలుచుకోవడంలో విజయం సాధిస్తే.. మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత.. హిట్‌మన్ ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ టోర్నమెంట్లను గెలుచుకున్న రెండో భారత కెప్టెన్‌గా నిలువనున్నాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**